


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX


ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 168 | బుధవారం 24- 06 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028


# ఉద్యోగులపై వరాల జల్లు..
# భారీ పెట్టుబడులకు ఆమోదం...

ఏపీ క్యాబినెట్ కీలక నిర్ణయాలు..
రూ.39,355 కోట్ల పెట్టుబడులకు ఆమోదం
రాష్ట్రంలో 34,610 మందికి ఉపాధి కల్పించే పరిశ్రమలకు గ్రీన్ సిగ్నల్
అమరావతి పనుల వేగవంతం.. మౌలిక వసతులకు టెండర్లకు ఆమోదం
కొందరు ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం.. పీఎస్‌యూల్లో రిటైర్మెంట్ వయసు 62కి పెంపు
మచిలీపట్నం, రామయ్యపట్నం పోర్టుల పరిధుల క్రమబద్ధీకరణ, పర్యాటక రంగ అభివృద్ధికి చర్యలు



ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంగళవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం, రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేసే దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులను ఆకర్షించడం, రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేయడం, ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం, పర్యాటక రంగం అభివృద్ధి వంటి అంశాలపై క్యాబినెట్ ప్రధానంగా దృష్టి సారించింది. సమావేశానంతరం తీసుకున్న నిర్ణయాలను మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరించారు.

**భారీగా పారిశ్రామిక పెట్టుబడులు**

# హర్మూజ్ జలసంధిలో రికార్డు స్థాయిలో ఆయిల్ రవాణా

హర్మూజ్ జలసంధిలో ఒక్కరోజే 19 మిలియన్ బ్యారెళ్ల ఆయిల్ రవాణా
ఇరాన్‌తో ఒప్పందం వల్లే ఇది సాధ్యమైందని ప్రకటించిన డొనాల్డ్ ట్రంప్
ఈ పరిణామంతో ప్రపంచవ్యాప్తంగా తగ్గుముఖం పడుతున్న చమురు ధరలు



అమెరికా, ఇరాన్‌ల మధ్య ఇటీవల కుదిరిన ఒప్పందం ఆశించిన సత్ఫలితాలనిస్తోందని, హర్మూజ్ జలసంధి ద్వారా చమురు రవాణా తిరిగి భారీగా పుంజుకుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. సోమవారం ఒక్కరోజే ఈ జలసంధి గుండా 1.9 కోట్ల బ్యారెళ్ల చమురు రవాణా జరిగిందని, ఇది ఒక సంచలనాత్మక రికార్డు అని ఆయన ప్రకటించారు. ఈ మేరకు మంగళవారం తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో ట్రంప్ ఒక పోస్ట్ చేశారు. "నిన్న హర్మూజ్ జలసంధి నుంచి 19 మిలియన్ బ్యారెళ్ల చమురు సరఫరా అయింది. ఇది ఒక సరికొత్త రికార్డు.

# 8 మంది రెబెల్ ఎమ్మెల్యేలపై వేటు వేసిన మమతా బెనర్జీ

మమతా బెనర్జీ స్థానంలో పార్టీ కొత్త అధ్యక్షుడిని ప్రకటించిన రెబల్ వర్గం
మరుసటి రోజే 8 మంది కీలక నేతలపై వేటు వేసిన మమత
టీఎంసీలో తార స్థాయికి చేరిన అంతర్గత పోరు

తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత పోరు తార స్థాయికి చేరింది. 1998లో పార్టీని స్థాపించి, దశాబ్దాలుగా ఏకఛత్రాధిపత్యంగా నడిపిస్తున్న అధినేత్రి మమతా బెనర్జీ స్థానంలో కొత్త అధ్యక్షుడిని ప్రకటిస్తూ రెబల్ వర్గం సంచలన నిర్ణయం తీసుకుంది. దీనికి రివర్స్ కౌంటర్‌గా మమతా బెనర్జీ 8 మంది రెబల్ ఎమ్మెల్యేలపై వేటు వేశారు.



# రేవంత్ ఏ స్కీమ్ తెచ్చినా.. దాని వెనుక స్కాం ఉంటుంది

రేవంత్ కన్ను మెట్రో భూములపై పడిందన్న కేటీఆర్
సొంత మనుషులకు భూములు కట్టబెట్టేందుకే మెట్రోను స్వాధీనం చేసుకున్నారని ఆరోపణ
రేవంత్, కిషన్ రెడ్డి ఢిల్లీలో కొత్త డ్రామా మొదలుపెట్టారని ఆరోపణ



# ఆయిల్ పామ్ రైతులకు రక్షణ కల్పించాలి.. దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలి



తెలంగాణకు తక్షణమే డీఏపీ, యూరియా సరఫరా చేయాలి
పప్పుధాన్యాలు, నూనెగింజల కొనుగోలుపై 25 శాతం పరిమితి ఎత్తివేయాలి
మొక్కజొన్న, జొన్నలను కేంద్రం ఎంస్‌పిపై కొనుగోలు చేయాలి
తెలంగాణ రైతాంగ ప్రయోజనాల కోసం కేంద్రానికి వినతులు
కేంద్ర మంత్రులను కలిసిన తుమ్మల, ఉత్తమ్

తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలోని బృందం మంగళవారం న్యూఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసింది.

# రేవంత్ కోరారు.. కేంద్రమంత్రులను కలిసాం



## ఎక్స్ వేదికగా కిషన్ రెడ్డి వెల్లడి

ఢిల్లీ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి సోమవారం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో, మంగళశారం కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఖట్టర్‌తో రేవంత్ సమావేశమయ్యారు. ప్రధానంగా హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 విస్తరణపైనే చర్చ జరిగింది. రేవంత్‌తో కలిసి కేంద్ర మంత్రులను కలవడంపై కిషన్ రెడ్డి సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు.'కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండుసార్లు నాకు లేఖ రాశారు. 22వ తేదీన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో, 23వ తేదీన కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఖట్టర్‌తో సమావేశం ఏర్పాటు చేయించాను. మెట్రో రైల్ విస్తరణపై సానుకూల వాతావరణంలో చర్చలు జరిగాయి. తెలంగాణ నుంచి కేంద్ర కేబినెట్ మంత్రిగా ఉన్న నేను రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం ఎల్లవేళలా పనిచేస్తా' అని ఎక్స్‌లో కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి
# హౌస్ అరెస్టు



రైతు ధర్నాకు వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు
యూరియా యాప్‌ను ఎత్తేయాలన్న వేముల
సకాలంలో యూరియా సరఫరా చేయాలని డిమాండ్

మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. మంగళవారం ఉదయం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఆయన నివాసానికి వెళ్లిన పోలీసులు నిర్బంధించారు. యూరియా యాప్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ జిల్లా తాడ్వాయి మండలంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జి జాజాల సురేందర్ ఆధ్వర్యంలో వేలాది మంది రైతులు ధర్నా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

# రేవంత్ ఏ స్కీమ్ తెచ్చినా.. దాని వెనుక స్కాం ఉంటుంది

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర ఆరోపణలు చేశారు. రేవంత్ రెడ్డికి ఒక్కటే ఎజెండా ఉందని, అది మెట్రో భూముల స్కామ్ అని మండిపడ్డారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన కేటీఆర్, "రేవంత్ రెడ్డి కన్నంతా మెట్రో భూముల మీదే పడింది. ఏ స్కీమ్ తెచ్చినా దాని వెనుక ఒక స్కామ్ పక్కా ఉంటుంది" అని ఆరోపించారు. మెట్రో సమీపంలో 280 ఎకరాల విలువైన భూములు ఉన్నాయని, వీటి విలువ సుమారు రూ.30 వేల కోట్లు అని తెలిపారు. రేవంత్ రెడ్డి ఈ భూములను తన అన్నదమ్ములు, బావమరుదులు, అల్లుళ్లకు కట్టబెట్టడానికే మెట్రోను స్వాధీనం చేసుకున్నారని ఆరోపించారు. దీని కోసం ప్రజలపై రూ.14 వేల కోట్ల భారం మోపారని విమర్శించారు."కేసీఆర్ ప్రభుత్వం 72 కిలోమీటర్ల మెట్రోను బ్రహ్మాండంగా నిర్మించింది. ఎయిర్‌పోర్ట్ మెట్రో టెండర్లు కూడా పూర్తి చేసి, 2023 జూన్-జులైలోనే పనులు ప్రారంభించాల్సి ఉండగా, రేవంత్ రెడ్డి వచ్చి ఎయిర్‌పోర్ట్ మెట్రోను రద్దు చేశారు. ఇది తుగ్లక్ నిర్ణయం" అని కేటీఆర్ మండిపడ్డారు. ఎయిర్‌పోర్ట్ మెట్రో కొనసాగి ఉంటే ఈ పాటికి పూర్తి అయి ఉండేదని చెప్పారు. భూసేకరణ సమస్య కూడా లేకుండా, ఔటర్ రింగ్ రోడ్డును అనుసంధానం చేసి ట్రాఫిక్ సమస్యలు తగ్గించాలని ఆలోచన చేశామని కేటీఆర్ గుర్తు చేశారు. ప్రస్తుతం కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి ఢిల్లీలో కొత్త డ్రామా మొదలుపెట్టారని, మళ్లీ మెట్రో పనులు ప్రారంభించాలంటే 2028లో కేసీఆర్‌ను మళ్లీ సీఎంగా చేయాల్సి ఉంటుందని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## ఆయిల్ పామ్ రైతులకు రక్షణ కల్పించాలి.. దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలి

ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన కీలక ప్రాజెక్టులు, రైతాంగ ప్రయోజనాలకు సంబంధించిన పలు అంశాలపై కేంద్ర ప్రభుత్వానికి వినతిపత్రాలు సమర్పించారు. కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలంగాణలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ, రైతుల ప్రయోజనాల పరిరక్షణ, దేశీయ వంటనూనెల ఉత్పత్తి పెంపుపై విస్తృతంగా చర్చించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్-ఆయిల్ పామ్ లక్ష్యాలను అత్యంత సమర్థవంతంగా అమలు చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని మంత్రి తుమ్మల వివరించారు. రాష్ట్రంలో ఇప్పటికే సుమారు 3 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తరించగా, 70 వేల మందికిపైగా రైతులు ఈ పంటను సాగు చేస్తున్నారని తెలిపారు. రాబోయే మూడేళ్లలో ఈ విస్తీర్ణాన్ని 10 లక్షల ఎకరాలకు పెంచే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. భారత్ ప్రస్తుతం వంటనూనెల అవసరాల్లో దాదాపు 60 శాతానికి పైగా దిగుమతులపైనే ఆధారపడుతోందని, ఈ పరిస్థితిని మార్చేందుకు కేంద్రం ప్రవేశపెట్టిన ఔఇక్ష-క్షఖ కార్యక్రమం దేశ ఆర్థిక వ్యవస్థకు, రైతాంగానికి ఎంతో కీలకమని పేర్కొన్నారు. అయితే ఇటీవల క్రూడ్ పామాయిల్‌పై దిగుమతి సుంకాన్ని 44 శాతం నుంచి 16 శాతానికి తగ్గించడం వల్ల దేశీయ ఆయిల్ పామ్ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దిగుమతి సుంకం తగ్గింపుతో విదేశాల నుంచి చౌక ధరలకు పామాయిల్ దిగుమతులు పెరిగి దేశీయ మార్కెట్లో ధరలు పడిపోతున్నాయని, దీనివల్ల ఆయిల్ పామ్ రైతులు ఉత్పత్తి చేస్తున్న ఫ్రెష్ ఫ్రూట్ బంచ్‌లకు గిట్టుబాటు ధర లభించడం లేదని వివరించారు. దీర్ఘకాలిక పంట అయిన ఆయిల్ పామ్ సాగుకు రైతులు భారీగా పెట్టుబడులు పెడుతున్న నేపథ్యంలో ధరల అనిశ్చితి రైతుల్లో ఆందోళన కలిగిస్తోందన్నారు. దిగుమతి సుంకాన్ని తిరిగి 44 శాతానికి పెంచడం ద్వారా దేశీయ ఆయిల్ పామ్ రైతులకు రక్షణ కల్పించడంతో పాటు, కేంద్ర ప్రభుత్వం నిర్దేశిరచిన ఆత్మనిర్భర్ భారత్, ఎడిబుల్ ఆయిల్ స్వయం సమృద్ధి లక్ష్యాలు కూడా సాధ్యమవుతాయని మంత్రులు పేర్కొన్నారు. అలాగే ఆయిల్ పామ్ రైతులకు కనీస గ్యారంటీ ధర విధానాన్ని అమలు చేసే అంశాన్ని కూడా కేంద్రం పరిశీలించాలని కోరారు. తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఆయిల్ పామ్ రైతుల భవిష్యత్తు దృష్ట్యా దిగుమతి సుంకాన్ని పునరుద్ధరించి రైతులకు భరోసా కల్పించాలని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని మంత్రులు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి

తెలంగాణ రైతాంగానికి సంబంధించిన పలు కీలక అంశాలపై వినతిపత్రాలు సమర్పించారు. రాష్ట్రంలో ఈ ఏడాది వానాకాలం వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో డి.ఎ.పి, యూరియా ఎరువుల అవసరం గణనీయంగా పెరిగిందని, కేంద్రం కేటాయించిన కోటాకు మరియు వాస్తవ సరఫరాకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని వెంటనే పూడ్చి, రాష్ట్రానికి పూర్తి స్థాయిలో ఎరువులు అందించాలని కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఎరువుల సరఫరాను నిరంతరాయంగా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పప్పుధాన్యాలు, నూనెగింజల కొనుగోళ్లపై ప్రస్తుతం అమలులో ఉన్న 25 శాతం పరిమితి రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నదని పేర్కొన్నారు. రైతులు ఉత్పత్తి చేసిన మొత్తం పంటను కనీస మద్దతు ధర (ఓ-ఃూఖ) కింద కొనుగోలు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుని ఆ పరిమితిని పూర్తిగా తొలగించాలని కోరారు. దీంతో పప్పుధాన్యాలు, నూనెగింజల సాగుకు మరింత ప్రోత్సాహం లభించడంతో పాటు దేశ ఆహార భద్రత, దిగుమతుల తగ్గింపుకు కూడా దోహదపడుతుందని వివరించారు. ఏడాది తెలంగాణలో రికార్డు స్థాయిలో సుమారు 15 లక్షల టన్నుల మొక్కజొన్న, 3 లక్షల టన్నుల జొన్నల ఉత్పత్తి నమోదైందని, మార్కెట్ ధరలు కనీస మద్దతు ధర కంటే దిగువకు పడిపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే భారీ ఆర్థిక భారం భరించి మొక్కజొన్న, జొన్నలను కొనుగోలు చేసిందని, ఈ పంటలను కూడా కేంద్ర ప్రభుత్వ కొనుగోలు విధానంలో చేర్చి ఓ-ఃూఖపై సేకరించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా రసాయనాలు-ఎరువుల శాఖ మంత్రి జగత్ ప్రకాశ్ నడ్డాకు తెలంగాణలో ఎరువుల సరఫరా, పోషకాధారిత ఎరువుల సబ్సిడీ విధానంలో మార్పులకు సంబంధించి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇటీవల పలు లేఖలు రాయగా... ఈ వినతులపై స్పందించిన కేంద్ర మంత్రి తెలంగాణలో యూరియా, డి.ఎ.పి. తదితర ఎరువుల లభ్యత, సరఫరాపై కేంద్ర ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తోందని, రాష్ట్ర రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని శాఖ అధికారులను ఆదేశించినట్లు తన లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రస్తావించిన అంశాలపై కేంద్రం సానుకూలంగా స్పందించడం రైతాంగానికి ప్రయోజనకరంగా మారుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సమావేశాలలో మంత్రులు తుమ్మల, ఉత్తమ్ ల వెంట ఎంపిలు రఘువీర్ మరియు కొండ విశ్వేశ్వర్ రెడ్డి గారు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్

**ఉండవల్లి నివాసంలో బూత్ లెవల్ అధికారికి తన వివరాల సమర్పణ**

**ప్రతి పౌరుడూ ఓటు వివరాలు సరిచూసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి**

**ఏపీలో కొనసాగుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ**

ఆంధ్రప్రదేశ్ విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్, ఓటర్ జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా తన ఓటు వివరాలను బూత్ స్థాయి అధికారికి (బీఎల్ఓ) అందజేశారు. మంగళవారం ఉండవల్లిలోని తన నివాసానికి వచ్చిన బీఎల్‌ఓకు ఆయన అవసరమైన పత్రాలను, సమాచారాన్ని సమర్పించారు.భారత ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా చేపట్టిన "ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ 2026" కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా లోకేశ్ పిలుపునిచ్చారు. పారదర్శకమైన, కచ్చితమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు ప్రజలందరూ సహకరించాలని, తమ ఓటు వివరాలను సరిచూసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మంగళగిరి నియోజకవర్గ శాసనసభ్యుడిగా లోకేశ్ స్వయంగా ఈ ప్రక్రియలో పాల్గొని ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం అధికారులు ఇంటింటి సర్వే ద్వారా ఓటర్ల వివరాలను సేకరిస్తున్నారు. ఈ ప్రక్రియలో భాగంగా నకిలీ ఓట్లు, మరణించిన వారి పేర్లను తొలగించడంతో పాటు, అర్హులైన నూతన ఓటర్ల నమోదును చేపడుతున్నారు. అభ్యంతరాలు పరిశీలన అనంతరం జులై 21న ముసాయిదా జాబితాను, సెప్టెంబర్ 22న తుది ఓటర్ల జాబితాను అధికారికంగా విడుదల చేయనున్నారు.

## మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి హౌస్ అరెస్టు

ఈ ధర్నాలో పాల్గొనేందుకు వేముల ప్రశాంత్ రెడ్డి బయల్దేరగా.. ముందస్తు చర్యల్లో భాగంగా ఆయన్ను పోలీసులు ఇంటి వద్దే నిలువరించారు. రైతులు యూరియా యాప్ వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సకాలంలో యూరియా దొరకడం లేదనే బాధతో నిరసన కార్యక్రమం చేపట్టారని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తెలిపారు. రైతుల పిలుపు మేరకు, ఎల్లారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ సురేందర్ నాయకత్వంలో తామంతా అక్కడికి బయల్దేరాలని నిర్ణయించుకున్నామని, అయితే తనను హైదరాబాద్‌లోనే హౌస్ అరెస్ట్ చేయడం చాలా దుర్మార్గమని ఎమ్మెల్యే వేముల మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటువంటి నియంతృత్వ పాలనతో సాధించేదేమీ ఉండదని ఎమ్మెల్యే వేముల హితవు పలికారు. 'మమ్మల్ని అరెస్ట్ చేసి మా గొంతు నొక్కే బదులు, అక్కడ రైతులకు ఇబ్బందిగా మారిన యూరియా యాప్‌ను వెంటనే రద్దు చేయాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు అన్-సీజన్‌లోనే దేశంలో ఎక్కడ యూరియా దొరికినా కొనుగోలు చేసి గోదాముల్లో నిల్వ ఉంచేవారు. రైతులు ఆటో వానికి పైసలు ఇచ్చి పంపిస్తే, నేరుగా పొలాల వద్దకే యూరియా సంచులు వచ్చే పరిస్థితి ఉండేదని , అందుకే రైతన్నలకు ఎలాంటి కొరత లేకుండా యూరియా దొరికిందని గుర్తుచేశారు. ఆ తెలివి ప్రస్తుత ముఖ్యమంత్రికి లేదన్నారు. రైతులకు సరిపడా యూరియాను విరివిగా అందుబాటులో ఉంచాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి అంతా హైదరాబాద్‌లో భూములు ఎక్కడున్నాయి. వాటిని ఏం చేయాలనే దానిపైనే ఉంది తప్ప, రైతుల బాధలపై లేదని ఎమ్మెల్యే వేముల విమర్శించారు. నిన్న మొన్నటి దాకా వడ్ల కొనుగోలు కోసం రైతులను ఏడు చెరువుల నీళ్లు తాగించారని, ఇప్పుడు యూరియా కోసం ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి నిరసన తెలుపుతామంటే, ఎల్లారెడ్డి నియోజకవర్గంలో దాదాపు 300 మంది బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను పొద్దున నుంచి అరెస్ట్ చేసి పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ఇంచార్జ్ సురేందర్ , తాడ్వాయి మండల కేంద్రంలో డీసీఎంఎస్ డైరెక్టర్ కపిల్ రెడ్డిలను అరెస్ట్ చేయడానికి ప్రయత్నిస్తున్నారని, రోడ్ల మీదికి వస్తున్న రైతులను సైతం వదలకుండా అరెస్ట్ చేస్తున్నారని తెలిపారు. కామారెడ్డి పట్టణంలో బాన్సువాడలో కూడా బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారన్నారు. ప్రజా పాలన తెస్తామన్న రేవంత్ రెడ్డి ఇవాళ నియంతృత్వ పాలన సాగిస్తున్నారు. అరెస్టులతో మా గొంతు నొక్కే బదులు యూరియా యాప్ రద్దు చేసి సరిపడా యూరియా రేవంత్ రెడ్డి. రేవంత్ రెడ్డిది ప్రజా పాలనా లేక నియంత పాలనా అనేది తెలంగాణ సమాజం, ప్రజా సంఘాలు ఆలోచించాలి. ఎక్కడో కామారెడ్డి జిల్లాలో నిరసన ఉంటే హైదరాబాద్‌లో మమ్మల్ని అరెస్ట్ చేయడం ఈ ప్రభుత్వం ఎంత నియంతృత్వంగా పనిచేస్తుందో చెప్తోంది. మమ్మల్ని అరెస్ట్ చేసినా రైతుల్లో వచ్చే తిరుగుబాటును మాత్రం ఆపలేరు. రైతులు తప్పకుండా బుద్ధి చెప్తారు'అని ఎమ్మెల్యే వేములహెచ్చరించారు. ఢిల్లీకి 72 సార్లు వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మెట్రో రైలు పైన సమావేశాలు పెట్టడానికి సమయం ఉంటుంది కానీ, కేంద్ర ప్రభుత్వాన్ని యూరియా గురించి అడిగే శ్రద్ధ లేదన్నారు. రేవంత్ రెడ్డికి రైతులంటే చాలా చులకన భావం ఉందని విమర్శించారు. అటు కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కూడా రాష్ట్రానికి రావాల్సిన యూరియాను ఒకేసారి ఇవ్వకుండా కోతలు విధిస్తోందని, ఇటు రేవంత్ రెడ్డికి కేంద్రం నుండి తెచ్చుకునే తెలివి లేదని దుయ్యబట్టారు. ప్రతిపక్షాలుగా తాము రైతుల బాధలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తుంటే వినే ఓపిక లేకపోగా, రివర్స్‌లో అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. అటు నరేంద్ర మోదీ, ఇటు రేవంత్ రెడ్డి.. ఈ రెండు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా విషయంలో, వడ్ల కొనుగోలు విషయంలో తెలంగాణ రైతాంగాన్ని నట్టేట ముంచుతున్నాయని ప్రశాంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

# పరవాడ ఫార్మాసిటీలో అగ్నిప్రమాదం

**దక్షిణ్ ఎనర్జీ' పరిశ్రమ అగ్నిప్రమాదంలో ఇద్దరు మృతి**

**ఘటనపై ఆరా తీసిన సిఎం చంద్రబాబు**

**తక్షణ సహాయ చర్యలకు ఆదేశం**

**డిప్యూటి సిఎం పవన్, మంత్రి లోకేశ్ తదితరుల దిగ్భ్రాంతి**

పరవాడ ఫార్మాసిటీలో అగ్నిప్రమాదం సంభవించింది. మంగళవారం తెల్లవారుజామున ప్లాస్టిక్ పైరోలిసిస్ ఆయిల్ తయారీ కంపెనీ దక్షిణ్ ఎనర్జీలో ప్రమాదవశాత్తూ మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో పలువురు కార్మికులు ఫ్యాక్టరీలోనే చిక్కుకుపోయారు.ఈ ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతిచెందగా.. పలువురికి తీవ్రగాయాలు అయ్యాయి. ఘటన గురించి తెలిసిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకుంది. మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది. మరోవైపు పోలీసులూ రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. అనకాపల్లి జిల్లా పరవాడలోని ఫార్మా సిటీలో చోటుచేసుకున్న అగ్ని ప్రమాద ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే జిల్లా ఉన్నతాధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఫార్మా సిటీలోని 'దక్షిణ్ ఎనర్జీ' పరిశ్రమలో జరిగిన ఈ ప్రమాదంలో ఇద్దరు కార్మికులు ప్రాణాలు కోల్పోవడంపై సంతాపం వ్యక్తం చేశారు. మృతిచెందిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అలాగే, ఈ ప్రమాదంలో గాయపడిన బాధితులను తక్షణమే ఆదుకోవాలని, అత్యంత మెరుగైన వైద్య చికిత్స అందేలా చూడాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. ప్రమాదం జరిగిన వెంటనే సహాయక చర్యలని వేగవంతం చేశామని అధికారులు తెలిపారు. ప్రమాద తీవ్రతను గమనించి ఫార్మా సిటీ అగ్నిమాపక కేంద్రం నుంచి రెండు, పరవాడ కేంద్రం నుంచి మరొక ఫైర్ ఇంజన్‌ను తక్షణమే ఘటనా స్థలానికి తరలించారు. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. పారిశ్రామిక ప్రాంతాల్లో భద్రతా ప్రమాణాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు

తీసుకోవాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరపాల్సిందిగా అధికారులను సీఎం ఆదేశించారు. ఇకపోతే అగ్నిప్రమాదంపై మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతిచెందడం విచారకరమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మరోవైపు క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారు.'దక్షిణ ఎనర్జీ కెమికల్ ఫ్యాక్టరీ'లో జరిగిన అగ్ని ప్రమాదంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ప్రమాదంపై ఆరా తీసిన ఉపముఖ్యమంత్రి... ఇద్దరు కార్మికులు మరణించడం పట్ల విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ ఘటనలో ఇద్దరు కార్మికులు మృతిచెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారని పవన్‌కు అధికారులు తెలియజేశారు. పరిశ్రమల్లో ప్రమాదాలను నివారించడానికి తీసుకుంటున్న చర్యలను సమీక్షించాలని డిప్యూటీ సీఎం సూచించారు. విశాఖపట్నం పరిసర పారిశ్రామిక ప్రాంతాల్లోని అన్ని సంస్థల్లో తక్షణమే భద్రతా తనిఖీలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. అగ్నిప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు సంతాపం తెలియజేస్తూ, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని పవన్ కల్యాణ్ ప్రకటించారు. ఫార్మాసిటీ ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ కూడా స్పందించారు. ఈ ఘటన అత్యంత దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అగ్నిప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతిచెందడం విషాదకరమని పేర్కొన్నారు. గాయపడిన కార్మికులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పారిశ్రామిక ప్రాంతాల్లో భద్రతా ప్రమాణాల అమలు విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని తేల్చి చెప్పారు. ప్రమాదంపై పెందుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు కూడా విచారం వ్యక్తం చేశారు. ఈ అగ్నిప్రమాదం దురదృష్టకరమని, క్షతగాత్రులకు అధికార యంత్రాంగం మెరుగైన వైద్యం అందిస్తోందని పేర్కొన్నారు. ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుగుతోందని.. పూర్తి వివరాలు త్వరలోనే తెలుస్తాయని అన్నారు.

# ఉద్యోగులపై వరాల జల్లు.. భారీ పెట్టుబడులకు ఆమోదం...

రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టించే లక్ష్యంతో స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డ్ (ూఖూదీ) సిఫారసు చేసిన పలు ప్రతిపాదనలకు మంత్రిమండలి ఆమోదముద్ర వేసింది. మొత్తం రూ.39,355 కోట్ల పెట్టుబడులతో, 34,610 మందికి ప్రత్యక్షంగా ఉపాధి కల్పించే పరిశ్రమలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

**ఇందులో భాగంగా ఏర్పాటు చేయనున్న కొన్ని ముఖ్యమైన ప్రాజెక్టులు:**

ప్రీమియర్ ఎనర్జీస్ (తిరుపతి): రూ.3,936 కోట్ల పెట్టుబడితో సిలికాన్ వేఫర్, మాడ్యూల్ తయారీ యూనిట్. 540 మందికి ఉపాధి.కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ (అనకాపల్లి): రూ.2,788 కోట్ల పెట్టుబడితో 1000 మెగావాట్ల డేటా సెంటర్.ప్రొటేరియల్ ఇండియా (అనకాపల్లి): రూ.2,250 కోట్ల పెట్టుబడితో నియోడిమియం ఐరన్ బోరాన్ మాగ్నెట్ తయారీ పరిశ్రమ. 530 మందికి ఉపాధి.ూఖీూచీజు ఇండియా (కాకినాడ): రూ.1,900 కోట్ల పెట్టుబడితో వాడిన వంట నూనెల నుంచి విమాన ఇంధనం తయారు చేసే యూనిట్. 2,500 మందికి ఉపాధి.ఎన్ఎస్ మాగ్నటెక్ (తిరుపతి): రూ.1,250 కోట్ల పెట్టుబడితో రేర్ ఎర్త్ పర్మనెంట్ మాగ్నెట్ తయారీ. 400 మందికి ఉపాధి.ఏపీ జేఎస్‌డబ్ల్యూ స్టీల్ (ప్రకాశం): రూ.1,230 కోట్లతో స్టీల్ బెనిఫికేషన్ ప్లాంట్.

వీటితో పాటు రేర్ ఎర్త్ మెటల్స్ వెలికితీత, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను ప్రోత్సహించడం ద్వారా రాష్ట్రంలో పారిశ్రామికంగా ఎండ్-టు-ఎండ్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

**అమరావతికి జవసత్వాలు**ఐదేళ్లుగా నిలిచిపోయిన రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు క్యాబినెట్ పలు నిర్ణయాలు తీసుకుంది. అమరావతిలో డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టమ్ కోసం గతంలో టాబ్ బ్రీడ్ సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని రద్దు చేసి, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా 35,000 టన్నుల సామర్థ్యంతో కొత్త వ్యవస్థ ఏర్పాటుకు నిర్ణయం ల్యాండ్ పూలింగ్ రైతులకు కేటాయించిన ప్లాట్లలో రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల పనులకు సంబంధించిన టెండర్లకు ఆమోదం రైతుల ప్లాట్ల సరిహద్దుల వివాదాలను పరిష్కరించేందుకు అవసరమైన రెక్టిఫికేషన్ డీడ్‌లపై స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల నుంచి మినహాయింపు పనుల పర్యవేక్షణ కోసం ఏపీసీఆర్‌డీఏలో 95 తాత్కాలిక పోస్టుల (డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్లు) మంజూరు ఆంధ్రప్రదేశ్ జ్యుడీషియల్ అకాడమీ భవన నిర్మాణానికి రూ.130.38 కోట్లకు టెండర్ ఆమోదం.

**ఉద్యోగులకు శుభవార్త**ప్రభుత్వ ఉద్యోగుల దీర్ఘకాలిక డిమాండ్లపై క్యాబినెట్ సానుకూలంగా స్పందించింది. 2004కు ముందు నోటిఫికేషన్ పొంది, ఆ తర్వాత నియామకం అయిన 2003 డీఎస్సీ టీచర్లు, 10/99 గ్రూప్-1 ఉద్యోగులు సహా మొత్తం 10,715 మంది సీపీఎస్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని (ూఖూ) వర్తింపజేయాలని నిర్ణయించింది.షెడ్యూల్ 9, 10 పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థల (పీఎస్‌యూ) ఉద్యోగుల పదవీ విరమణ వయసును 60 నుంచి 62 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. 62 ఏళ్లు పూర్తికాని రిటైర్డ్ ఉద్యోగులు తిరిగి విధుల్లో చేరేందుకు అవకాశం కల్పించారు.

**పోర్టులు, పర్యాటకం, ఇతర నిర్ణయాలు** పోర్టుల అభివృద్ధి: కేంద్ర ప్రభుత్వ నూతన చట్టాలకు అనుగుణంగా మచిలీపట్నం పోర్టు పరిధిని 64 కి.మీ. నుంచి 15 కి.మీ.కు, రామయ్యపట్నం పోర్టు పరిధిని 51 కి.మీ. నుంచి 15 కి.మీ.కు కుదిస్తూ నోటిఫికేషన్ల జారీకి ఆమోదం. రామయ్యపట్నం పోర్టును డీబీఎఫ్ఓటీ పద్ధతిలో అభివృద్ధి చేసేందుకు ఆపరేటర్ నియామకానికి ఆర్ఎఫ్‌పీ జారీకి అనుమతి.పర్యాటకం: గ్రామీణ ప్రాంతాల్లో పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు 'హోమ్ స్టే', 'బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్' ఏర్పాటును సులభతరం చేస్తూ పర్యాటక పాలసీకి సవరణలు. తిరుపతి మినహా రాష్ట్రంలోని ఇతర విమానాశ్రయాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో బార్లు, రిటైల్ మద్యం దుకాణాల ఏర్పాటుకు నూతన విధానానికి ఆమోదం.రవాణా శాఖ: ఇతర రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్న టూరిస్ట్ బస్సులను రాష్ట్రంలోకి ఆకర్షించేందుకు, ఆల్ ఇండియా టూరిస్ట్ పర్మిట్ వాహనాల త్రైమాసిక పన్నును ప్రతి సీటుకు రూ.4,000 నుంచి రూ.2,500కు తగ్గింపు.ఆరోగ్యశ్రీ: నెట్‌వర్క్ ఆసుపత్రులకు బిల్లుల చెల్లింపులో జాప్యాన్ని నివారించేందుకు "బిల్ డిస్కౌంటింగ్ సిస్టమ్"కు ఆమోదం. దీనివల్ల ఆసుపత్రులు ప్రభుత్వ గ్యారెంటీతో బ్యాంకుల నుంచి తక్షణమే నిధులు పొందవచ్చు.పరిపాలన: రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన మార్కాపురం, పోలవరం సహా 28 జిల్లాల కలెక్టరేట్లలో పాలనను బలోపేతం చేసేందుకు అదనపు పోస్టుల క్రమబద్ధీకరణకు ఆమోదం.పునరుత్పాదక ఇంధనం: కడప జిల్లాలో 1000 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు ఏపీఎస్పీసీఎల్‌కు భూమి కేటాయింపు. యాగంటి పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ సామర్థ్యాన్ని 1000 మెగావాట్ల నుంచి 1500 మెగావాట్లకు పెంచేందుకు ఆమోదం. ఈ మేరకు సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఏపీ క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్న అంశాలను మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వెల్లడించారు. ప్రభుత్వం వేగంగా నిర్ణయాలు తీసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

## హార్మూజ్ జలసంధిలో రికార్డు స్థాయిలో ఆయిల్ రవాణా:

అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. ప్రపంచం ఇప్పుడు మరింత సురక్షితమైన ప్రదేశంగా మారింది" అని ఆయన పేర్కొన్నారు. ఈ సానుకూల పరిణామంతో అంతర్జాతీయ విపణిలో ముడి చమురు ధరలు తగ్గాయి.నిరసనలు, తప్పుడు ప్రచారాల ద్వారా అమెరికా విజయాన్ని తక్కువ చేసే ప్రయత్నాలు జరిగినప్పటికీ, భవిష్యత్తులో అత్యున్నత స్థాయి అణు తనిఖీలకు ఇరాన్ అంగీకరించిందని ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్ అణు కార్యకలాపాలపై పారదర్శకతకు ఇది భరోసా ఇస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. ఒకవేళ ఇరాన్ ఈ నిబంధనలకు కట్టుబడి ఉండకపోతే, తదుపరి చర్చలకు తావుండదని హెచ్చరించారు. ఇరాన్ చేసిన కొన్ని ప్రతిపాదనల ప్రాతిపదికన, ఎలాంటి దిగ్బంధనం లేకుండా హార్మూజ్ జలసంధిని తెరిచేందుకు తాను అంగీకరించినట్లు ట్రంప్ వివరించారు.ఒకవేళ తిరిగి దిగ్బంధనాన్ని విధిస్తే నౌకల రాకపోకలు ఎక్కడికక్కడే నిలిచిపోతాయని, అయితే ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో అటువంటి అవసరం రాకపోవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఒప్పందంలో భాగంగా అమెరికా విడుదల చేసే నిధులను ఇరాన్ కేవలం ఆహారం, వైద్య సామగ్రి వంటి అత్యవసరాల కోసమే వినియోగించగలదని, వాటిని కూడా కేవలం అమెరికా నుంచే కొనుగోలు చేయాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ప్రపంచ సముద్ర వాణిజ్యంలో దాదాపు 20 శాతం చమురు రవాణా సౌదీ అరేబియా, యూఏఈ, ఇరాక్ వంటి దేశాల నుంచి హార్మూజ్ జలసంధి ద్వారానే సాగుతుంది. గత కొంతకాలంగా ఇరాన్‌పై అమెరికా విధించిన ఆంక్షలు, దిగ్బంధనాల కారణంగా ఈ మార్గంలో చమురు సరఫరాకు తీవ్ర ఆటంకాలు ఏర్పడి ధరలు పెరిగాయి. అయితే, తాజా ఒప్పందంలో భాగంగా అణు తనిఖీలకు ఇరాన్ సమ్మతించడంతో ప్రాంతీయ ఉద్రిక్తతలు సద్దుమణిగాయి.

# 8 మంది రెబెల్ ఎమ్మెల్యేలపై వేటు వేసిన మమతా బెనర్జీ

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ తన మాజీ రైట్ హ్యాండ్, మాజీ మంత్రి ఫిర్హాద్ హకీమ్‌తో పాటు మొత్తం ఎనిమిది మంది ఎమ్మెల్యేలను పార్టీ నుంచి మమత శాశ్వతంగా బహిష్కరించారు. బహిష్కరణకు గురైన వారిలో ఫిర్హాద్ హకీమ్, జావేద్ అహ్మద్ ఖాన్, అరూప్ రాయ్ (రెబల్స్ ప్రకటించిన కొత్త ప్రెసిడెంట్), రథిన్ ఘోష్, బిప్లబ్ మిత్ర, సబీనా యాస్మిన్, స్నేహాశిష్ చక్రవర్తి, మాజీ మంత్రి అరూప్ బిశ్వాస్ ఉన్నారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో మొత్తం ఉన్న టీఎంసీ ఎమ్మెల్యేల్లో మెజారిటీ నేతలు తమవైపే ఉన్నారని తిరుగుబాటు వర్గం చెబుతోంది. మొత్తం 80 మంది టీఎంసీ ఎమ్మెల్యేల్లో 60 మంది సపోర్ట్ తమకే ఉందని రెబల్స్ ప్రకటించారు. ఇప్పటికే 28 మంది టీఎంసీ లోక్‌సభ ఎంపీల్లో 20 మంది ఎంపీలు గ్రూప్‌గా విడిపోయి.. 'నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా'లో విలీనమైన తరుణంలో... మెజారిటీ ఎమ్మెల్యేలు తిరగబడటం మమతా బెనర్జీ పార్టీ మనుగడకే ముప్పుగా మారింది.

## బెంగళూరులో దారుణం: మద్యం తాగొద్దన్న మహిళను చంపేసిన కూతురు, మనవడు

మద్యం మానుకోవాలని హితవు పలికినందుకు ఓ వృద్ధురాలిని ఆమె కూతురు, మనవడు అత్యంత పాశవికంగా హత్య చేసిన ఘటన బెంగళూరులోని కెంగేరిలో చోటుచేసుకుంది. 70 ఏళ్ల వృద్ధురాలు అని కూడా చూడకుండా క్రికెట్ బ్యాట్, కర్రలతో కొట్టి ప్రాణాలు తీశారు. ఈ దారుణానికి ఒడిగట్టిన నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.

నంది పత్రిక

బుధవారం 24 - 06 -2026

# పచ్చదనం కాదండోయ్...

# కుందూ లో విస్తరించిన పచ్చదనం.





**నాయకులు,అధికారుల నిర్లక్ష్యానికి సజీవ సాక్ష్యం.**

**రాష్ట్రంలో భూగర్భ జలాలు పెంచాలని ముఖ్యమంత్రి.**

**నంద్యాలలో భూగర్భ జలాలు పెంచే ఆలోచన లేని అధికారులు.**

**కుందూ పరిరక్షణ పట్టించుకోని నేతలు.**

**కుందూ లో మొరుసు మాఫియా మాత్రమే నిరంతరం మొరుసు తవ్వకాలు.**

**నంద్యాల సిటీ బ్యూరో జూన్ 23 ( నంది పత్రిక )** కుందు నది రాయలసీమ ప్రాంతంలోని ముఖ్యమైన ఉపనదులలో ఒకటి. ఇది ప్రధానంగా నంద్యాల, కర్నూలు,కడప జిల్లాల వ్యవసాయానికి జీవనాధారంగా నిలుస్తోంది. వర్షాకాలంలో ప్రవహించే ఈ నది రైతులకు సాగునీటిని అందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.కుందు నది ఎర్రమల కొండలు ప్రాంతంలో ఉద్భవించి నంద్యాల, కర్నూలు జిల్లాల గుండా ప్రవహిస్తుంది. అనంతరం కడప జిల్లా పెన్నా నదిలో కలుస్తుంది.

**ప్రవాహ మార్గం**నంద్యాల జిల్లా పలు మండలాల గుండా ప్రవహిస్తుంది.కర్నూలు జిల్లాలోని గ్రామాలకు సాగునీటి వనరుగా ఉపయోగపడుతుంది.చివరకు పెన్నా నదీ వ్యవస్థలో భాగమవుతుంది.

**వ్యవసాయానికి ప్రాధాన్యత** కుందు నది పరివాహక ప్రాంతాల్లో వరి, పత్తి, వేరుశెనగ, మిరప, ఇతర వాణిజ్య పంటలు సాగు చేస్తారు.వర్షాకాలంలో నది ద్వారా భూగర్భ జలాలు పెరిగి బోర్లకు నీటి లభ్యత మెరుగుపడుతుంది.వేలాది ఎకరాల సాగుభూములకు ప్రత్యక్ష, పరోక్షంగా ప్రయోజనం కలుగుతుంది. వరదల ప్రభావంభారీ వర్షాలు కురిసినప్పుడు కుందు నది ఉప్పొంగి ప్రవహిస్తుంది. కొన్ని సందర్భాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం, రాకపోకలకు అంతరాయం కలగడం జరుగుతుంది. అయితే ఇదే వరదనీరు భూగర్భ జలాలను పునరుద్ధరించడంలో ఉపయోగపడుతుంది.చారిత్రక ప్రాధాన్యతరాయలసీమలోని అనేక గ్రామాల అభివృద్ధి కుందు నదితో ముడిపడి ఉంది. పూర్వం నుంచి వ్యవసాయ ఆధారిత జీవన విధానానికి ఈ నది ప్రధాన ఆధారంగా కొనసాగుతోంది.పర్యావరణ ప్రాముఖ్యతభూగర్భ జలాల పెరుగుదలకు దోహదం చేస్తుంది.నది పరివాహక ప్రాంతాల్లో జీవ వైవిధ్యాన్ని కాపాడుతుంది. స్థానిక పర్యావరణ సమతుల్యతను నిలబెడుతుంది. రాయలసీమ రైతులకు వరప్రసాదంగా నిలిచిన కుందు నది, నంద్యాల-కర్నూలు జిల్లాల వ్యవసాయానికి జీవనాడిగా కొనసాగుతోంది. ఎర్రమల ప్రాంతంలో పుట్టి పెన్నా నదిలో కలిసే ఈ నది, వేలాది ఎకరాలకు సాగునీటిని అందించడమే కాకుండా భూగర్భ జలాల పెరుగుదలకు దోహదం చేస్తోంది. వర్షాకాలంలో ఉప్పొంగి ప్రవహించే కుందు నది రాయలసీమ ఆర్థిక, వ్యవసాయ రంగాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోంది. రైతుల జీవితాలతో విడదీయరాని బంధం కలిగిన కుందు నది పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా నిపుణులు సూచిస్తున్నారు.గతంలో దివంగత ముఖ్యమంత్రి నంద్యాలలో అప్పట్లో భారీ వరదలకు చలించిపోయి ఏకంగా కుందూ పరివాహక ప్రాంతాల్లో రక్షణ గోడకు 100 కోట్లు మంజూరు చేశారు.సకాలంలో రక్షణ గోడ కట్టి ఉంటే నంద్యాల కు వరద ముప్పు ఉండేది కాదు.నేతలు,అధికారుల నిర్లక్ష్యం వల్ల సకాలంలో పనులు మొదలు పెట్టకపోవడంతో నిధులు వెనిక్కి వెళ్ళాయి. నాటి నుంచి నేటి వరకు కుందూ పరిరక్షణకు ఏ నాయకులు ముందుకు రాని పరిస్థితి.గతంలో నంద్యాల జిల్లా లోని ఎమ్మెల్యే లు అందరూ కలిసి కుందూ వెంట కాలి నడకతో అన్ని ప్రాంతాలను పరిశీలించారు.కుందూ ఆది నుంచి నేటి వరకు పర్యటనలకు,మాటలకే పరిమితం అయింది కానీ ఆక్రమణలు తొలగించడంలో నేతలు,అధికారులు విఫలం అయ్యారు.ఎర్రమల ప్రాంతంలో పుట్టిన కుందూ నది దాదాపు 215 కిలోమీటర్లు వరకు త్రాగు,సాగు నీరుకు ఎంతో ఉపయోగపడుతుంది.గతంలో కుందూ లో ఆక్రమణలు,పూడికలు లేకపోవడంతో రైతులు రెండు పంటలు సాగుచేసుకునే వారు.ప్రస్తుతం కుందూ లో కొన్ని ఫ్యాక్టరీల వ్యర్థాలు,మురుగు నీరు ప్రవహిస్తుండడంతో కలుషితం అవుతున్నా ఏ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు.గత ప్రభుత్వంలో కుందూ కు కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేసిన ఆచరణలో లేకపోవడం కేవలం అక్కడక్కడ మాత్రమే కొంత మేర వెడల్పు,పూడికలు తొలగించారు.ప్రస్తుత ప్రభుత్వం నదులు,కాల్వలు,చెరువు లలో పూడికలు తొలగించి భూ గర్భ జలాలు పెంపొందించాలని ముఖ్యమంత్రి నేతలకు,అధికారులకు ఆదేశాలు ఇస్తున్న విషయం విదితమే.నంద్యాలలో ప్రచార ఆర్భాటం ఎక్కువ ఆచరణ తక్కువ అన్న రీతిలో కొనసాగుతుంది.ప్రస్తుతం కుందూ నది పచ్చని చెట్లు తో పచ్చదనం కనిపిస్తుంది.ప్రారంభం నుంచి చివరి వరకు చెట్లు పెరిగిపోవడంతో వచ్చే కాసింత నీరు కూడా ప్రవహించడం లేదు.రైతులు,ప్రజలకు ఎంతో ఉపయోగపడే కుందూ పరిరక్షణ చేయకపోతే మూడు జిల్లాల ప్రజలు,రైతులు ఇబ్బంది పడాల్సిందే.

వేసవి కాలంలో భూ గర్భ జలాలు పెంపొందాల్సిన అధికారుల నిర్లక్ష్యానికి కుందూ రోదిస్తుంది. ఒకటి మాత్రం వాస్తవం రాజకీయ నాయకులు,అధికారులు కుందూ పరిరక్షణ చేయకపోయినా మొరుసు మాఫియా మాత్రం పార్టీలకు అతీతంగా ఏ పార్టీ అధికారంలోకి వస్తె ఆ పార్టీ దిగువ స్థాయి నాయకులు మాత్రం కుందూ లో మొరుసు తవ్వుకొని రైతులకు,ప్రజలకు మేలు చేస్తూ నాయకులు, అధికారులు చేయలేని పని మేము చేస్తున్నామని వెక్కరిస్తున్నారు.రైతులకు,ప్రజలకు మేలు చేస్తూ వారు మేలు పొందుతున్నారు.రాజకీయ నాయకులు,అధికారులు ఇప్పటికైనా కుందూ పరిరక్షణ చేస్తారని ఆశిద్దాం.





## దళిత క్రైస్తవ ఎస్సీ హోదా కల్పించాలి..




**నంది ప్రతినిధి, జూన్ 23, వైయస్సార్ కడప జిల్లా.** అఖిలభారత దళిత క్రైస్తవ హక్కుల పరిరక్షణ సమితి. కడప నగరంలో మహావీర్ సర్కిల్ నుండి కలెక్టరేట్ వరకు శాంతి ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారత దళిత క్రైస్తవ హక్కుల పరిరక్షణ సమితి కమిటీ ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగింది. కార్యక్రమానికి క్యాథలిక్ బిషప్ సగిలి ప్రకాశం ముఖ్య అతిథిగా విచ్చేశారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా ఇవ్వాలని బాలకృష్ణ కమిషనర్ ద్వారా పెరగాలని అలాగే లలిత క్రైస్తవులకు ఏపీ హోదా ఇవ్వాలని, డిమాండ్ చేస్తూ భారీ స్థాయిలో ర్యాలీ జరిగింది కార్యక్రమానికి జాతీయ కన్వీనర్ సంఘటి మనోహర్, ప్రధాన కార్యదర్శి కటారి ప్రసాద్, ట్రెజరర్ జ్ఞానానందం, అధ్యక్షులు చిన్న యేసేపు, ఉపాధ్యక్షులు నెల్సన్ విజయ్ కుమార్, వహించి కార్యక్రమాన్ని ఘనంగా జరిగించారు. ఈ కార్యక్రమానికి రాజకీయ ప్రముఖులు నాయకులు మరియు ప్రజాసంఘాల నాయకులు దళిత క్రైస్తవ నాయకులు దళిత సంఘాల నాయకులు చర్చి పాస్టర్లు, మేధావులు ఉద్యమకారులు, సిపిఐ సిపిఎ శీ, కాంగ్రెస్, టిడిపి పార్టీ నాయకులు పాల్గొన్నారు కలెక్టర్ కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కలెక్టర్ వినతి పత్రం అందించారు. జై భీమ్ అంటూ నినాదం చేశారు. అఖిల భారత దళిత క్రైస్తవ హక్కుల పరిరక్షణ సమితి కమిటీ ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగింది.



## 90 శాతం సబ్సిడితో విత్తనాలు ఎరువులు పంపిణీ చేయాలి : డి మౌలాలి.



**శిరివెళ్ల (నంది పత్రిక)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వ్యవసాయ కూలీలకు పెద్ద పీట వేస్తూ పలు రకాల పంటల విత్తనాలు యాప్ ద్వార ఎరువులు అందిస్తున్న కారణంగా 90 శాతం సబ్సిడీతో పంపిణీ చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ( ఎ ఐ కె స్ ) శిరివెళ్ల సమితి కార్యదర్శి డి మౌలాలి డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రైతన్నల సమక్షంలో చలో విజయవాడ కార్యక్రమాన్ని జూన్ 30న రాష్ట్ర కమిటీ నిర్వహిస్తున్నట్లు డి మౌలాలి తెలిపారు 30 న సీఎం క్యాంప్ ఆఫీసు ముట్టడి కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆరుగాలం కష్టపడి ఆహార ధాన్యాలను అందిస్తున్న రైతన్నలు ఆత్మహత్యలకు పాల్పడరాదని గిట్టుబాటు ధర కల్పించి రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వం స్పందించి రైతులకు 90 శాతం సబ్సిడీతో అన్ని రకాల పంట విత్తనాలు పంపిణీ చేయాలని రైతులకు మరియు కౌలు రైతులకు ఉచిత పంటల బీమాను సౌకర్యం కల్పించి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని ఉపాధి హామీ పను వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని రైతులకు ఇస్తున్న అన్నదాత సుఖీభవ పథకాన్ని 20 వేల రూపాయల నుండి 50 వేల రూపాయలకు పెంచాలని తెలంగాణ రాష్ట్రంలో మాదిరిగా రైతులందరికీ రెండు లక్షల రూపాయల వరకు పంట రుణాల మాఫీ చేయాలని పెరిగిన వ్యవసాయ పెట్టుబడి ఖర్చులకు అనుగుణంగా బ్యాంకులో సేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు ఇవ్వాలన్న తదితర సమస్యలు డిమాండ్ల సాధనకై రైతన్నలు కదలి రావాలని శిరివెళ్ల రైతు సంఘం సమితి కార్యదర్శి డి మౌలాలి పిలుపునిచ్చారు.

## రమణ ఆహ్వానం మేరకు నందవరం చౌడేశ్వరి దేవి అమ్మవారిని దర్శించుకున్న అఖిల భారత రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు.



**సిరివెళ్ల (నంది పత్రిక)** రమణ, చంద్ర ఆహ్వానం మేరకు చౌడేశ్వరి దేవి అమ్మవారిని దర్శించుకున్న అఖిల భారత సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రజక దంపతులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం నాడు అమ్మవారికి పూజా కార్యక్రమాలు లో భాగంగా రమణ చంద్ర చెందలూరు గ్రామానికి చెందిన వీరు అమ్మవారికి పూజా కార్యక్రమంలో భాగంగా నైవేద్యాలు సమర్పించడం జరిగింది. అందులో భాగంగానే సుబ్రమణ్యం రజక అమ్మవారిని దర్శించుకోవడం జరిగిందని వారు తెలిపారు. వారితోపాటు గోస్పాడు మండల అధ్యక్షుడు మదిలేటి, సుమంత్ తదితరులు పాల్గొన్నారు

## అనారోగ్యంతో మంచాన పడ్డ పేద కుటుంబం

### మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం చేసిన కంపరాజు రాజేష్ గౌడ్



**శిరివెళ్ల (నంది పత్రిక):** ఉమ్మడి కుటుంబంలోని ప్రధాన వ్యక్తులు పోషించాల్సిన వారు యజమానులు ఇరువురు అనారోగ్యంతో మంచాన పడడం జరిగింది. ఒకవైపు వైద్య ఖర్చులు మరోవైపు కుటుంబ భారంతో చల్లడిల్లుతున్న పేద కుటుంబానికి కంపరాజు రాజేష్ గౌడ్ మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం చేసి ఆపదలో కష్టాల్లో అండగా నిలిచారు.శిరివెళ్ల మండలం మహాదేవపురం గ్రామానికి చెందిన గాలి ఆశీర్వాదం మరియు గాలి రవి ఇరువురు తండ్రీ కొడుకులు అనారోగ్య సమస్యల కారణంగా గత కొద్దిరోజులుగా మంచానికి పరిమితమైన సమాచారాన్ని తెలుసుకొని మహదేవపురం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువనేత కంపరాజు రాజేష్ గౌడ్ గారు తన గ్రామంలో కష్టాలను ఎదుర్కొంటున్న పేద కుటుంబం పట్ల మానవతా దృక్పథం చూపించి పదివేల రూపాయల ఆదాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కంపరాజు రాజేష్ గౌడ్ మాట్లాడుతూ అనారోగ్యము కారణంగా వైద్య ఖర్చుల నిమిత్తం సాటి మనిషికి చిరు సహాయం అందించడం జరిగిందన్నారు. అనారోగ్య సమస్యలు ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్న పేద కుటుంబానికి చిరు సహాయం చేయడంలో ఆత్మసంతృప్తి ఉన్నదని ఆయన పేర్కొన్నారు.

## సిరివెళ్ల సచివాలయంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన డి.ఎల్.డి.వో శివారెడ్డి



**సిరివెళ్ల (నంది పత్రిక)**ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి డి.ఎల్.డి.వో శివారెడ్డి సూచనసిరివెళ్ల మండల కేంద్రంలోని 1వ గ్రామ సచివాలయాన్ని డి.ఎల్.డి.వో శివారెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందితో సమావేశమై కార్యాలయంలో అమలవుతున్న వివిధ సేవలు,అభివృద్ధి కార్యక్రమాలు,ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల అమలుపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం సచివాలయ రికార్డులను పరిశీలించిన ఆయన,ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సమర్థవంతంగా అందించేందుకు కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని పేర్కొన్నారు.ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా సచివాలయ సేవలు కొనసాగించాలని,ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో సిరివెళ్ల డిప్యూటీ ఎంపీడీవో అశ్వినీకుమార్‌తో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జి రాంజీ నూతన చట్టం ద్వారా వ్యవసాయ కార్మికులకు తీవ్ర అన్యాయం

## -జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి

**నంద్యాల ప్రతినిధి. జూన్ 23 . (నంది పత్రిక ):**కేంద్ర ప్రభుత్వం ఇటీవల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి కొత్త చట్టం విబి జి రామ్ జి తెచ్చి పేదల నోట్లో మట్టి కొట్టాలనే ప్రయత్నం చేస్తున్నట్లు స్పష్టంగా కనపడుతున్నది. ఉపాది హామీ నిధుల్లో ఏపీకి భారీగా 40 వేల కోట్ల కోత పడుతున్నట్లు అర్థమవుతున్నదని . రాష్ట్ర ప్రయోజనాలపై రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం మాట అయినా కూడా మాట్లాడని పరిస్థితి నెలకొన్నదని నూతన చట్టాన్ని రద్దుచేసి యధావిధిగా పాత చట్టాన్ని కొనసాగించాలని బి కే ఎం యు జాతీయ సమితి పిలుపుమేరకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం పీడీ సూర్యనారాయణకి డిమాండ్స్ కూ డిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సభ్యులు. ఆర్ సామే లు. పి లక్ష్మణ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జూలై 1వ తేదీ నుండి రాష్ట్రంలో అమలు చేయాలని ప్రవేశపెట్టనున్న జి రాంజీ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ముఖ్యంగా మన కరువు ప్రాంతాలు, మెట్ట ప్రాంతాల్లోని లక్షలాది కుటుంబాలకు ఉపాధి హామీ ఒక కీలకమైన జీవనాధారమని 2014-2015 నుంచి 2025 -2026 వరకు ఉపాధి హామీ పథకం కింద ఆంధ్రప్రదేశ్ కు కేంద్రం నుంచి సుమారు 77,400 కోట్లు వచ్చాయని అదే కాలంలో దేశవ్యాప్తంగా ఉపాధి హామీపై జరిగిన వ్యయంలో దాదాపు 8.8%, కానీ కేంద్రం కొత్తగా తీసుకువస్తున్న విబి జి రామ్ విధానం ప్రకారం నిధుల కేటాయింపు జరిగితే, ఆంధ్రప్రదేశ్ వాటా 8.8% నుంచి కేవలం 4.22 శాతానికి పడిపోయే ప్రమాదం ఉంది. అంటే అదే స్థాయి జాతీయ వ్యయాన్ని పరిగణనలోకి తీసుకుంటే ఏపీకి రావలసిన నిధులు సుమారు 77,400 కోట్ల నుంచి 37 వేల కోట్లకు తగ్గుతుందని ఆంధ్రప్రదేశ్ కి దాదాపు 40,000 కోట్ల నష్టం




కలిగే అవకాశం ఉంది. అది చిన్న సాంకేతిక మార్పు కాదు. ఇది ఆంధ్రప్రదేశ్ లోని 28 జిల్లాల్లో 688 మండలాల్లో 13,326 గ్రామపంచాయతీల్లో ఉన్న 26 వేల గ్రామాల్లోని ప్రజలు 66.45 లక్షల మంది జాబ్ కార్డులు జారీ చేయగా అందులో యాక్టివ్ గా ఉన్న జాబ్ కార్డులు 55 లక్షలు మాత్రమే ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాలలో దళితులు, గిరిజనులు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పేద కుటుంబాలు వలసలు పెరిగే ప్రమాదం వుంది. గ్రామీణ ప్రాంతాలపై నేరుగా పెద్ద ఆర్థిక ప్రభావం చాలా తీవ్రంగా పడే అవకాశం ఉందని ఆవేదనతో అన్నారు.

ఉపాధి హామీ పథకం సాధారణ సంక్షేమ పథకం కాదు. అది పేదల చట్టబద్ధమైన హక్కు. ఆంధ్రప్రదేశ్ కు రావలసిన వాటా తగ్గిపోతే దాని ప్రభావం నేరుగా గ్రామీణ కూలీల మీద,ముఖ్యంగా అట్టడుగు వర్గాలు దళితులు, గిరిజనులు, ఆర్థికంగా వెనకబడిన వర్గాలపై పడుతుందని ఇంత పెద్ద నష్టం రాష్ట్రంలో ఉపాధి కూలీలకు ఎదురవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం చాలా బాధాకరమని . రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పై పనుబారం పడుతున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని బిజి రామ్ చట్టాన్ని వ్యతిరేకించి అసెంబ్లీలో తీర్మానం చేయవలసి ఉండగా, ఇటీవల మంత్రి మండలి సమావేశంలో కొత్త చట్టాన్ని ఆమోదించడం వ్యవసాయ కార్మికుల పట్ల కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధి తెలియజేస్తున్నదని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం పై రాబోయే సంవత్సర కాలంలో ఆర్థిక పెనుభారంగా మారి ఉపాధి హామీకి నిధులు కేటాయించే పరిస్థితి ఉండకపోవచ్చని రాష్ట్ర ప్రభుత్వం ముందుగా తన వాటా 40 శాతం డబ్బులు కేటాయిస్తేనే, కేంద్ర ప్రభుత్వం 60% విదులు కేటాయిస్తుందని దీనివలన మన రాష్ట్రానికి తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని ఇప్పటికైనా కొత్త చట్టం వలన రాష్ట్రానికి జరిగే ఆర్థిక ఎసుబారంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి డిమాండ్ చేస్తున్నదని తెలిపారు.

# విద్యుత్ స్ట్రగుల్ కమిటీ నిరసన కార్యక్రమం...



**కడప నంది పత్రిక ప్రతినిధి జూన్ 23**పి ఆర్ సి కమిటీ వెంటనే వేయాలి. కాంట్రాక్టు కార్మికులను సంస్థలో విలీనం చేయాలి. స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర నాయకులు బి.నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో ఈరోజు మైదుకూరు ఎస్పీఎం ఆవరణం నందు విద్యుత్ ఉద్యోగుల స్ట్రగుల్ కమిటీ పిలుపు మేరకు విద్యుత్ ఉద్యోగులు నిరసన కార్య క్రమం చేపట్టారు. విద్యుత్ ఉద్యోగుల ఏప్రిల్ 2026 వేతన సవరణ కమిటీ ఏర్పాటు చేయాలని, పెండింగ్ లో 3 కరువు భత్యం బకాయిలు చెల్లించాలని, కాంట్రాక్టు కార్మికులను రెగులర్ చేయాలనీ, సంస్థలో విలీనం చేయాలని, తెలంగాణ తరహాలో కాంట్రాక్టు కార్మికుల కు కనీస వేతనం 48వేలు చెల్లించాలని, ఎస్పీఎం కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని అలాగే వారికి ఈపీఎఫ్ అమలు చేయాలని వారు నినాదాలు చేశారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు, స్ట్రగుల్ కమిటీ పిలుపు మేరకు, ఆందోళనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని వారు పేర్కొన్నారు. అలాగే ట్రైపాడ్ అగ్రిమెంట్ ప్రకారం 2024 పిఆర్సి సందర్భంగా యాజమాన్యం మరియు యూనియన్లు ఒప్పందంలో భాగంగా మ్యానింగ్ సబ్ స్టేషన్లు యధా స్థానంలో ఉంచుతామని చెప్పడం జరిగినది. ప్రస్తుతము ఆ సబ్ స్టేషన్లు ప్రైవేటీకరణ చేయాలని ఆలోచనలో ఉండడం మంచిది కాదని వారు డిమాండ్ చేశారు. యాజమాన్యం వెంటనే స్పందించి, ఉద్యోగులలో, కార్మికులతో వున్న అశాంతిని తొలగించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మైదుకూరు స్ట్రగుల్ కమిటీ నాయకులు సుధాకర్ రెడ్డి, గుద్దేటి సుబ్బరాయుడు, నాగేశ్వర్ రెడ్డి, జెల్లీ రమణ, మనోజ్ , దేవిడ్ రాజు, బాలకృష్ణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## డాక్టర్ జగదీష్ చంద్ర రెడ్డి:



**శిరివెళ్ల :-(నంది పత్రిక)** మంగళవారం నాడు స్థానిక ఆసుపత్రి నందు ఆరోగ్య సిబ్బంది కి నిర్వహించిన పల్స్ పోలియో శిక్షణ కార్యక్రమంలో డాక్టర్ జగదీశ్ చంద్ర రెడ్డి మాట్లాడారు

దేశంలో 5 సంవత్సరాలలోపు ఉన్న పిల్లలందరికీ ఒకే రోజున పోలియో చుక్కలు వేయించడం భారతదేశంలో పోలియోను పూర్తిగా నిర్మూలించడానికి ప్రభుత్వం చేపట్టినఅతి పెద్ద ఆరోగ్య కార్యక్రమం పల్స్ పోలియో కార్యక్రమం అని తెలిపారు. ఈనెల 28వ తేదీ ఆదివారం నాడు జరిగే పల్స్ పోలి కార్యక్రమంలో పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేపించాలని మిస్ అయిన పిల్లలకు 29 ;30 తేదీలలో ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు అందించాలని సూచించారు1995 నుండి భారతదేశం లో నిరంతరాయంగా చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమంతోనే 2014లో మన దేశాన్ని పోలియో రహితదేశంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిందని అయినప్పటికీ భవిష్యత్తులో ఈ వ్యాధి మళ్లీ రాకుండా మందస్తు జాగ్రత్తగా ఇప్పటికీ ఈ కార్యక్రమం కొనసాగిస్తున్నట్లు అన్నారు ప్రతి బిడ్డకు రోగనిరోధక శక్తిని అందించటం ముఖ్యమని టీకాలు ఇవ్వడం ఆపేస్తే పిల్లలలో రోగనిరోధక శక్తి మళ్లీ విజృంభించే ప్రమాదం ఉంటుందని తెలిపారు దేశవ్యాప్తంగా ఐదు సంవత్సరాల లోపల అందరికీ ఒకే రోజున ఒకే సమయంలో ఓరల్ పోలియో వ్యాక్సిన్ ఇప్పించి వైరస్ వ్యాప్తిని అరికట్టాలని తెలిపారు.పోలియో నిర్మూలన అందరి సమిష్టి బాధ్యత అని ప్రతి ఒక్కరూ పోలియో పోలియో రైతు సమాజం చేయడానికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ ముకేశ్ డాక్టర్ ఆంజనేయులు సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి పి పిహెచ్ఎన్ సరస్వతి సూపర్వైజర్ రవికిషోర్ అగ్య సిబ్బంది ఆశ కార్యకర్తలు ఐ. సి. డి. ఎస్. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# శివయ్యా నీ భక్తులకు దారి ఎక్కడయ్యా...





**నంది ప్రతినిధి, జూన్ 23**, సిద్ధవటం మండలం, వైయస్సార్ కడప జిల్లా...లంకమల అభయారణ్యంలో నిత్య పూజేశ్వర కోనకు వెళ్లే రహదారి కొండ ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులు పలుచోట్ల దెబ్బతిన్నాయి. పిచ్చులు కనబడటంతో వాహనాలు రాకపోకలకు ఇబ్బందికరంగా మారిన వెళ్లే భక్తులు ఇబ్బందులు తలెత్తాయి. మండలంలోని వంతాటి పల్లి గ్రామం లంకమల అభయారణ్యంలో శ్రీ నిత్యపూజేశ్వర ఫోనుకు బయలుదేరా దారి, కొండ ప్రాంతంలో కురిసిన భారీ వర్షానికి సరికొన, రాగి మాను, వంక, మూతికోన, పంచలింగాల గుడి సమీప ప్రాంతంలో రహదారి కోతకు గురై రహదారి పూర్తిగా దెబ్బతినడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా మారి పలు వాహనాలు రహదారులు నిలిచిపోతున్నాయి. భక్తులు తమ మొక్కలు తీర్చుకోవడానికి కాలినడకన వెళ్లాలన్న పెచ్చులు బయటపడటంతో భక్తులకు ఇబ్బందికరంగా మారి అవస్థలు పడుతున్నారు. ప్రతి సోమవారం భక్తులు పలు ప్రాంతాల నుండి తమ మొక్కుబడులు తీర్చుకోడానికి అధిక సంఖ్యలో భక్తులు వస్తున్నారు. మహాశివరాత్రి కార్తీక మాసాలు ఉమ్మడి కడప జిల్లా మరియు పలు రాష్ట్రాల నుండి అందులో భక్తులు పాల్గొంటున్నారు. పూర్తిగా దెబ్బతి పోవడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకపోతే మహిళలకు టాయిలెట్, స్నానపు గదులు లేకపోవడంతో మహిళలు భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వామివారికి భక్తులు ఇచ్చిన కానుక లక్షలు ఆదాయం వస్తున్న అభివృద్ధి ఏమాత్రం జరగడంలేదని రహదారి దెబ్బతిని 10 రోజుల్లో కావున పట్టించుకునే నాధుడు తెలిపారు నిత్య పరమేశ్వర ఎండోమెంట్ తరపున ఈవో గా ఇన్చార్జి పాలనలో కొనసాగిస్తున్న అధికారుల పరిశీలించి పర్మనెంట్ ఈవో గా నియమించి భక్తులకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని దెబ్బతిన్న రహదారి పనులు చేపట్టాలని తెలిపారు. ఈ విషయమై ఇన్చార్జ్ ఈవో సురేష్ కుమార్ రెడ్డి వివరణ కోరగా దెబ్బతిన్న రహదారి పరిశీలించి భక్తులకు, రాకపోక ల వాహనాలకు ఇబ్బంది లేకుండా పనులు చేపట్టేందుకు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పనులు చేపడతామన్నారు



# ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ కోచింగ్ వ్యాపారం..! చర్యలు తీసుకోవాలి





## ఏఐఎస్ఏ జిల్లా కార్యదర్శి అనిల్

**పోరుమామిళ్ల జూన్ 23 :( నంది పత్రిక)**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన చేయాల్సిన కొందరు ఉపాధ్యాయులు “సంకల్ప కోచింగ్”, “ఐఐటీ అకాడమీ”, “సైనిక్-నవోదయ-ఆర్ఎంఎస్ కోచింగ్” పేర్లతో ప్రైవేట్ కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తూ విద్యను వ్యాపారంగా మార్చారని ఏఐఎస్ఏ జిల్లా కార్యదర్శి అనిల్ తీవ్రంగా ఆరోపించారు. వైయస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని ఎంఈఓ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ జీతాలు తీసుకుంటూనే తల్లిదండ్రుల ఆశలు, విద్యార్థుల భవిష్యత్తును పెట్టుబడిగా మార్చుకుని భారీ మొత్తాల్లో ఫీజులు వసూలు చేయడం దారుణమని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత ఉన్నవారు, అదే విద్యను ప్రైవేట్ కోచింగ్ రూపంలో అమ్ముకోవడం విద్యా వ్యవస్థకు మచ్చ అని విమర్శించారు.పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు ఉచితంగా అందాల్సిన మార్గదర్శకత్వాన్ని డబ్బులు చెల్లించే వారికి మాత్రమే పరిమితం చేయడం సామాజిక అన్యాయమని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెంచాల్సిన ఉపాధ్యాయులే కోచింగ్ సెంటర్లను ప్రోత్సహించడం వల్ల ప్రభుత్వ పాఠశాలలు బలహీనపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సేవా నియమావళిని ఉల్లంఘిస్తూ కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులపై విద్యాశాఖ అధికారులు సమగ్ర విచారణ జరిపి, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. త్వరలోనే సంబంధిత ప్రభుత్వ ఉద్యోగుల పేర్లతో సహా జిల్లా విద్యాశాఖాధికారి ( డి ఈ ఓ )కి ఫిర్యాదు చేస్తామని అనిల్ స్పష్టం చేశారు. “విద్యార్థుల భవిష్యత్తు బంగారు గని కాదుడ విద్యను అమ్ముకునే మార్కెట్ కాదు. విద్య సేవగా ఉండాలి. దానిని వ్యాపారంగా మార్చే వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి” అని అనిల్ హెచ్చరించారు.

# వీబీజీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేయాలి

## - సిపిఐ ,బికేఎంయు



**కొత్తపల్లి - నంది పత్రిక:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని విబిజీ రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని, సిపిఐ, బికేఎంయు , కేతం వెంకట శివుడు యాదవ్, తలారి భీమ లింగం నాయకులు డిమాండ్ చేశారు మంగళవారం మండల కేంద్రంలోని తాహాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఉమారాణి కి వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీలో కొత్త చట్టం విబి గ్రామ్ జి చట్టాన్ని వ్యతిరేకిస్తూ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని డిమాండ్ చేస్తూ భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ సమితి పిలుపుమేరకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సిపిఐ ,బికేఎంయు నాయకుల ఉపాధి హామీ పథకాన్ని మళ్లీ అలాగే కొనసాగించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బాలకృష్ణ, లింగమయ్య, గోవిందు,అంజి, వెంకట్ లింగం తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ ఇంజన్ సర్కారుఏమిచేసిందబ్బా... సంబరాలు..!?

**బద్వేల్ జూన్ 23నంది పత్రిక :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోకూటమి ప్రభుత్వం డబుల్ ఇంజన్ సర్కారు అంటూ తొడలు కొట్టుకుంటుంది ఏమిసాధించిందని విజయోత్సవ సంబరాల్లో మునిగిపోయారని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర విమర్శలుసంధించారు.మంగళవారం సిపిఐ బద్వేల్ కౌన్సిల్ సమావేశంలో ఆయనమాట్లాడుతూ"రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ అధికారం లోకి వచ్చిరెండుసంవత్సరాలైందని విజయోత్సవసంబరాలుజరుపుకుంతున్నారని,ఇదిప్రజలసొమ్ము,ప్రజాధనం ద్వారా అధికార పార్టీ చేస్తున్న ఒక ప్రక్రియ,ప్రాపగండా.ఈ రెండుసంవత్సరాల కాలంలో అభి వృద్ధి ఏమైనా ఉందంటే ఏమీలేద నేదిఅక్షరసత్యంఅన్నారు. గతప్రభుత్వం చేసిన తప్పిదాలు,మోసాలు, దగా, కుట్రలు,దాడులు, ల్యాండ్, సాండ్,మైన్,వైన్ మాఫియా యధా విధిగా అమలు చేయడంతో పాటు అదనంగా పోలీసు, రెవెన్యూ వ్యవ స్థను తన చెప్పుచేతల్లో పెట్టుకొని ప్రజాధనాన్ని లూటీ చేయడమే ఏకై క లక్ష్యంగా పని చేసిందనిసంబరా లు జరుపుకుంటున్నారని మండిపడ్డారు.ఈరెండు సంవత్సరాలకాలంలో కేంద్రంలోమేమేరాష్ట్రంలోమేమే అని చెప్తున్నచంద్రబాబునాయుడు ప్రభుత్వంరాష్ట్రానికిరావల్సిన ప్రత్యేక హోదా,జాతీయ హోదాకలి గిన పోలవరం పూర్తి చేయడం,వెన కబడిన రాయలసీమ, ఉత్తరాంధ్రా కుప్రత్యేకప్యాకేజీఇప్పించి,తద్వారా పారిశ్రామిక రంగం, వ్యవసాయ రంగానికి అవసరమైన నీటి పారు దల రంగం అభివృద్ధికి కావలసిన నిధులుతెచ్చావానిప్రశ్నించారు. నిధులుఖర్చు పెట్టడంలో ఘోరంగా విఫలమై.,పైగా రాష్ట్రానికి,రాయల సీమకు అన్యాయానికి ఒడిగట్టిన బీజేపీతో చెట్టాపట్టాలు వేసుకొని బీజేపీ చేసే తప్పుడు పనుల్లో ప్రతి అంశానికిమద్దతుతెలుపుతూ విజయోత్సవ సంబరాలు చేసుకో వడం సిగ్గుగా లేదాని ప్రశ్నించారు. అందులో భాగమే ఎగువ భద్రప్రాజె క్టుకు జాతీయ హోదా కల్పించి రాయలసీమ నోట్లో మట్టి కొట్టిన బీజేపీని, కృష్ణా జలాలను పునః పంపిణీకి సంబంధించిన చర్చించ డానికి ఏ బ్రిజేష్ కుమార్ ట్రిబ్యున ల్ అయితే అన్యాయానికి ఒడిగ ట్టిందో, అదే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కు మళ్ళా కట్టబెడితే, అదే బీజేపీతో అంటకాగుతా ఉన్న తెలుగుదేశం, జనసేన. మోడీ విధానాల పైన ఒకటంటే ఒకటి కూడా ప్రశ్నించే పరిస్థితి ఇవాళ లేదు. పైగా ఈ రెండు సంవత్సరాల కాలంలో సూపర్ సిక్స్ లో భాగమై ననిరుద్యోగభృతిఏమైనాచెల్లించారా? ఒక్క రూపాయి అంటే ఒక్క రూపాయికూడాచెల్లించినదాఖలాలు లేవన్నారు.కడప జిల్లాలోకడప ఉక్కు పరిశ్రమఇదిగోకడుతున్నాం అదిగో కడుతున్నాం అంటున్నారు తప్ప అదేమో కన్నెతీర్థం దగ్గర జేఎస్డబ్ల్యూ కుకేటాయించినభూమి లో ఒక్క ఇటుక కూడా పేర్చినదాఖ లాలు లేవు. దాన్ని జిల్లా ప్రజలను మభ్యపెట్టడానికి రోజుకో ప్రకటన చేస్తున్నారని మండిపడ్డారు. పోనీ కడప-బెంగళూరు రైల్వే మార్గం ఏమన్నా పూర్తి చేయగలిగినారా? లేదు. ఎస్ఎంఎస్సీ టెక్నాలజీ సెంటర్ ఇంతకుముందు ఎక్కడికో అమరావతికి తరలించుకుపోతు న్నామని చెప్పి మధ్యలో గొడవ చేసి ఆపేసిన దాంట్లో తిరిగి నిర్మిం చారా? ఇవాళ ఏపీఐఐసీ పేరుతో సేకరించినలక్షలఎకరాలభూముల్లో ఒక్క పది వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేఒక్క పరిశ్రమ పెట్టారా? గాలేరులోఅంత ర్భాగమైనవామికొండ, సర్వారాయ సాగర్,చిత్రావతి,మైలవరము,పైడిపా లెము ఈ ప్రాజెక్టుల కింద కాలు వల నిర్మాణాలు జరిగాయా? "నిర్మాణం జరిగాయా?




తెలుగు గంగలో అంతర్భాగమైన బ్రహ్మ సాగర్ ఎస్ఆర్1, ఎస్ఆర్2 కింద ఏమన్నా పంట కాల్వల నిర్మాణం జరిగిందా? ఈ ప్రాజెక్టు కింద భూములు కోల్పోయినవాళ్లకు నిర్వాసితులకు పరిహారము, పునరావాస చర్యలు ఏమైనా చేశారా?

ఇవేవీ చేసిన దాఖలాలు లేవు. చెన్నూరు చక్కెర ఫ్యాక్టరీ లేదు, ప్రొద్దుటూరు పాలకేంద్రం లేదు. ఇక్కడ అరకొరగా ఏదైనా ప్రైవేటు రంగంలో పరిశ్రమలు వచ్చినా కూడా.డెక్కన్ లో కావ చ్చు, సిరి సాయిలో కావచ్చు, సెంచరీ ఫ్యాక్టరీ లో కావచ్చు.. వీళ్ళందరూ కూడా అస్సాము, మణిపూర్, మేఘాలయ ఎక్కడెక్క డో వేరే రాష్ట్రాల నుంచి తీసుకుని వచ్చి వెట్టిచాకిరి చేయించుకునే పద్ధతుల్లో పరిశ్రమలు చేస్తున్నాడు తప్ప.. ఈ ప్రాంతంలో పుట్టి పెరిగి నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలుకల్పించకపోతే ఎక్కడో కువైట్, ఖతార్, దుబాయ్ లేకపోతే సౌదీ అరబ్ కంట్రీస్ కి వలసపోయి అవస్థలు పడేటు వంటి పరిస్థితి కొనసాగుతా ఉందన్నారు.

ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి.వీరశేఖర్, విజయలక్ష్మి సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగుమస్తాన్ ఏరియా సహాయ కార్యదర్శులు పీ.వీ రమణ ఇమ్మానియేల్ పట్టణ కార్యదర్శి బాలు ఏరియా కార్యవర్గ సభ్యులు పడిగే వెంకటరమణ, రవికుమార్ పెంచలయ్య విజయ మ్మ కేశవ చెన్నయ్య పీరయ్య తదితరులు పాల్గొన్నారు

# బండి ఆత్మకూరు ప్రభుత్వ కళాశాలలో మూలన పడ్డ రా వాటర్

## బయటి నుండి నీళ్లు తెచ్చుకుంటున్న విద్యార్థులు







**బండి ఆత్మకూరు జూన్ 23:** బండి ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తాగునీటి కొరత ఏర్పడింది. దీనితో ప్రభుత్వ కళాశాల విద్యార్థులు తాగునీటి కొరకు అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2001 సంవత్సరంలో అదా నీ కంపెనీకి చెందిన కొందరు అధికారులతో బండి ఆత్మకూరు కు చెందిన కీర్తిశేషులు ఇటిక్యాల వెంకట సుధాకర్ రెడ్డి ప్లాంటును ఏర్పాటు చేసేలా కృషి చేశారు. ఈ ఏడాది ఏప్రిల్ నెల నుండి రా ప్లాంట్ మూలన పడింది. మరమ్మతులు చేయించడంలో కళాశాల యాజమాన్యం విఫలమయ్యింది. వేసవి సెలవులు అనంతరం జూన్ 6వ తేదీ నుండి కళాశాల పునః ప్రారంభమైంది. కళాశాల ప్రారంభమైన నాటి నుండి నీటి పరిస్థితి అలాగే ఉంది. కళాశాల విద్యార్థులు నీటి కోసం బయటకు వెళ్లి నీళ్లను తెచ్చుకొని దాహార్తిని తీర్చుకుంటున్నారు. మంగళవారం కొంతమంది విద్యార్థులు బయటినుండి బబుల్ క్యాన్లతో నీళ్లను మూసుకొని రావడం ఎందుకు సాక్షి భూతంగా నిలుస్తూ ఉంది. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదివిన కొందరు విద్యార్థులు ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్ల కొరకు కళాశాలకు వచ్చే, కళాశాల యాజమాన్యం నీళ్లు తీసుకొని రమ్మని విద్యార్థులను పురమాయించారు. విద్యార్థులు గత్యంతరం లేక బయట బయటినుండి వాటర్ క్యాన్లు తీసుకొని తెచ్చి కళాశాలలో చేరవేశారు. తర్వాత వారికి టిసి సర్టిఫికెట్ ఇచ్చి పంపించి వేశారు. కళాశాలలో రావాటరు మరమ్మతులకు సంబంధించిన విషయంతో పాటు, నీటి సమస్య గురించి కళాశాల ప్రిన్సిపాల్ ను ప్రశ్నిస్తే వేరే విధంగా సమాధానం ఇచ్చారు. కళాశాలలో తాగునీటి ఎద్దడి ఉందని ఎవరు చెప్పారు? మా వాళ్లే చెప్పి ఉంటారు అంటూ ఆరోపణలు చేశారు. కళాశాలలో తాగునీటి ఎద్దడి ఉంది. రా వాటర్ ను మరమ్మత్తులు చేయిస్తామని చెప్పాల్సిన ప్రిన్సిపల్, తోటి సిబ్బందిపై నిందలు వేయడంలో ప్రిన్సిపల్ ఆంతర్యం ఏమిటో అంతు పట్టడం లేదు. కళాశాలలో తాగునీటి ఎద్దడిని పరిష్కరించడంలో జిల్లా అధికారులు చొరవ తీసుకోవాలని కళాశాల విద్యార్థులు విజ్ఞప్తి చేస్తూ ఉన్నారు.

# వర్షాలు సకాలంలో కురవాలని గంగమ్మ తల్లికి పూజలు.







## అన్నదాత సంతోషంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుంది.

## రైతు బాగుండాలి...రైతులకు మంచి పంటలు రావాలి.

## ఎరువులు,పురుగు మందుల యజమానులు ప్రత్యేక పూజలు.

**నంద్యాల సిటీ బ్యూరో జూన్ 23 ( నంది పత్రిక )** దేశ వ్యాప్తంగా సకాలంలో వర్షాలు కురవాలని ఎరువులు,పురుగు మందుల దుకాణం యజమానులు గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించడం అభినందనీయమని మార్క్ ఫెడ్ మేనేజర్ హరి నాదరెడ్డి ,వ్యవసాయ అధికారి నున్నా వెంకటేశ్వర్లు అన్నారు.నంద్యాల పట్టణంలోని ఎరువుల,పురుగు మందుల యజమానులు వర్షాలు సకాలంలో కురవాలని గంగమ్మ తల్లి జాతర ఘనంగా నిర్వహించారు.భక్తి శ్రద్ధలతో అమ్మవారికి ముక్కు చెల్లించి,ఘనంగా పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ,మార్క్ ఫెడ్ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎలీనా ప్రభావంతో వర్షాలు అనుకున్నంత ముందు వర్షాలు కురవకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.నంద్యాల, కర్నూలు,అనంతపురం జిల్లాల్లో ఎండలు 46 నుంచి 47 డిగ్రీల వరకు నమోదైందన్నారు.జూన్ నెలలో సాధారణ వర్షపాతం కంటే కొద్దిగా ఎక్కువగా ఉన్నా ఆశించిన వర్షాలు పడలేదన్నారు.కర్ణాటక రాష్ట్రంలో సైతం తగినంత వర్షాలు పడటం లేదని అన్నారు.కర్ణాటకలో వర్షాలు బాగా పడితేనే శ్రీశైలం రిజర్వాయర్ కు నీళ్లు వస్తాయన్నారు.ప్రస్తుతం శ్రీశైలం రిజర్వాయర్లో డెడ్ స్టోరేజ్ కంటే తక్కువ నీళ్లు ఉన్నాయని,215 టీఎంసీ ల నీళ్లు ఉండాల్సింది 41 టీఎంసీ నీళ్ళు ఉన్నాయన్నారు.వర్షాలు బాగా పడితే శ్రీశైలం రిజర్వాయర్ నుంచి వెలుగోడు,గోరుకల్లు రిజర్వాయర్లు నిండుతాయన్నారు.వర్షాలు దృష్టిలో పెట్టుకొని ఈ ఏడాది వరి,మొక్క జొన్న పంటల కంటే తక్కువ నీటితో పండించే కంది,పెసర,మినుము పంటలతో పాటు చిరు ధాన్యాలు పండించాలన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు సైతం వర్షాలు తక్కువ పడితే నీళ్లు తక్కువ తో పండే పంటలు పండించే విధంగా వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశాలు ఇస్తున్నారన్నారు.రైతులు అవగాహనతో వారిలో మార్పు వస్తుందన్నారు.పంటలకు తగినంత రసాయన ఎరువులు వాడాలని విగ్నేప్తి చేశారు.

గంగమ్మ తల్లి కరుణించి మార్చి వర్షాలు పడి ,మంచి వర్షపాత నమోదు కావాలని,రైతులు బాగుండాలి,రైతులకు మంచిపంటలు రావాలని కోరుకున్నారు.ఎరువులు,పురుగు మందుల యజమానులు మాట్లాడుతూ రైతులు అందరూ బాగుండాలి అని గత పదేళ్లుగా గంగమ్మ జాతర నిర్వహిస్తున్నామని అన్నారు.దేశానికి రైతే వెన్నెముక,భారతదేశంలో దాదాపు 70 శాతం మంది వ్యవసాయం పైనే ఆధారపడి ఉన్నారని,అన్నదాత సంతోషంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు జయ ప్రకాష్ రెడ్డి,ప్రసాద రావు,అయూబ్ భాష తదితరులు పాల్గొన్నారు.






# విద్యార్థులకు 'శక్తి యాప్' మరియు చట్టాలపై అవగాహన

### వెలుగోడు 'లిటిల్ ఏంజిల్స్ హైస్కూల్'లో ఆత్మకూరు శక్తి టీం ఆధ్వర్యంలో కార్యక్రమం

### మహిళల భద్రత, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు పోలీసుల హెచ్చరికలు





**వెలుగోడు, జూన్ 23 నంది పత్రిక:** నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ ఆదేశాల మేరకు, ఆత్మకూరు డీఎస్పీ రామాంజి నాయక్ ఉత్తర్వులతో ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్ "శక్తి యాప్ అవేర్నెస్ టీం" స్థానిక వెలుగోడు టౌన్ లోని "లిటిల్ ఏంజిల్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్" నందు విద్యార్థులకు మంగళవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఆత్మకూరు రూరల్ సీఐ సురేష్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో వెలుగోడు ఎస్ఐ సురేష్, శక్తి టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ షేక్ నూర్ అహమ్మద్, డబ్ల్యూహెచ్‌జీ సుప్రియ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ సురేష్ మరియు శక్తి టీం సిబ్బంది విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ, మహిళల రక్షణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన 'శక్తి యాప్' (వాట్సాప్ నంబర్: 7993485111) ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులంతా ఇళ్లకు వెళ్ళిన తర్వాత తమ తల్లిదండ్రుల ఆండ్రాయిడ్ ఫోన్లలో ఈ యాప్‌ను డౌన్లోడ్ చేయించి, అత్యవసర సమయాల్లో దాన్ని ఎలా వాడాలో వివరించాలని కోరారు.

**ప్రధాన చట్టాలు – అత్యవసర నంబర్లు:** బాల్య వివాహాల నిరోధం: 18 సంవత్సరాల లోపు పిల్లలకు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే 112 లేదా 1098 నంబర్లకు సమాచారం అందించాలని కోరారు.

**మహిళల రక్షణ:** పోక్సో చట్టం, ఉమెన్ వెల్ఫేర్ 181, ఎమర్జెన్సీ కాల్ 112, 100 నంబర్ల ద్వారా తక్షణ సహాయం పొందవచ్చని, వన్ స్టాప్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.

**సైబర్ క్రైమ్స్:** సైబర్ మోసాలకు గురైతే టోల్ ఫ్రీ నంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలన్నారు. తల్లిదండ్రుల వాట్సాప్‌లకు వచ్చే తెలియని లింకులు, ఏపీకే ఫైల్స్‌ను ఓపెన్ చేయవద్దని, వాటి వల్ల ఆర్థికంగా నష్టపోతారని హెచ్చరించారు.

**విద్యార్థులకు, తల్లిదండ్రులకు సూచనలు:** విద్యార్థులు మంచి క్రమశిక్షణతో మెలగాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలని పోలీసులు హితవు పలికారు. 18 సంవత్సరాల లోపు వయస్సు ఉన్నవారు ఎలాంటి మోటార్ సైకిళ్లను నడపరాదని, అలాగే ఆడపిల్లలను 'ఈవ్ టీజింగ్' పేరిట అల్లరి పెడితే కఠిన శిక్షలతో పాటు జైలుకు వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు.ఇంట్లోని పురుషులు (నాన్న, అన్న, మామ తదితరులు) మోటార్ సైకిల్ నడిపేటప్పుడు ఖచ్చితంగా హెల్మెట్ ధరించేలా విద్యార్థులు అవగాహన కల్పించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కోర్టు ద్వారా రూ. 10,000 జరిమానా లేదా జైలు శిక్ష విధిస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.ఎఫ్. ఇమ్మానుయేల్, హెడ్ మిస్ట్రెస్ బి.ఎ. ప్రశాంత అప్పియ, ఉపాధ్యాయ బృందం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# జింకల నాగన్న సహాకారం:

## విజయ డైరీ ఆర్థిక సాయం:

**శిరివెళ్ల:-(నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని బోయలకుంట్ల గ్రామానికి చెందిన ఎం మౌలాలి యొక్క కుమార్తె వివాహ కానుక గాను మాజీ సర్పంచ్ జింకల నాగన్న సహకారంతో విజయ డైరీ సహాయ సంచాలకులు పదివేల రూపాయల చెక్కు అందజేశారు. పాడి పరిశ్రమ ద్వారా ఉపాధి పొందుతూ విజయ డైరీకి పాలు పోస్తూ మెంబర్షిప్ కలిగి ఉన్నందున ఎం –మౌలాలికి కళ్యాణమస్తు పథకం కింద ఈ ఆర్థిక సహాయం చెక్కు రూపంలో అందజేసినట్లు పేర్కొన్నారు. సందర్భంగా మౌలాలి మాట్లాడుతూ మాజీ సర్పంచ్ ఎన్నికల నాగన్న సహాయ సహకారాల వల్ల నేడు ఆర్థిక సహాయం అందిందని కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.



# ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ కోచింగ్ వ్యాపారం..! చర్యలు తీసుకోవాలి

## ఏఐఎస్ఏ జిల్లా కార్యదర్శి అనిల్

**పోరుమామిళ్ల జూన్ 23 : (నంది పత్రిక)** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన చేయాల్సిన కొందరు ఉపాధ్యాయులు "సంకల్ప కోచింగ్", "ఐఐటీ అకాడమీ", "సైనిక్-నవోదయ-ఆర్ఎంఎస్ కోచింగ్" పేర్లతో ప్రైవేట్ కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తూ విద్యను వ్యాపారంగా మార్చారని ఏఐఎస్ఏ జిల్లా కార్యదర్శి అనిల్ తీవ్రంగా ఆరోపించారు. వైయస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని ఎంఈఓ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ జీతాలు తీసుకుంటూనే తల్లిదండ్రుల ఆశలు, విద్యార్థుల భవిష్యత్తును పెట్టుబడిగా మార్చుకుని భారీ మొత్తాల్లో ఫీజులు వసూలు చేయడం దారుణమని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత ఉన్నవారు, అదే విద్యను ప్రైవేట్ కోచింగ్ రూపంలో అమ్ముకోవడం విద్యా వ్యవస్థకు మచ్చ అని విమర్శించారు. పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు ఉచితంగా అందాల్సిన మార్గదర్శకత్వాన్ని డబ్బులు చెల్లించే వారికి మాత్రమే పరిమితం చేయడం సామాజిక అన్యాయమని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెంచాల్సిన ఉపాధ్యాయులే కోచింగ్ సెంటర్లను ప్రోత్సహించడం వల్ల ప్రభుత్వ పాఠశాలలు బలహీనపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సేవా నియమావళిని ఉల్లంఘిస్తూ కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులపై విద్యాశాఖ అధికారులు సమగ్ర విచారణ జరిపి, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. త్వరలోనే సంబంధిత ప్రభుత్వ ఉద్యోగుల పేర్లతో సహా జిల్లా విద్యాశాఖాధికారి ( డి ఈ ఓ )కి ఫిర్యాదు చేస్తామని అనిల్ స్పష్టం చేశారు. "విద్యార్థుల భవిష్యత్తు బంగారు గని కాదుడ విద్యను అమ్ముకునే మార్కెట్ కాదు. విద్య సేవగా ఉండాలి. దానిని వ్యాపారంగా మార్చే వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి" అని అనిల్ హెచ్చరించారు.





# వక్ఫ్ ఆస్తులను రక్షించడంలో మంత్రి ఫరూక్ విఫలమయ్యారు

**వైసీపీ మైనారిటీ నేతల ధ్వజం**
**వక్ఫ్ బోర్డు స్థలాలను ప్రభుత్వ సంస్థలకు కేటాయించడం దారుణం: వైసీపీ.**
**ఈద్గాకు చెందిన 10 ఎకరాల స్థలాన్ని కోర్టు కాంప్లెక్స్‌కు ఎలా ఇస్తారు?: ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా.**
**వక్ఫ్ ఆస్తులను రక్షించడంలో మంత్రి ఫరూక్ విఫలమయ్యారు: వైసీపీ మైనారిటీ నేతల ధ్వజం.**
**చాబోలు వద్ద 19 ఎకరాల వక్ఫ్ స్థలాన్ని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌కు ఇవ్వడాన్ని తప్పుపట్టిన వైసీపీ.**
**వక్ఫ్ ఆస్తుల రక్షణ కోసం ముస్లింలంతా ఏకం కావాలని పిలుపు.**

**నంద్యాల సిటీ బ్యూరో జూన్ 23 ( నంది పత్రిక )** నంద్యాల జిల్లాలో వక్ఫ్ బోర్డు స్థలాలను ప్రభుత్వ సంస్థలకు కేటాయింపు వ్యవహారం తీవ్ర దుమారం రేపుతోంది. ముస్లిం మైనారిటీల పవిత్ర వక్ఫ్ ఆస్తులను ప్రభుత్వ సంస్థలకు కేటాయించడంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కూటమి ప్రభుత్వ చర్యలను దారుణంగా అభివర్ణించింది. అల్లా పేరిట ఉన్న స్థలాలను కోర్టు కాంప్లెక్స్, పోలీస్ హెడ్ క్వార్టర్స్‌కు ఎలా కేటాయిస్తారంటూ వైసీపీ మైనారిటీ నేతలు నిప్పులు చెరిగారు. నంద్యాల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వక్ఫ్ బోర్డు స్థలాలను ఇతర ప్రభుత్వ సంస్థలకు బదలాయించడంపై వైసీపీ మైనారిటీ విభాగం తిరుగుబాటు జెండా ఎగరేసింది. నంద్యాల స్థానిక వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా అధ్యక్షతన ముస్లిం మైనార్టీ నేతల మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మా బున్నీ సా, వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, మేధావుల విభాగం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, మైనార్టీ నాయకులు జి మాజీ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు సలముల్లా, గన్నీ కరీం,.ఎం గౌస్, నంద్యాల జిల్లా వైసీపీ జనరల్ సెక్రెటరీ దేవనగర్ బాషా తదితరులు అత్యవసర సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మీజ ఇషాక్ బాషా వైసీపీ నేతలు మాట్లాడుతూ... కౌలూరు గ్రామం ఈద్గా కు చెందిన వక్ఫ్ బోర్డు ఆధీనంలో ఉన్న పది ఎకరాల స్థలాన్ని కోర్టు కాంప్లెక్స్ ల నిర్మాణానికి కేటాయించడాన్ని వైసీపీ నేతలు తీవ్రంగా ఖండించారు. మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న ఎన్.ఎమ్.డి. ఫరూక్.. వక్ఫ్ ఆస్తులను రక్షించాల్సింది పోయి, ఇలా కోర్టుల నిర్మాణానికి రాసివ్వడం ముస్లిం సమాజానికి ద్రోహం చేయడమేనని మండిపడ్డారు."ఒక్కసారి అల్లాకు ఇచ్చిన స్థలాలను కేవలం ముస్లింల ప్రయోజనాల కోసం, దైవకార్యాల కోసమే ఉపయోగించాలి. వాటిని అమ్మడం, బదలాయించడం నిషిద్ధం. వక్ఫ్ ఆస్తులను కాపాడలేని మంత్రి ఫరూక్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలి. గత వైసీపీ ప్రభుత్వంలో మేము నూనెపల్లి జామియా మసీదు ఆస్తులను కాపాడాం. కానీ ఈ కూటమి ప్రభుత్వం చాబోలు గ్రామం వద్ద ఉన్న వక్ఫ్ బోర్డుకు చెందిన 19 ఎకరాల 14 సెంట్ల భూమిని పోలీస్ హెడ్ క్వార్టర్స్ కు, ఆర్మ్డ్ ఫోర్సెస్ కు కేటాయించడం దారుణమని వైసీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణ కోసం నంద్యాల జిల్లాలోని ముస్లిం మైనార్టీలంతా సంఘటితం కావాలని, ఈ అన్యాయంపై ఎంతవరకైనా వెళ్లి పోరాడతామని వైసీపీ నేతలు హెచ్చరించారు. చట్టపరంగా, సామాజికంగా కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడతామని వారు స్పష్టం చేశారు.



# పేదల పోరాట ఫలితంగా ఆవిర్భవించిన ఎంజిఎన్ఆర్ఈజీప ను కొనసాగించాలి!

**ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం**
**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్**



**కర్నూల్ సిటీ నంది పత్రిక** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం వ్యవసాయ కార్మికులు పేదలు ప్రజల పోరాటం ఫలితంగా ఆవిర్భవించిందని, వ్యవసాయ కూలీలు, పేదలు, రాష్ట్రాలతో సంబంధం లేకుండా, ఎలాంటి సంప్రదింపులు జరుపుకుండా హడావిడిగా, చట్ట విరుద్ధంగా, రాజ్యాంగ విరుద్ధంగా విబి గ్రామ్ జి చట్టాన్ని తీసుకువచ్చి పేదల హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ధమనకాండను యావత్తు గ్రామీణ లోకం వ్యతిరేకించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ డిమాండ్ చేశారు.భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ సమితి పిలుపుమేరకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్లు, మరియు తహసిల్దార్ ఆఫీసుల దగ్గర ధర్నాలు వివిధ పద్ధతుల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి, జిల్లా కలెక్టర్, తహసీల్దార్ ల ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు మెమోరాండాలు సమర్పించడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా రెవెన్యూ అధికారి సి వెంకటనారాయణమ్మ ను ఆవుల శేఖర్ తో పాటు ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి నక్కి లెనిన్ బాబు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి సి మహేష్ లు కలిసి మెమోరాండము అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆవుల శేఖర్ మాట్లాడుతూ మా మొదటి డిమాండ్ ఏమిటంటే విబి గ్రామ్ జి నీ రద్దుచేసి డిమాండ్ ఆధారిత ఉపాధి హామీ ఎన్ఆర్ఈజీఏను తిరిగి తీసుకురావాలన్నారు. కొత్త చట్టం సమాఖ్య వాదాన్ని బలహీనపరిచిందన్నారు. ఉపాధి హామీ కూలీల్లో అత్యధికులు మహిళలు, దళితులు, ఆదివాసీలు ఉన్నారని, వారిపై దాడి స్పష్టంగా సామాజిక న్యాయం పై దాడిగా కనపడుతున్నదని అన్నారు. కొత్త చట్టంలో పొందుపరిచిన ఒక ఆధారిత హాజరు ఐరిస్ విధానం ఉపాధి కూలీలకు తీవ్రమైన ఇబ్బందులను కలిగిస్తున్నాయని, చాలామంది మహిళల కళ్ళ ఫోటోలు తీయడం లేదు. చాలావరకు ఉపాధి పనులు కూడా సిగ్నల్ లేని ప్రాంతాల్లో అడవుల్లో జరుగుతున్నాయన్నారు. దీనివల్ల ఉపాధి కూలీలకు తీవ్రమైన నష్టం జరుగుతూ ప్రాణాలు కూడా కోల్పోతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం చట్టాలు చేయాలనుకుంటే, ఉపాధి కూలీలనే ఎందుకు లక్ష్యంగా చేసుకున్నారని, ఈ విధమైన సాంకేతికత పరిజ్ఞానం అధికారుల పైన, వారిపైనే ఎందుకు విధించుకోలేదని, ఉపాధి కూలీలకు ఈ కొత్త చట్టం వద్దు, రోజ్గార్ గ్యారెంటీని తిరిగి ఇవ్వాలని మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 12 సంవత్సరాలుగా 100 రోజులు పని దినాలు ఎక్కడా కల్పించలేదని అన్నారు. అందుకు సరిపడా నిధులు కూడా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో కేటాయించలేదన్నారు. పాత చట్టాన్ని రద్దు చేయడం వలన సమాజంలోని అత్యంత బలహీన, అణగారిన వర్గాలను ప్రభావితం చేస్తుందని, ఇది శ్రామికవర్గంపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న పెత్తనమని, ఈ కొత్త చట్టం కేంద్ర నియంత్రణలో ఉండి, సమాఖ్య వాదాన్ని కూల్చివేస్తుందన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కాపాడుకోవడం కోసం కొత్త చట్టం రద్దు కోసం భవిష్యత్తులో దశలవారిగా ఆందోళన నిర్వహిస్తామని సందర్భంగా ఆయన హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొత్త చట్టం విబి గ్రామ్ జి చట్టాన్ని వ్యతిరేకించి,అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించి జిల్లా కలెక్టర్లు మరియు మండల తహసిల్దార్ ల ద్వారా మెమోరాండములు సమర్పించామని ఆవుల శేఖర్ తెలియజేశారు.

# రైల్వే స్టేషన్ కు చక్రాల కుర్చీలు అందించిన లయన్స్ క్లబ్

**ఐక్యరాజ్యసమితి ప్రజా సేవా దినోత్సవం పురస్కరించుకుని.**
**నంద్యాల రైల్వే స్టేషన్ కు చక్రాల కుర్చీలు రెండు అందజేసిన నంద్యాల లయన్స్ క్లబ్**
**చక్రాల కుర్చీల దాతలు ఆత్మకూరు సుదర్శనం శెట్టి, భవనాసి నాగ మహేష్.**




**నంద్యాల సిటీ బ్యూరో జూన్ 23 ( నంది పత్రిక )** ఐక్యరాజ్యసమితి ప్రజాసేవ దినోత్సవం సందర్భంగా నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రైల్వే స్టేషన్ కు ప్రయాణికుల సౌకర్యార్థం చక్రాల కుర్చీలు రెండు అందజేశారు. నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేశుల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్ జిల్లా వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొనగా, దాతలు నంద్యాల లయన్స్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు ఆత్మకూరు సుదర్శనం శెట్టి, సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు భవనాసి నాగ మహేష్ లు చక్రాల కుర్చీలు రైల్వే స్టేషన్ మేనేజర్ చంద్రశేఖర్ కు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నంద్యాల లయన్స్ క్లబ్ నిరంతర సేవా కార్యక్రమాలను గత 56 సంవత్సరాలుగా చేస్తున్నదని భవిష్యత్తులో కూడా ఈ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని అన్నారు. ఆత్మకూరు సుదర్శనం శెట్టి, భవనాసి నాగ మహేష్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందజేస్తామని తెలిపారు. రైల్వే స్టేషన్ మేనేజర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ దివ్యాంగులకు, వృద్ధులకు ఈ చక్రాల కుర్చీలు చాలా ఉపయోగపడతాయని అన్నారు. లయన్స్ క్లబ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే స్టేషన్ మాస్టర్ చంద్రశేఖర్, నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేశుల నాగరాజు, కోశాధికారి అమిదేల జనార్ధన్, సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ గెలివి సహదేవుడు,లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ మరియు రైల్వే క్రూ కంట్రోలర్ రవి ప్రకాష్,

లోకో పైలట్ రామన్న, నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు, లయన్స్ క్లబ్ సభ్యులు ఎంపీవి రమణయ్య, లయన్స్ క్లబ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ యూసుఫ్,నూతన కార్యదర్శిగా ఎంపికైన మేడా చంద్రశేఖర్, పారిశ్రామికవేత్త ఆత్మకూరు రవి పాల్గొన్నారు.

# ఆదోని అభివృద్ధే ఎమ్మెల్యే పార్థసారథి లక్ష్యం.



**మధుసూదన్ శర్మ.. , నాగరాజు గౌడ్**

**ఆదోని నంది పత్రిక ప్రతినిధి** ఆదోని నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి గారు పనిచేస్తున్నారని బిజెపి సీనియర్ నాయకులు వెల్లాల మధుసూదన శర్మ, నాగరాజు గౌడ్ తెలిపారు. ఈరోజు విలేఖరుల సమావేశంలో శర్మ మరియు గౌడ్ మాట్లాడుతూ గత రెండు రోజులక్రితం 167నంబర్ నేషనల్ హైవే ఆర్ ఆర్ లేబర్ కాలనీ అప్రోచ్ రోడ్డు పక్కన ఉన్న ఆవుదూడ వంకలో ఖాళీ లారీ బోల్తాపడడం జరిగిందని శర్మ, గౌడ్ వివరించారు. పొరపాటున జరిగిన సంఘటనపైన వైఎస్సార్ పార్టీ అనవసరమైన రాద్ధాంతం చేస్తున్నారని, ఇలా ప్రతి చిన్న విషయాన్ని రాజకీయం చేయాలని చూడడం వైఎస్సార్ పార్టీకి మంచిది కాదని హితవు పలికారు. నిరంతరం ప్రజలతో మమేకమై ఆదోని అభివృద్ధి కోసం కష్టపడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి గారిపైన అనవసరమైన విమర్శలు చేస్తున్నారని బిజెపి నాయకులు దుయ్యబట్టారు. ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే పార్థసారథి గారికి ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు విషయాలను తెలియచేయాలి కాబట్టి ఈ నాటి ఈ విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడమైనదని వివరించార్ణు.

ఆర్ ఆర్ లేబర్ కాలనీ అప్రోచ్ రోడ్డు కోసం 15వ ఆర్థిక సంఘం నిధులు 23 లక్షలు ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి గారు మంజూరు చేయించాలని, ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అత్యంత తొందరగానే ఆవుదూడ వంక సైడుగోడ నిర్మించడం జరుగుతుందని బిజెపి నాయకులు మధుసూనశర్మ, నాగరాజు గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమములో బిజెపి పట్టణ అధ్యక్షులు మహదేవప్ప,తోవి నాగార్జున, సీనియర్ న్యాయవాది లోకేష్,ఉదుకుందప్ప, నాగరాజు, రవిప్రకాష్,రవికిరణ్, జాఫరన్న, సుబ్రహ్మణ్యం, మొదలైన బిజెపి నాయకులు పాల్గొన్నారు...

# ఎస్ఐఆర్ ఫారాల భర్తీలో ఓటర్లకు అండగా నిలిచిన వైసీపీ శ్రేణులు, యువత



**వెలుగోడు, జూన్ 23 (నంది పత్రిక):** శ్రీశైలం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆదేశాల మేరకు వెలుగోడు గ్రామంలోని 120వ బూత్ నందు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 120వ బూత్ లెవెల్ ఏజెంట్ కాటిపోగు రమేష్ స్థానిక బూత్ లెవెల్ ఆఫీసర్ తో కలిసి ఓటర్లకు ఎన్యూమేరేషన్ ఫార్మ్‌ను పంపిణీ చేశారు.అదేవిధంగా, వెలుగోడు పట్టణంలోని స్థానిక గాంధీనగర్ పరిధిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వేల్పుల జైపాల్,ఇలియాస్ ఖాన్,షంషీర్ అలీ ఖాన్,బల్లాని వెంకట సత్యనారాయణ,వహీద్,కార్యకర్తల ఆధ్వర్యంలో ఓటు వెరిఫికేషన్ కార్యక్రమం ముమ్మరంగా సాగింది.

**ఓటు హక్కుపై విస్తృత అవగాహన**ఈ సందర్భంగా పార్టీ నాయకులు నియోజకవర్గ పరిధిలోని ఓటర్ల జాబితాను నిశితంగా పరిశీలించారు. అనంతరం స్థానిక ఓటర్లను కలిసి ఓటు హక్కు యొక్క ప్రాధాన్యతను, వెరిఫికేషన్ ప్రక్రియ ఆవశ్యకతను క్షుణ్ణంగా వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ల జాబితాలో తమ పేర్లను సరిచూసుకోవాలని, ఏవైనా తప్పులు లేదా మార్పులు ఉంటే వెంటనే సరిదిద్దుకోవాలని వారు కోరారు.

**ఓటర్లకు చేదోడుగా వైసీపీ యువత..** ఈ ఓటు వెరిఫికేషన్ ప్రక్రియలో భాగంగా, ఎస్ఐఆర్ ఫారాలను ఎలా నింపుకోవాలో తెలియక ఇబ్బంది పడుతున్న స్థానిక ఓటర్లకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యువ నాయకులు పూర్తి అండగా నిలిచారు. ఫారాలను పూర్తి చేసే విధానంపై అవగాహన లేని వారికి వైసీపీ యువత దగ్గరుండి మరీ ఆ ప్రక్రియను వివరిస్తూ సహాయం చేశారు. ప్రతి ఒక్కరి ఫారాలను సక్రమంగా భర్తీ చేయడంలో స్వచ్ఛందంగా సహకరిస్తూ, ఓటర్ల సందేహాలను నివృత్తి చేశారు. పార్టీ శ్రేణులు చూపిస్తున్న ఈ ప్రత్యేక చొరవపై గాంధీనగర్ స్థానిక ప్రజలు, వృద్ధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు, ఓటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి ఎన్నికల ముందు జిల్లా కు ఇచ్చిన హామీలు నెరవేర్చండి.

**జిల్లా అభివృద్ధిని విస్మరించిన చంద్రబాబుకి జిల్లాలో పర్యటించే నైతిక అర్హత లేదు**
**సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య**

**కర్నూలు సిటీ నందిపత్రిక** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు నాయుడు చాలా సార్లు జిల్లాలో పర్యటించారనీ జిల్లాకు వచ్చినప్పుడల్లా పాత హామీలను వల్లి వేయడం ప్రజలను మభ్యపెట్టడం తప్ప జిల్లాకు ఒరిగిందేమీ లేదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సి.ఆర్.భవన్ నందు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్.మునెప్ప ఎన్.లెనిన్ బాబుల తో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీ.ఎం. చంద్రబాబు నాయుడు జూన్ 24,25 తేదీల్లో కర్నూలు జిల్లాలో పర్యటిస్తున్నారని, జిల్లా విడిపోయిన తర్వాత దేశంలోనే అత్యంత వెనుకబడిన కరువు జిల్లాగా సాగునీరు,త్రాగునీరు లేక ఉపాధి లేక లక్షలాది మంది ప్రజలు సుదూర ప్రాంతాలకు వలస పోయి దుర్భర జీవనం గడుపుతున్నారని ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో, మరియు ఎన్నికల అనంతరం ముఖ్యమంత్రిగా జిల్లాలో అనేకసార్లు పర్యటించినప్పుడు జిల్లాలో పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు వేదవతి, గుండ్రేవుల, ఆర్డీఎస్ కుడి కాలువ, హంద్రీనీవా క్రింద ఉన్న పందికోన,క్రిష్ణగిరి రిజర్వాయర్ల కింద ఆయకట్టు స్థిరీకరణ పనులు పూర్తి చేస్తానని ప్రతి ఎకరాకు సాగునీరు ప్రజలకు త్రాగునీరు అందిస్తానని, హంద్రీనీవా ప్రధాన కాలువ ద్వారా జిల్లాలో ఉన్న చెరువుల నింపుతామని,జిల్లా అభివృద్ధికి అనేక హామీలు ఇచ్చారని, పత్తికొండలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ,ఎమ్మిగనూరు లో టెక్స్టైల్ పార్కును ఆలూరులో జింకల పార్కును, నూతన పరిశ్రమలను ఏర్పాటు చేసి యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగాలు ఇస్తానని చెప్పి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కి రెండు సంవత్సరాల పూర్తయినప్పటికీ ఏ ఒక్క హామీ అమలు అయిందా అని ఆయన ప్రశ్నించారు. జిల్లా అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం చేయడంతో భవిష్యత్తులో జిల్లా ఎడారిగా మారే ప్రమాదం ఉందని జిల్లా ప్రజా ప్రతినిధులు ఎంపీ లు మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా అభివృద్ధిపై గళం విప్పాలని ఓట్లు వేసి గెలిపించిన ప్రజల రుణం తీర్చుకోవాలని, కర్నూలు జిల్లా సమగ్రాభివృద్ధికి 20వేల కోట్ల రూపాయలు నిధులు సాధించడానికి మాట్లాడాలని ఆయన కోరారు. జిల్లా అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం వహించిన సీఎం చంద్రబాబుకి జిల్లాలో పర్యటించే నైతిక హక్కు లేదని, జిల్లా అభివృద్ధికి, జిల్లాలో పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయింపులు చేసిన తర్వాత చంద్రబాబు నాయుడు జిల్లాలో పర్యటించాలని బి.గిడ్డయ్య డిమాండ్ చేశారు.



# రైతులకు నాణ్యమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం..!





## జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి రామన్నపల్లె రైతు సేవా కేంద్రంలో "రైతన్నా మీకోసం..." కార్యక్రమంలో రైతులతో ముఖాముఖి చెన్నూరు, ఖాజీపేట మండలాల్లో రైతుడిపో, పంటల పరిశీలన

**కడప, బ్యూరో చీఫ్ జూన్ 23: నంది పత్రిక** వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక రంగాల్లో రైతులకు అందుతున్న సేవలను ప్రత్యక్షంగా తెలుసుకుని, సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి తెలిపారు. మంగళవారం చెన్నూరు మండలం రామన్నపల్లె రైతు సేవా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి హాజరై రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ సలహాలు, పశువైద్య సేవలు అందుబాటులో ఉండేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 22 నుంచి 27వ తేదీ వరకు నిర్వహిస్తున్న "రైతన్నా మీకోసం" వారోత్సవాల్లో భాగంగా రైతులకు వ్యవసాయ అధికారులు.. సాగుబడిలో మెళుకువలను, ప్రభుత్వం ద్వారా అందే రైతు రాయితీలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నారన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ అనుబంధ శాఖల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, ఉద్యాన, పాడి రంగాలను పటిష్టం చేసేందుకు అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. జిల్లా యంత్రాంగం రైతుల ఆర్థిక అభివృద్ధి కోసం నిరంతరం సహాయ సహకారాలు అందించేందుకు అందుబాటులో ఉందన్నారు. అంతకుముందు కడప నగర గ్రామీణ పరిధిలోని పాలెంపల్లె గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "షేడ్ నెట్ హౌస్" నర్సరీని కలెక్టర్ పరిశీలించారు. రాష్ట్ర ఉద్యాన శాఖ, జాతీయ ఉద్యాన పంటల మిషన్ సహకారంతో 50 శాతం రాయితీపై రూ.22.70 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ నర్సరీ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఉద్యాన రైతులకు వ్యాధి నిరోధక, నాణ్యమైన మొక్కల సరఫరాలో ఇటువంటి నర్సరీలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.

**రైతు డిపోలో ఎరువుల పంపిణీ విధానం తనిఖీ..**

చెన్నూరు మండల కేంద్రంలోని సుప్రియ రైతు డిపోను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్, నూతనంగా అమలులోకి వచ్చిన వ్యవసాయ సమాచార నిర్వహణ అనువర్తనం ద్వారా రైతులకు ఎరువుల పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. ఈ విధానం పారదర్శకంగా, సులభంగా సాగుతోందని పేర్కొంటూ రైతుల అభిప్రాయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. డిపోలో ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు తదితర నిల్వలు, ధరలు, నాణ్యతను పరిశీలించి నిర్వాహకులకు సూచనలు చేశారు. రామన్నపల్లెలోని పశువైద్యశాల, గ్రామ సచివాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. పశువైద్యశాలలో మందుల నిల్వలు, మౌలిక సదుపాయాలను తనిఖీ చేసి పశు పాలకులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. సేవల నాణ్యతను మరింత మెరుగుపర్చాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. గ్రామ సచివాలయంలో పౌర సేవల తీరుపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. సంక్షేమ పథకాలు సజావుగా అందుతున్నాయా లేదా అని అడుగుతూ.. సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ హాజరు, పౌరసేవలపై ప్రజల సంతృప్తి శాతాన్ని కూడా తెలుసుకున్నారు.

**ఉద్యాన పంటల సాగుపై రైతులకు సూచనలు** ఖాజీపేట మండలంలోని చెముళ్లపల్లెలో సూక్ష్మ సేద్యం ద్వారా సాగు చేస్తున్న అరటి తోటలను, పాటిమీదపల్లెలో బొప్పాయి, పూల తోటలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఉద్యాన పంటలకు అనుకూల వనరులు ఉన్న ప్రాంతాల్లో రైతులు ఎక్కువగా ఉద్యాన పంటల సాగుకు ముందుకు రావాలని, దీర్ఘకాలిక ఆదాయం అందించే పంటలపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి సుబ్రహ్మణ్యేశ్వరరావు, జిల్లా ఉద్యాన శాఖాధికారి రవిచంద్రబాబు, వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు, పశు వైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.





# జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఆవుల ప్రదీప్ రాయల్

**ఓటింగ్ ఎన్నికల లో పోటీ చేసి గెలుపొందిన కర్నూలు జిల్లా అధ్యక్షులు ఆవుల ప్రదీప్ రాయల్**

**యువజన కాంగ్రెస్ నంద్యాల జిల్లా అధ్యక్షులుగా శ్రీనివాస్ యాదవ్ గెలుపు**





**కర్నూల్ సిటీ నంది పత్రిక** దేశవ్యాప్తంగా ఆరు రాష్ట్రాలలో జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల ఫలితాలు మంగళవారం సాయంత్రం విడుదలయ్యాయి. ఆన్లైన్ ఓటింగ్ లో కర్నూల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా కర్నూల్ నగర ప్రాంతానికి చెందిన ఆవుల ప్రదీప్ రాయల్ 220 ఓట్ల తో పైగా గెలుపొందారు. యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి నాగ మధు యాదవ్ సారథ్యంలో కర్నూలు జిల్లా నుంచి ప్రదీప్ రాయల్, నంద్యాల జిల్లా నుంచి శ్రీనివాస్ యాదవ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా గెలుపొందారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, యువతకు ఉద్యోగాలు ఇవ్వడంలో మోడీ పూర్తిగా విఫలం చెందారని, యువత పడుతున్న సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. నిరుద్యోగులు విద్యార్థులు యువతలో ఎదుర్కొంటున్న సమస్యలపై యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించి యువజన కాంగ్రెస్ ను బలోపేతం చేస్తామని తెలిపారు. కర్నూలు జిల్లాలో కర్నూల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా అలీ ఖాన్, కోడుమూరు నియోజకవర్గం అధ్యక్షులుగా గొల్ల నరేంద్ర, ఎమ్మిగనూరు అధ్యక్షులుగా ముల్లా ఒసామా, ఆదోని నియోజకవర్గం అధ్యక్షులుగా దేవిశెట్టి వీరేష్, మంత్రాలయం నియోజకవర్గం అధ్యక్షులుగా మహమ్మద్ సోహెల్, పత్తికొండ నియోజకవర్గం అధ్యక్షులుగా గొల్ల బాలరాజు యాదవ్, ఆలూరు నుంచి గోవర్ధన్ లు గెలుపొందడం జరిగిందన్నారు. యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తామని వీరు తెలిపారు. ఇందుకు గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరు మరియు కాంగ్రెస్ పార్టీ పెద్దలకు, ధన్యవాదాలు తెలిపారు.

# రక్త మార్పిడి సేవల్లో జాతీయ గుర్తింపు కర్నూలు జీజీహెచ్ రక్తకేంద్రానికి ఎన్ బి టి సి అవార్డు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరిండెంట్ కె వెంకటేశ్వర్లు



**కర్నూల్ సిటీ నంది పత్రిక** జాతీయ రక్త మార్పిడి మండలి (ఎన్ బి టి సి ) ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని 2026 జూన్ 16న గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి కార్యక్రమంలో కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జి జి హెచ్ ) రక్తకేంద్రం ప్రతిష్ఠాత్మక జాతీయ అవార్డును అందుకుంది.రక్త మార్పిడి సేవల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఈ పురస్కారం కర్నూలు జీ.జీ.హెచ్ రక్తకేంద్రానికి లభించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యధికంగా 42 స్వచ్ఛంద రక్తదాన శిబిరాలను నిర్వహించడంతో పాటు, 13,546 స్వచ్ఛంద రక్తదానాలను సేకరించి రాష్ట్రంలో ప్రథమ స్థానాన్ని సాధించింది. ఈ విశిష్ట విజయానికి గుర్తింపుగా జాతీయ రక్త మార్పిడి మండలి ఈ అవార్డును ప్రదానం చేసింది.ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ :-కర్నూలు జీ.జీ.హెచ్ రక్తకేంద్రానికి జాతీయ స్థాయిలో ఈ అవార్డు లభించడం ఆసుపత్రికి ఎంతో గర్వకారణం అన్నారు. రక్తకేంద్ర వైద్యులు, సిబ్బంది, స్వచ్ఛంద రక్తదాతలు, సేవా సంస్థలు మరియు ప్రజల సహకారంతోనే ఈ ఘనత సాధ్యమైంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జి ప్రొఫెసర్ మరియు హెచ్.ఓ.డి డా జి. బాలేశ్వరి, అసోసియట్ ప్రొఫెసర్ డా యస్. సునీత, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా షేక్ షహనాజ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ట్రాన్స్ ఫ్యూషన్ మెడిసిన్ డా సి. రవికాంత్, కౌన్సిలర్ కిరణ్, ల్యాబ్ టెక్నీషియన్స్ జగదీశ్వర్ రెడ్డి మరియు స్టాఫ్ నర్సులు గేరా సుజాత, ఇందిరా విశ్వాసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విబిజి రామ్ జీ నూతన చట్టం ద్వారా వ్యవసాయ కార్మికులకు తీవ్ర అన్యాయం





## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి

**బేతంచెర్ల జూన్ 23 ( నందిపత్రిక )** కేంద్ర ప్రభుత్వం ఇటీవల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి, కొత్త చట్టం వి బి జి రామ్ జి చట్టాన్ని తెచ్చి పేదల నోట్లో మట్టి కొట్టాలనే ప్రయత్నం చేస్తున్నట్లు స్పష్టంగా కనపడుతున్నది. ఉపాది హామీ నిధుల్లో ఏపీకి భారీగా 40 వేల కోట్ల కోత పడుతున్నట్లు అర్థమవుతున్నదని రాష్ట్ర ప్రయోజనాలపై రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం మాట వరస కయినా కూడా మాట్లాడని పరిస్థితి నెలకొన్నదని,నూతన చట్టాన్ని రద్దుచేసి యధావిధిగా పాత చట్టాన్ని కొనసాగించాలని బి.కే.ఎం.యు జాతీయ సమితి పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బేతంచెర్ల మండల సమితి ఆధ్వర్యంలో తహసిల్దార్ నాగమణికి డిమాండ్లతో కూడిన వినతిపత్రం మంగళవారం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి.కె.ఎశ్.యు మండల కార్యదర్శి దస్తగిరి మండల నాయకులు సోమన్న, నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి.కె.ఎం.యు మండల కార్యదర్శి దస్తగిరి మాట్లాడుతూ.కేంద్ర ప్రభుత్వం జూలై 1వ తేదీ నుండి రాష్ట్రంలో అమలు చేయాలని ప్రవేశ పెట్టనున్న విబిజి రాంజీ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ముఖ్యంగా మన కరువు ప్రాంతాలు,మెట్ట ప్రాంతాల్లోని లక్షలాది కుటుంబాలకు ఉపాధి హామీ ఒక కీలకమైన జీవనాధారమని 2014-2015 నుంచి 2025 -2026 వరకు ఉపాధి హామీ పథకం కింద ఆంధ్రప్రదేశ్ కు కేంద్రం నుంచి సుమారు 77,400 కోట్లు వచ్చాయని అదే కాలంలో దేశవ్యాప్తంగా ఉపాధి హామీపై జరిగిన వ్యయంలో దాదాపు 8.8%, కానీ కేంద్రం కొత్తగా తీసుకువస్తున్న విబి జి రామ్ విధానం ప్రకారం నిధుల కేటాయింపు జరిగితే, ఆంధ్రప్రదేశ్ వాటా 8.8% నుంచి కేవలం 4.22 శాతానికి పడిపోయే ప్రమాదం ఉంది. అంటే అదే స్థాయి జాతీయ వ్యయాన్ని పరిగణనలోకి తీసుకుంటే ఏపీకి రావలసిన నిధులు సుమారు 77,400 కోట్ల నుంచి 37 వేల కోట్లకు తగ్గుతుందని ఆంధ్రప్రదేశ్ కి దాదాపు 40,000 కోట్ల నష్టం కలిగే అవకాశం ఉంది. అది చిన్న సాంకేతిక మార్పు కాదు. ఇది ఆంధ్రప్రదేశ్ లోని 28 జిల్లాల్లో 688 మండలాల్లో 13,326 గ్రామపంచాయతీల్లో ఉన్న 26 వేల గ్రామాల్లోని ప్రజలు 66.45 లక్షల మంది జాబ్ కార్డులు జారీ చేయగా అందులో యాక్టివ్ గా ఉన్న జాబ్ కార్డులు 55 లక్షలు మాత్రమే ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాలలో దళితులు, గిరిజనులు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పేద కుటుంబాలు వలసలు పెరిగే ప్రమాదం వుంది. గ్రామీణ ప్రాంతాలపై నేరుగా పెద్ద ఆర్థిక ప్రభావం చాలా తీవ్రంగా పడే అవకాశం ఉందని ఆవేదనతో అన్నారు.ఉపాధి హామీ పథకం సాధారణ సంక్షేమ పథకం కాదు. అది పేదల చట్టబద్ధమైన హక్కు. ఆంధ్రప్రదేశ్ కు రావలసిన వాటా తగ్గిపోతే దాని ప్రభావం నేరుగా గ్రామీణ కూలీల మీద, ముఖ్యంగా అట్టడుగు వర్గాలు దళితులు, గిరిజనులు, ఆర్థికంగా వెనకబడిన వర్గాలపై పడుతుందని ఇంత పెద్ద నష్టం రాష్ట్రంలో ఉపాధి కూలీలకు ఎదురవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం చాలా బాధాకరమని . రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పై పనుబారం పడుతున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని బిజి రామ్ చట్టాన్ని వ్యతిరేకించి అసెంబ్లీలో తీర్మానం చేయవలసి ఉండగా, ఇటీవల మంత్రి మండలి సమావేశంలో కొత్త చట్టాన్ని ఆమోదించడం వ్యవసాయ కార్మికుల పట్ల కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధి తెలియజేస్తున్నదని విమర్శించారు రాష్ట్ర ప్రభుత్వం పై రాబోయే సంవత్సర కాలంలో ఆర్థిక పెనుభారంగా మారి ఉపాధి హామీకి నిధులు కేటాయించే పరిస్థితి ఉండకపోవచ్చని రాష్ట్ర ప్రభుత్వం ముందుగా తన వాటా 40 శాతం డబ్బులు కేటాయిస్తేనే, కేంద్ర ప్రభుత్వం 60% విదులు కేటాయిస్తుందని దీనివలన మన రాష్ట్రానికి తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని ఇప్పటికైనా కొత్త చట్టం వలన రాష్ట్రానికి జరిగే ఆర్థిక వేసులుబారంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికె ఎంయు మండల సమితి డిమాండ్ చేస్తున్నదని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి తిరుమష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, బి.కె.ఎం.యు నాయకులు ప్రదీప్, మధు, గౌరీ ఉదయ్, శివ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి గారు అభివృద్ధి చేయకుండా మీరు రావొద్దు మళ్ళీ మళ్ళీ

**కర్నూలు జిల్లా నీటి ప్రాజెక్టులు ఏమయ్యాయి**

**ప్రజలకు ఉపయోగం లేని కంపెనీ కోసం ఇంత ఆర్భాటం అవసరమా**

**చంద్రబాబు కర్నూలు జిల్లాకి ఇచ్చిన హామీలు ఏమయ్యాయి**

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు న్యాయవాది క్రాంతి నాయుడు బోయ**



**కర్నూల్ సిటీ నంది పత్రిక** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కర్నూలు జిల్లాకు వచ్చి ఇచ్చిన హామీలు ఎంతవరకు అమలు చేశారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు న్యాయవాది క్రాంతి నాయుడు బోయ ప్రశ్నించారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి వెలువడిన పత్రిక ప్రకటనలో క్రాంతి నాయుడు మాట్లాడుతూ కర్నూలు జిల్లా పత్తికొండ నియోజక వర్గానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వస్తున్నారని గతంలో ఎన్నోసార్లు జిల్లాకు వచ్చారని ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదనీ ప్రశ్నిస్తున్నామని, రేపు పత్తికొండ నియోజకవర్గం గోల్డ్ మైన్స్ సర్వే చేశారని వాటిలో అవకతవకులు ఉన్నాయని బేరైటీస్ ఉత్పత్తిలో భిన్నాభిప్రాయాలు తెలియజేస్తున్నారని ప్రభుత్వము సంవత్సరానికి 1000 కేజీలు ఇస్తామంటున్నారని, జిల్లా అధికారులు 30 కేజీలు తీస్తున్నాం అని చెబుతున్నారని స్థానికంగా భూములు ఇచ్చిన రైతులు మరియు స్థానిక యువతకు ఎంతవరకు మీరు ఉద్యోగ అవకాశాలు కల్పించారని ఎంతమంది ఇంజనీర్లను ఉపయోగించుకున్నారని కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రశ్నిస్తున్నామని 30 సంవత్సరాల లీజు ఇప్పటికీ 10 సంవత్సరాలు పూర్తయిందని మైనింగ్ జరిగే చోట యువతకు వృత్తివిద్య కోర్సులు ఏమైనా ఇచ్చారని ప్రశ్నించారు. జిల్లాకు పదేపదే వస్తున్న ముఖ్యమంత్రి కర్నూలు జిల్లాకు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టులకు నిధులు హాస్పిటల్స్ మరియు ఆదోని మెడికల్ కాలేజీకి నిధులు విడుదల చేయాలని రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన జిల్లా కర్నూలు జిల్లా మాత్రమే అని మైనింగ్ విషయానికి వస్తే ప్రభుత్వం నడపకుండా ప్రవేట్ సంస్థకు ఇవ్వడం వల్ల వారు కేవలం లాభాపెక్ష చూసుకుంటారని 2024 25వ సంవత్సరం వారు కట్టిన ట్యాక్స్ కేవలం 20 లక్షలు మాత్రమే అని ప్రభుత్వం కేవలం షో చేస్తుంది తప్ప ఈ ప్రాంతానికి ఎటువంటి ఉపయోగం లేదని మీరు కర్నూలు జిల్లాను అభివృద్ధి చేయాలనుకుంటే పరిశ్రమలు గాని కియా తరహాలో పరిశ్రమలు గానీ ఈ ప్రాంతంలో పెట్టలేకపోతున్నారని ప్రశ్నించారు. విద్యా, ఉపాధి కోసం వలసలు పోతున్న ప్రాంతం కేవలం కర్నూలు జిల్లా అని క్రాంతి నాయుడు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, ఎస్సీ సెల్ మాజీ జిల్లా చైర్మన్ ఈ లాజరస్, ఐ ఎన్ టి యు సి సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్ మొదలగు వారు పాల్గొన్నారు.

## బెంగళూరులో అరుదైన ఘటన.. మనసు గెలుచుకున్న ఇంటి యజమాని

అద్దె ఇళ్ల విషయంలో యజమానులకు, అద్దెదారులకు మధ్య తరచూ వివాదాలు తలెత్తుతుంటాయి. అయితే, బెంగళూరులో చోటుచేసుకున్న ఒక ఘటన ప్రస్తుతం అందరి హృదయాలను గెలుచుకుంటోంది. ఓ ఇంటి యజమాని తన అద్దెదారుకు పంపిన వాట్సాప్ సందేశం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

జెప్టో సంస్థలో సాఫ్ట్‌వేర్ డెవలపర్‌గా పనిచేస్తున్న కృతిక కుమారి బెంగళూరులో అద్దెకు ఉంటున్నారు. జులై చివరి నాటికి ఇల్లు ఖాళీ చేస్తానని ఆమె తొలుత యజమానికి సమాచారం అందించారు. అయితే, అనువైన కొత్త ఫ్లాట్ లభించకపోవడంతో సెప్టెంబర్ వరకు గడువు పొడిగించాలని ఆమె కోరారు.

# పోరుమామిళ్ల బద్వేలు మెయిన్ రోడ్డు ఇరువైపులా వున్న భూ అక్రమనలను దొంగ ఆన్లైన్లను విచారణ చేపట్టాలి





## 200 ఎకరాల అక్రమణకు గురైన ప్రభుత్వ భూములను కాపాడాలి

### భూ ఆక్రమణలకు, అవినీతికి చిరునామాగా మారిన బి కోడూరు మండల తాసిల్దార్ కార్యాలయం.

### అధికారులు మారుతున్న కొద్దీ మండలంలో పెరుగుతున్న భూ ఆక్రమణలు

**బద్వేల్, జూన్ 23:( నంది పత్రిక )** గత తాసిల్దార్ కిషోర్ కుమార్ రెడ్డి హయాంలో జరిగిన భూకబ్జాలపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలి– సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎస్ చంద్రశేఖర్ డిమాండ్. బి కోడూరు మండల తాసిల్దార్ కార్యాలయం భూ ఆక్రమణలకు, అవినీతికి చిరునామాగా మారిందని, మండలంలో వందల ఎకరాల భూములు ఆక్రమణ గురయ్యాయని తక్షణమే గత తాసిల్దార్ కిషోర్ కుమార్ రెడ్డి హయాంలో బద్వేలు పోరుమామిళ్ల ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న ప్రభుత్వ భూముల అక్రమ ఆన్లైన్ వ్యవహారంపై ఉన్నత స్థాయి విచారణ జరిపించి కబ్జాదారుల చేతుల్లో ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని అర్హులైన పేదలకు పంచాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎస్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం బద్వేలు రెవిన్యూ డివిజనల్ అధికారి ( ఆర్డీవో ) గారికి తమ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కే జకరయ్య, బి, అనిల్ మరియు వారి పార్టీ బృంద సభ్యులతో కలిసి ఆర్డీవో కి ఆధారాలతో కూడిన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, బి కోడూరు మండల తాసిల్దార్ కార్యాలయం అవినీతికి చిరునామాగా మారిందని, బద్వేల్ పోరుమామిళ్ల ప్రధాన రహదారికి ఇరువైపులా దప్పిలమ్మ దగ్గర నుండి ఐత్రం పేట వరకు ఉన్న సుమారు 200 ఎకరాల ఫ్రీ హోల్డ్, ప్రభుత్వ భూములను అక్రమంగా పొంది బినామీ పేర్లతో ఆన్లైన్ చేయించుకుని పండ్ల తోటలు వేసి ఫామ్ హౌస్ నిర్మించుకున్నారని, దీని విలువ 100 కోట్లకు పైగా చేస్తుంది అని వారు అన్నారు అదేవిదంగా కాసానగరం, వేమకుంట ప్రాంతాలలోని గయాల భూములను సైతం కాజేశారని వారు ఆరోపించారు. ఇందులో ప్రధానంగా కామకుంట గ్రామ పొలం సర్వేనెంబర్ 160, 170,171,202 లో రిటైర్డ్ రేంజర్ ఓబుల్ రెడ్డి తనకు 25 ఎకరాలు రిజిస్టర్ భూమి ఉండగా మరో 15 ఎకరాలు ప్రభుత్వ భూమిని ఆక్రమించి కంచి వేశాడని, 218లో 20 ఎకరాలు రాజశేఖర్ రెడ్డి, 202లో 12 ఎకరాలు తిరుపతిరెడ్డి లక్ష్మయ్య, 95, 96 లో గోపవరం చెందిన గంగిరెడ్డి, 12,13లో బోర్ రామ సుబ్బారెడ్డి 15 ఎకరాలు 17లో యోగానంద రెడ్డి మరియు మున్నెల్లి గ్రామ పొలం సర్వేనెంబర్ 1641లో 18 ఎకరాల ప్రభుత్వ భూములను బినామీ పేర్లతో అక్రమ్ ఆన్లైన్లో చేపించుకొని కొంతమంది అమ్ముకొని కోట్లాది రూపాయలు సొమ్ము చేస్తున్న మాట వాస్తవం కాదా అని ఆయన ఘాటుగా ప్రశ్నించారు. రెవెన్యూ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే సుమారు 20 ఎకరాల పైబడి ఏటి పోరంబోకు భూమిని రైస్ మిల్ యజమాని బసిరెడ్డి దుగ్గిరెడ్డి అనే వ్యక్తి ఆక్రమణ చేసి పట్టపగలే చదును చేస్తుంటే రెవిన్యూ అధికారులు కళ్ళు మూసుకున్నారా? లేక కబ్జాదారులు అందించిన ముడుపుల మత్తులో మునిగి తేలుతున్నారా? సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ అక్రమాల పరంపరంతా గతంలో ఇన్చార్జి తహసీల్దారుగా పనిచేసిన కిషోర్ కుమార్ రెడ్డి హయాంలో జరిగిందని తక్షణమే ఈ ఆక్రమాలపై ఉన్నత స్థాయి విచారణ చేయించి, దప్పిలమ్మ దగ్గర నుండి ఐత్రం పేట వరకు ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న భూములు రీసర్వే చేసి ప్రభుత్వ భూములను స్వాధీనం చేస్తూ కబ్జాదారులపై, వారికి సహకరించిన రెవిన్యూ సిబ్బందిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి నిజమైన అర్హులైన పేదలకు ఆ భూములు పంచాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఉన్నతాధికారులు స్పందించి ఆక్రమణలపై ఉన్నత స్థాయి విచారణ చేపట్టి పేదలకు ఆ భూములు అందేలా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున అర్హులతో కూడిన ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని ఆయన హెచ్చరించారు.

**స్పందించిన చంద్రమోహన్**ఆధారాలతో కూడిన అక్రమాదారుల పేర్లు సర్వే నెంబర్ లు ( 15 డిమాండ్ లతో కూడిన వినతి పత్రానికి స్పందించి =ఙూ గారి కార్యాలయంలో వున్న బి, కోడూరు,

తహసీల్దార్ రమణమ్మ గారిని పిలిపించి సోమవారం లోపు. సర్వే నెంబర్ ల వారీగా సర్వే చేసి తనకు రిపోర్టు సబ్మిడ్ చెయ్యాలని ఆదేశాలు జారీ చేశారు .. ఎక్కడైనా ఆక్రమిత భూములల్లో జేసీబీ లు ట్రాక్టర్ లు టిప్పర్లు ఉంటే వాటిని సీజ్ చెయ్యాలని ఆదేశాలిచ్చారు ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జకరయ్య,అనిల్ ఏరియా కమిటీ సభ్యులు ఎమ్ , విజయరావు జయపాల్, గంట, మహబూబ్ బాషా, చంద్రపాల్ ఆర్ వై ఏ నాయకులు ఈశ్వర్. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 24 నుంచి పాలిసెట్ కౌన్సెలింగ్






**బనగానపల్లె జూన్ 23నందిపత్రిక** ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్యాశాఖ ఏపీ పాలీసెట్ –2026 ప్రవేశాల కౌన్సెలింగ్ ప్రక్రియ జూన్ 24 నుండి ప్రారంభం అవుతుందని కళాశాల ప్రిన్సిపాల్ జీవి కొండారెడ్డి తెలిపారు. ఈ ప్రక్రియలో ఏ పి పాలిసెట్ కీలక మార్పులు చేపట్టిందని ఈ ఏడాది నుంచి సర్టిఫికెట్ ధ్రువీకరణను పూర్తిగా ఆన్లైన్ విధానంలో నిర్వహించనున్నట్లు బనగానపల్లె పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జీవి రమణారెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బనగానపల్లె లోని వాసవి పాలిటెక్నిక్ కళాశాల ఆంధ్రప్రదేశ్లోని ప్రముఖ సాంకేతిక విద్యాసంస్థల్లో ఒకటిగా కొనసాగుతోందని,అధికారిక వివరాలు తెలిపారు.విద్యార్థుల సౌలభ్యం,పారదర్శకత,సమయ పొదుపును దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.అభ్యర్థులు తమ సర్టిఫికేట్లను ఆన్లైన్లో అప్లోడ్ చేయడం ద్వారా ధ్రువీకరణ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చుని,కౌన్సెలింగ్ షెడ్యూల్ ప్రకారం జూన్ 24 నుంచి 30 వరకు ఆన్లైన్ రిజిస్ట్రేషన్,ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు,సర్టిఫికేట్ల వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగనుంది.జూన్ 25 నుంచి జూలై 1 వరకు ఆన్లైన్ సర్టిఫికెట్ ధ్రువీకరణ నిర్వహించనున్నారు.జూన్ 29 నుంచి జూలై 3 వరకు వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం ఉండగా,జూలై 4న ఆప్షన్లలో మార్పులు చేసుకునే అవకాశం కల్పించారు.జూలై 6 సాయంత్రం 6 గంటల తర్వాత సీట్ల కేటాయింపు ఫలితాలను ప్రకటించనున్నారు.జూలై 7 నుంచి 10 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ తో పాటు సంబంధిత కళాశాలల్లో రిపోర్టింగ్ పూర్తి చేయాల్సి ఉంటుంది.కౌన్సెలింగ్ కు సంబంధించిన తాజా సమాచారం,మార్గదర్శకాలను పాలిసెట్ అధికారిక వెబ్సైట్ పాలిసెట్ ఏపీ.జీవోవీ.ఇన్ ఎప్పటికప్పుడు పరిశీలించాలని వాసవి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జీవి రమణారెడ్డి కోరారు.అలాగే రాష్ట్ర,రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సహకారతో గత సంవత్సరం నుంచి పాలీసెట్ కౌన్సిలింగ్ ఏర్పాటు చేయడం ఎంతో హర్షించదగ్గ విషయమని అలాగే దివంగత మాజీ గవర్నర్ పెండేకంటి వెంకట సుబ్బయ్య స్థాపించిన ఈ సంస్థ పేద బడుగు బలహీన వర్గాల వారికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.మరిన్ని వివరాలకు ఈ క్రింది నెంబర్ లను సంప్రదించాలని కోరారు. 9912342056,9494739396, 9885398317,9440253715.

# తప్పులు లేకుండా ఆన్లైన్ నమోదు చేయండి

### - తహసిల్దార్ ఉమారాణి



**కొత్తపల్లి – నంది పత్రిక :** ఓటరు జాబితా సవరణ నందు ఎటువంటి తప్పులు లేకుండా ఆన్లైన నందు నమోదు చేయాలని తహసీల్దార్ ఉమారాణి సూచించారు. మంగళవారం ఆమె కొత్తపల్లి సచివాలంయలో ఓటరు జాబిత ఆన్లైన్ వెరిఫికేషన్ ప్రక్రియను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటర్లు ఇచ్చిన ధరఖాస్తు ఫారమ్లో ఎటువంటి తప్పులు లేకుండా చూడాలన్నారు. కులం, పేర్లు, ఇంటిపేర్లు, కొత్తవాటిలో అన్ని సరిగా ఉన్నాయాలేదాఅని ఒకటి రెండుసార్లు సరిచూసుకొని అన్ని సరిగా ఉన్నాయి అన్నప్పుడు మాత్రమే ఆన్లైన్లోనందు నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా గ్రామాలలో. బిఎల్ఎలు ప్రతి ఓటరుకు ధరఖాస్తు ఫారమ్ ఇచ్చి సరిచూసుకొని తప్పులుఉంటే సరిచేసుకోవాలిని అవగాహన కల్పించాలని సూచించారు.

# జలధార - జలహారతి పనులు నాణ్యతతో పూర్తి చేయాలి



## పొలాల మధ్య“4 కి.మీ ఆటో ప్రయాణం చేసి పనుల తనిఖీ“

### తంగడంచ చెరువులో ఫీడర్ ఛానల్ పనులను క్షుణ్ణంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

**జూపాడుబంగ్లా/నంద్యాల బ్యూరో, జూన్ 23 :–** జిల్లాలో జలధార–జలహారతి కార్యక్రమం కింద చేపడుతున్న నీటి సంరక్షణ, చెరువుల పునరుద్ధరణ, సాగునీటి వనరుల అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జూపాడుబంగ్లా మండలంలోని తంగడంచ గ్రామంలో జలధార – జలహారతి పథకం కింద చేపట్టిన ఫీడర్ ఛానల్ పునరుద్ధరణ పనులు, చెరువుకు నీరు చేరే సరఫరా కాలువలు (సప్లై ఛానల్స్) మరియు మైనర్ ఇరిగేషన్ ట్యాంకు అభివృద్ధి పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనులు జరుగుతున్న ప్రాంతానికి వాహన మార్గం అందుబాటులో లేకపోవడంతో అధికారులు, సిబ్బందితో కలిసి ఆటోలో ప్రయాణించి, పొలాల మధ్యలో ఉన్న రహదారి ద్వారా దాదాపు 4 కిలోమీటర్ల మేర లోపలికి వెళ్లి పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెరువుకు నీటిని అందిస్తున్న రెండు ఫీడర్ ఛానళ్ల అనుసంధానం, వాటి ద్వారా నీటి ప్రవాహం జరుగుతున్న తీరు, సాగునీటి అవసరాలకు అవి అందిస్తున్న ఉపయోగంపై అధికారులతో చర్చించారు. ఫీడర్ ఛానల్ నిర్మాణ నాణ్యత, భౌగోళిక పరిస్థితులు, నీటి ప్రవాహానికి అనుకూలంగా చేపడుతున్న చర్యలు, పనుల పురోగతిపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పథకం కింద రెండు ఫీడర్ ఛానల్స్ అభివృద్ధి పనులకు రూ.6.73 లక్షల అంచనా వ్యయంతో పనులు చేపట్టినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. తనిఖీ సందర్భంగా చెరువు పరిధిలో కొంత భాగం ఆక్రమణలకు గురైనట్లు గుర్తించిన కలెక్టర్, వాటిని తొలగిస్తే చెరువు నీటి నిల్వ సామర్థ్యం దాదాపు 20 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీంతో అదనంగా సుమారు 0.05 ఎంసీఎఫ్టీ నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. చెరువుల అసలు విస్తీర్ణాన్ని పరిరక్షించడం ద్వారా భూగర్భ జలాల పెరుగుదలతో పాటు రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనాలు కలుగుతాయని అన్నారు. జలధార – జలహారతి కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరుల పరిరక్షణ, భూగర్భ జలాల పెంపు, వ్యవసాయాభివృద్ధికి కీలకంగా నిలుస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయడంతో పాటు ప్రతి దశలో సాంకేతిక ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరే విధంగా పనులు అమలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో ట్యాంకుల పునరుద్ధరణతో పాటు జిమ్, వాకింగ్ ట్రాక్‌ల అభివృద్ధి పనుల కోసం రూ.60 లక్షలు మంజూరైన విషయాన్ని ప్రస్తావిస్తూ, అభివృద్ధి పనులను సమర్థవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం డ్వామా సిబ్బంది, మైనర్ ఇరిగేషన్ మరియు ఇతర శాఖల అధికారులతో కలిసి మొత్తం పనులను సమగ్రంగా పరిశీలించిన కలెక్టర్, పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేస్తూ మరింత వేగవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీలో డ్వామా పీడీ సూర్యనారాయణ, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పొంచి ఉన్న ప్రమాదం.

### కొండమాయ పల్లి గ్రామ సమీపంలో ఆర్ అండ్ బి రోడ్డుపై పడ్డ గుంత.

**రుద్రవరం ప్రతినిధి 23 (నంది పత్రిక):** మండలంలోని రుద్రవరం కొండ మాయపల్లి గ్రామాల మధ్య ఉన్న పెట్రోల్ బంకు సమీపంలో ఆర్ అండ్ బి రోడ్డుపై గుంత ఏర్పడడంతో ప్రమాదం పొంచి ఉంది. గతంలో చిన్నకంబలూరు మెట్ట సమీపంలోని కాశిరెడ్డి నాయన ఆశ్రమం దగ్గర ఇలాంటి గుంతే ఏర్పడడంతో మోటర్ సైకిల్ పై వెళుతున్న భార్యాభర్తలు గుంత దగ్గర మోటార్ సైకిల్ అదుపుతప్పి కింద పడడంతో మహిళ అక్కడక్కడే మృతి చెందింది. ఈ ప్రధాన రహదారి రుద్రవరం నుంచి సిరివెళ్ల మీదుగా నంద్యాలకు అలాగే మహాదేవపురం గ్రామాలకు వాహనాలు నిత్యం వెళుతూ ఉంటాయి. అలాగే మహానంది, అహోబిలం క్షేత్రాలకు కూడా ఈ రోడ్డు వెంటనే వెళ్తూ ఉంటారు. అందువల్ల వాహనదారులు ప్రమాదాలకు గురికాకముందే ఆర్ అండ్ బి అధికారులు స్పందించి గుంత పడిన చోట మరమ్మత్తులు చేయించాలని ప్రయాణికులు కోరుతున్నారు.



# పచ్చదనాన్ని పెంపొందించేలా అల్ట్రా హై డెన్సిటీ ప్లాంటేషన్ చేపట్టాలి

## పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యార్థుల్లో ప్రకృతి పట్ల అవగాహన పెంపొందించాలి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**జూపాడుబంగ్లా/నంద్యాల బ్యూరో, జూన్ 23:–** జిల్లాలో చేపడుతున్న హరితాభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేసి, విద్యాసంస్థల ఆవరణలను పచ్చదనంతో నింపాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం జూపాడుబంగ్లా మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ) మరియు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా విద్యాసంస్థల ప్రాంగణాల్లో చేపట్టిన అల్ట్రా హై డెన్సిటీ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని పరిశీలించి, మొక్కల పెంపకం, సంరక్షణ, నీటి వసతి, వాటి పెరుగుదల స్థితి తదితర అంశాలపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల విద్యాసంస్థలో అల్ట్రా హై డెన్సిటీ ప్లాంటేషన్ కింద జరుగుతున్న ఉద్యానవన అభివృద్ధి పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నాటిన మొక్కల నిర్వహణ, ప్రాంగణ సుందరీకరణ, పచ్చదనం విస్తరణకు చేపడుతున్న చర్యలను పరిశీలించి, పనులను నాణ్యతతో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పాఠశాలల ఆవరణల్లో విస్తృతంగా మొక్కలు నాటడం ద్వారా విద్యార్థులకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణం అందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు అందించవచ్చని కలెక్టర్ తెలిపారు. అల్ట్రా హై డెన్సిటీ ప్లాంటేషన్ విధానంలో తక్కువ విస్తీర్ణంలో అధిక సంఖ్యలో మొక్కలను పెంచే అవకాశం ఉండటంతో పచ్చదనం వేగంగా విస్తరిస్తుందని పేర్కొన్నారు. నాటిన ప్రతి మొక్క జీవించి ఎదిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, మొక్కల సంరక్షణ బాధ్యతను పాఠశాల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు భాగస్వామ్యంగా తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు విద్యతో పాటు పర్యావరణ పరిరక్షణలోనూ భాగస్వాములు కావాలని, ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను దత్తత తీసుకుని దాని సంరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పాఠశాలల్లో పర్యావరణహిత కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో ప్రకృతి పరిరక్షణపై బాధ్యతాయుతమైన దృక్పథం పెంపొందుతుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం గురుకుల విద్యాసంస్థలోని డైనింగ్ హాల్‌ను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలు, తాగునీటి సౌకర్యాలు, ఇతర మౌలిక వసతులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ మరియు సిబ్బందికి సూచించారు.




printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు బ్యాంకర్లు ప్రోత్సాహం అందించాలి

## పరిశ్రమల స్థాపనకు అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, జూన్ 23 :-** జిల్లాలో పారిశ్రామికాభివృద్ధికి మరింత ఊతమిచ్చే దిశగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లతో సహా చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు బ్యాంకులు సానుకూలంగా వ్యవహరించి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవసరమైన ఆర్థిక సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశాన్ని కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. జిల్లాలో పరిశ్రమల స్థాపన, సింగిల్ డెస్క్ విధానం అమలు, వివిధ రాయితీల మంజూరు, పరిశ్రమలకు సంబంధించిన సమస్యలు, కొత్త పారిశ్రామిక అవకాశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పరిశ్రమల స్థాపన లక్ష్యాల సాధనలో ఉన్న లోపాలను గుర్తించేందుకు సమగ్రంగా పరిశీలన (గ్యాప్ అనాలిసిస్) చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గతంలో నిర్దేశించిన లక్ష్యాలు పూర్తిగా ఎందుకు సాధ్యం కాలేదో పరిశీలించి, ప్రజల్లో అవగాహన లేకపోవడమా లేదా బ్యాంకులు, ఆర్థిక సంస్థల సహకారం తక్కువగా ఉండటమా అనే కారణాలను గుర్తించి, వాటి పరిష్కారానికి తగిన కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రస్తుతం ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పలు ప్రాజెక్టులు సిద్ధంగా ఉన్నప్పటికీ, రుణాల మంజూరులో జాప్యం, సిబిల్ స్కోర్ వంటి అంశాలు అవరోధాలుగా మారుతున్నాయని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. లోన్ మంజూరు ప్రక్రియను వేగవంతం చేసి, సాధ్యమైనంత వరకు అర్హులైన పారిశ్రామికవేత్తలకు బ్యాంకులు ప్రోత్సాహకరంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. సింగిల్ డెస్క్ విధానం క్రింద జిల్లాలో వివిధ పరిశ్రమల స్థాపనకు అనుమతుల కోసం మొత్తం 27 దరఖాస్తులు అందగా, వాటిలో 20 దరఖాస్తులకు సంబంధిత శాఖల ద్వారా అనుమతులు మంజూరైనట్లు కలెక్టర్ తెలిపారు. మిగిలిన ఏడు దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని, వాటిపై నిర్ణీత గడువులోగా చర్యలు పూర్తి చేసి పారిశ్రామికవేత్తలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరిశ్రమల ప్రోత్సాహానికి ప్రభుత్వం అందిస్తున్న పెట్టుబడి రాయితీ, పావలా వడ్డీ, విద్యుత్ సబ్సిడీ, పన్ను రాయితీలు తదితర పథకాల కింద జిల్లాలోని ఉత్పాదక మరియు సేవారంగాలకు చెందిన 21 యూనిట్లకు రూ.5.88 కోట్లకు పైగా విలువైన రాయితీ ప్రయోజనాల మంజూరుకు కమిటీ ఆమోదం తెలిపింది. జిల్లాలో మరిన్ని పరిశ్రమలు స్థాపించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పారిశ్రామికవేత్తలకు అవసరమైన సహకారం అందించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ ఎస్. మహబూబ్ బాషా, నాబార్డు డీడీఎం కార్తికేయ, ఎల్డీఎం అయ్యప్పరెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ కిశోర్ రెడ్డి, ఉద్యాన శాఖ అధికారి నాగరాజు, ఎస్సీ, ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




# డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 125 వర్ధంతి ఘన నివాళులు :- వేల్పుల గోపాల్



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లా కోడుమూరు అసెంబ్లీ కోడుమూరు రూరల్ మండలం బాలాజీనగర్ బిజెపి కార్యలయం నందు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 125 వర్ధంతి సందర్భంగా బిజెపి నాయకులు ఘన నివాళులు అర్పించిన అనంతరం వేల్పుల గోపాల్ మాట్లాడుతూ భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, ప్రముఖ విద్యావేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు భారతదేశ సమైక్యత, జాతీయత కోసం డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చేసిన సేవలు చిరస్మరణీయం అని కొనియాడారు భారతదేశ సమగ్రత కోసం ఆయన చేసిన త్యాగలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జూలై 6.1901 జూన్ 23.1953 భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు, ప్రముఖ విద్యావేత్త, మరియు భారత తొలి పారిశ్రామిక, సరఫర శాఖ మంత్రి జమ్మూ కాశ్మీర్ భారతదేశంలో పూర్తిగా విలీనం కావాలని, భారత దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు ఉండవు అని అనే సిద్ధాంతంతో తీవ్రమైన పోరాటం చేశారని గుర్తుచేశారు. భారత దేశ ఐక్యత, అఖండ భారత్ కోసం ఆయన చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకుని భారత దేశాభివృద్ధి, జాతీయ సమైక్యత కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో బెస్త ఈరన్న రమేష్ కుమార్ ఇస్మాయిల్ జీ.సాయి మహేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జొన్నగిరి పర్యటన ఏర్పాట్లను విస్తృతంగా పరిశీలించిన కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ





**కర్నూల్ సిటీ నంది పత్రిక** జోనల్-5 కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే కె ఈ శ్యామ్ బాబు, పత్తికొండ పరిశీలకులు పోలన్న , మరియు అధికారులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 24న జొన్నగిరిలో నిర్వహించనున్న పర్యటన, బహిరంగ సభను ఘనవిజయవంతం చేసేందుకు కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ విస్తృతంగా ఏర్పాట్లను పరిశీలించారు. సభా ప్రాంగణం, హెలిప్యాడ్ ప్రాంతం, వేదిక నిర్మాణం, ప్రజల రాకపోకలకు సంబంధించిన ఏర్పాట్లు, పార్కింగ్ స్థలాలు, తాగునీరు, వైద్య సదుపాయాలు, భద్రతా చర్యలు, కార్యకర్తల సమన్వయం తదితర అంశాలను ఆమె క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు, పార్టీ నాయకులకు పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జొన్నగిరిలో భారీ సంఖ్యలో ప్రజలు, పార్టీ శ్రేణులు తరలిరానున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని ఆమె సూచించారు. సభా ప్రాంగణంలో క్రమశిక్షణతో వ్యవహరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి కార్యకర్త తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని, జొన్నగిరి పర్యటన రాయలసీమ ప్రాంత పారిశ్రామిక అభివృద్ధికి మరింత ఊతమిస్తుందని అన్నారు. జియో గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టు రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి పర్యటనను చారిత్రాత్మక విజయంగా నిలిపేందుకు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు. రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, పారిశ్రామిక పురోగతికి జొన్నగిరి పర్యటన ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొని ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. రేపు జరగనున్న ముఖ్యమంత్రి పర్యటన, బహిరంగ సభను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.

# జల ధార --జల హారతి పనులు నాణ్యతతో చేయాలి... కలెక్టర్ రాజకుమారి.

### పనుల పరిశీలనకు పాలాల మధ్య ఆటోలో ప్రయాణించిన కలెక్టర్.

### తంగేడుంచ చెరువు ఫీడర్ పనులను పరిశీలించిన కలెక్టర్.

### పాఠశాలల ఆవరణలో పచ్చదనాన్ని పెంపొందించాలి.



**జూపాడుబంగ్లా జూన్: 23: (నంది పత్రిక)** నంద్యాల జిల్లాలో ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జల ధార – జల హారతి పనులను నాణ్యతతో చేపట్టి, గడువులోగా పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను నంద్యాల జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఆకస్మికంగా మండలంలోని తంగేడు అంత చెరువులో జరుగుతున్న జల దారా – జల హారతి పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తంగడంచ చెరువు ఫీడర్ ఛానల్ పనులను పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ నాలుగు కిలోమీటర్లు ఆటోలో ప్రయాణించి అధికారులను విస్మయానికి గురి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో జలధార జల హారతి కార్యక్రమం కింద చేపడుతున్న నీటి సంరక్షణ చెరువుల పునరుద్ధరణ సాగునీటి వనరుల అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జూపాడు బంగ్లా మండలంలోని తంగడంచ చెరువు లో జరుగుతున్న (సప్లై ఛానల్ )చెరువుకు నీరు చేరే సరఫరా కాలువలను, మైనర్ ఇరిగేషన్ ట్యాంక్ అభివృద్ధి పనులను కలెక్టర్ రాజకుమారి గనియా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనులు జరుగుతున్న ప్రాంతానికి వాహన మార్గం లేకపోవడంతో అధికారులు సిబ్బందితో కలిసి ఆటోలో నాలుగు కిలోమీటర్లు పొలాల్లో ప్రయాణించి పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెరువుకు నీటిని అందిస్తున్న రెండు ఫీడర్ ఛానల్ అనుసంధానం వాటి ద్వారా నీటి ప్రవాహం జరుగుతున్న తీరును సాగునీటి అవసరాలకు అందిస్తున్న ఉపయోగంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఫీడర్ ఛానల్ పనులను చేపట్టేందుకు ఉపాధి హామీ పథకం నుండి 6.73 లక్షల అంచనా వ్యయంతో పనులు చేపట్టినట్లు అధికారులు కలెక్టర్కు వివరించారు. చెరువు పరిధిలో కొంత భాగం ఆక్రమణకు గురైనట్లు గుర్తించిన కలెక్టర్ వాటిని తొలగిస్తే చెరువు నీటి నిలువ సామర్థ్యం దాదాపు 20 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీంతో అదనంగా సుమారు 0. 05 ఎం సి ఎఫ్ టి నీటిని నిలువ చేసుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాల, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలను తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణలో మొక్కలను నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని తెలిపారు. విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రకృతి పట్ల అవగాహన పెంపొందించాలని ఆమె తెలిపారు. అనంతరం హాస్టల్ నందు డైనింగ్ హాల్, విద్యార్థులకు హాస్టల్లో పెడుతున్నటువంటి భోజనాలను మెనూ ప్రకారం వడ్డిస్తున్నారా అని ఆరతిశారు. జిల్లా కలెక్టర్ తో పాటు ఈ తనిఖీల్లో డ్వామా పిడి సూర్యనారాయణ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# మోడల్ ప్రైమరీ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## నాణ్యత ప్రమాణాలతో పనులు పూర్తి చేసి విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలి

## జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

**నంద్యాల బ్యూరో, జూన్ 23 :-** జిల్లాలోని మోడల్ ప్రైమరీ పాఠశాలల్లో చేపడుతున్న మౌలిక వసతుల అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత శాఖల ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో "మన బడి – మన భవిష్యత్తు" ఫేజ్-2 కింద చేపట్టిన పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను ఆధునిక వసతులతో తీర్చిదిద్దడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన అభ్యాస వాతావరణాన్ని అందించడమే కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న మోడల్ ప్రైమరీ పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలోని పాఠశాలల్లో మేజర్, మైనర్ మరమ్మతులు, వరండాలను తరగతి గదులుగా మార్పు, విద్యుదీకరణ పనులు, తాగునీటి సౌకర్యంతో కూడిన మరుగుదొడ్ల నిర్మాణం తదితర నాలుగు ప్రధాన అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే మరో పది రకాల మౌలిక వసతుల అభివృద్ధి పనులకు సంబంధించి అంచనాలను సిద్ధం చేసి అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. మన బడి – మన భవిష్యత్తు' కార్యక్రమం అమలులో సమగ్ర శిక్షతో పాటు ఏపీడబ్ల్యూఐడీసీ, పంచాయతీరాజ్, గిరిజన సంక్షేమ, మున్సిపల్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని 29 మండలాల్లో కొనసాగుతున్న పెండింగ్ పనులను శాఖల వారీగా బాధ్యతలు కేటాయించి పూర్తి చేయాలని ఆదేశించారు. ఫేజ్-2 పరిధిలో ఉన్న పాఠశాలల్లో కొనసాగుతున్న నిర్మాణ పనులను వేగవంతం చేయడంతో పాటు అవసరమైన అదనపు తరగతి గదులు, ఇతర మౌలిక వసతుల కోసం అంచనాలు సిద్ధం చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో అందుబాటులో ఉన్న నిధులను సద్వినియోగం చేసుకొని పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండరాదని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ నాగరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ శ్రీనివాసులు, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



# రెండు చుక్కలతో అంగవైకల్యాన్ని నివారించండి

## తొట్టిగారిపల్లె వైద్యాధికారి రాజేష్ కుమార్.

**బద్వేల్, జూన్ 23 (నంది పత్రిక )0** నుండి 5 సంవత్సరాలు గల పిల్లలకు పల్స్ పోలియో రెండు చుక్కలను వేసి, అంగవైకల్యాన్ని నివారించాలని, తొట్టిగారి పల్లె వైద్యాధికారి రాజేష్ కుమార్ అన్నారు. బద్వేల్ మండలం తొట్టిగారి పల్లెలో, కోటవీధి, సురేంద్ర నగర్, యూపీహెచ్సీల అంగన్వాడి, ఏఎన్ఎమ్స్, ఆశాలు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ పాల్గొన్నారు. ఈనెల 28వ తేదీ 30వ తారీఖు వరకు జరుగు కార్యక్రమం లో భాగంగా ఈరోజు తోట్టి గారి పల్లె రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో పల్స్ పోలియో వాలంటీర్ల ట్రైనింగ్ జరగడమైనది ఈ కార్యక్రమంలో డాక్టర్ జి రాజేష్ కుమార్ మాట్లాడుతూ మొదటి రోజు బూతులలో, రెండు ,మూడు రోజులలో ఇంటింటి సర్వే చేసి, ఇంకా మిగిలి ఉన్న పిల్లలకు చుక్కలను వేయించాలన్నారు. ఏడు రూట్లలో 70 బూతులను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అప్పుడే పుట్టిన బిడ్డనుండే ఐదు సంవత్సరాల పిల్లలందరికీ గతంలో పోలియో చుక్కలు వేపించినప్పటికీ తప్పక పల్స్ పోలియో చుక్కలను వేయించాలన్నారు. ప్రతి పిల్లవాడు సంపూర్ణ ఆరోగ్యం కలిగి ఉండాలన్నారు. రాబోయే రోజులలో పోలియో లేని ప్రాంతంగా చేసేందుకు, ప్రతి ఒక్కరూ అంకిత భావంతో కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు శ్రీనివాసులు, శశివర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ ,ప్రత్యూష ,డిప్యూటీ హెల్త్ డికేటర్ అధికారి వెంగయ్య, డిపిఎంవో శంభు ప్రసాద్, ఐ సి డి ఎస్ సి.డి.పి.ఒ శ్రీదేవి, సిహెచ్ఓ చంద్రావతి, విద్యాశాఖ నుండి కంచిరెడ్డి, హెల్త్ సూపర్వైజర్ సులోచన, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సుబ్బలక్ష్మి, సువర్ణ ,మానసిక సోషల్ వర్కర్ భాస్కర్, హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, సిహెచ్ ఓలు, అంగన్వాడి వర్కర్లు, ఏఎన్ఎంలు ,ఆశాలు పాల్గొన్నారు.



# ఫ్లైఓవర్‌పై భార్య బర్త్‌డే హంగామా.. బిజినెస్ మేన్ అరెస్ట్

గౌహతికి చెందిన ఓ ప్రముఖ వ్యాపారవేత్త, నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్‌పై తన భార్య పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించి చిక్కుల్లో పడ్డాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, ప్రజల నుంచి వ్యక్తమైన తీవ్ర వ్యతిరేకత నడుమ పోలీసులు మంగళవారం ఆయనను అదుపులోకి తీసుకున్నారు.

# నగర అభివృద్ధి, సుందరీకరణపై దృష్టి సారించాలి..!

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి బద్వేలు మున్సిపాలిటీలో స్మార్ట్ జల పంపిణీ వ్యవస్థకు రూపకల్పన



**కడప బ్యూరో చీఫ్, జూన్ 23 నంది పత్రిక** కడప నగరంలో అధునాతన సాంకేతికతతో నాణ్యమైన నీటి సరఫరా వ్యవస్థతో పాటు.. పచ్చదనం, పరిశుభ్రతను మరింత మెరుగు పరచాల్సిన అవసరం ఉందని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం రాత్రి కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో.. మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల పునరుద్ధరణ, బ్యూటిఫికేషన్ లతో పాటు బద్వేలు మున్సిపాలిటీలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన "స్మార్ట్ జల పంపిణీ వ్యవస్థ"ను అమలు చేసేందుకు చేపట్టిన ప్రణాళికలపై.. కడప నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎస్. భావన తోపాటు జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నీటి వనరుల సమర్థ వినియోగం, నీటి నష్టాల నివారణ, ప్రజలకు నాణ్యమైన తాగునీటి సరఫరా కోసం ఆధునిక సాంకేతికతను వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. బద్వేలు మున్సిపాలిటీలో ప్రతిపాదించిన విధానాన్ని పరిశీలించి కడప నగరంతో పాటు.. ఇతర మున్సిపాలిటీల్లోనూ అమలు చేసే అవకాశాలను అధ్యయనం చేయాలని సూచించారు. ఆయా పట్టణాల్లో నీటి సరఫరా వ్యవస్థ, మౌలిక వసతులు, సాంకేతిక అవసరాలపై నివేదిక సిద్ధం చేయాలని కమిషనర్లను ఆదేశించారు. బద్వేలు మున్సిపాలిటీలో నీటి సరఫరా వ్యవస్థను పూర్తిగా సాంకేతిక ఆధారితంగా మార్చే లక్ష్యంతో ఈ ప్రణాళిక రూపొందించబడిందని ప్రతినిధులు తెలిపారు. జలాశయాలు, జాక్‌వెల్‌లు, పంపు కేంద్రాలు, జల శుద్ధి కేంద్రాలు, నిల్వ ట్యాంకులు, పంపిణీ పైపులైన్ల వద్ద ప్రత్యేక పర్యవేక్షణ పరికరాలను ఏర్పాటు చేసి నీటి మట్టాలు, ప్రవాహం, పీడనం, నీటి నాణ్యతను నిరంతరం పరిశీలించే విధంగా వ్యవస్థ పనిచేస్తుందని వివరించారు. నీటి లీకేజీలు, పైపు పగుళ్లు, ట్యాంకుల పొంగిపొర్లడం, పంపుల లోపాలు వంటి సమస్యలను వెంటనే గుర్తించి సంబంధిత అధికారులకు హెచ్చరికలు పంపే సదుపాయం ఉంటుందని తెలిపారు. దీంతో నీటి నష్టాన్ని గణనీయంగా తగ్గించడంతో పాటు నిర్వహణ వ్యయాలను కూడా నియంత్రించవచ్చని చెప్పారు. అలాగే జల శుద్ధి కేంద్రాల నుంచి ప్రజలకు చేరే వరకు నీటి నాణ్యతను నిరంతరం పర్యవేక్షించే వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. నీటిలో క్లోరిన్ స్థాయిలు, ఆమ్ల-క్షార సమతుల్యత, మసకదనం తదితర ప్రమాణాలను ఎప్పటికప్పుడు పరిశీలించడం ద్వారా సురక్షితమైన తాగునీటిని అందించవచ్చని పేర్కొన్నారు. ప్రస్తుతం పట్టణ నీటి సరఫరా వ్యవస్థలో నీటి లీకేజీలు, నీటి నాణ్యత పర్యవేక్షణలో లోపాలు, అధిక విద్యుత్ వినియోగం, పరికరాల లోపాలను ఆలస్యంగా గుర్తించడం, మానవ ఆధారిత నిర్వహణ వంటి సమస్యలు ఉన్నాయని వివరించారు. వీటికి పరిష్కారంగా అంతర్జాల అనుసంధాన పరికరాల ఆధారిత సమగ్ర పర్యవేక్షణ వ్యవస్థను ప్రతిపాదించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. కడప నగరంలో స్మార్ట్ జల పంపిణీ వ్యవస్థను అమలు చేసే అవకాశాలను పరిశీలించి, ఆయా పట్టణాల్లో ఉన్న అనుకూల పరిస్థితులపై సమగ్ర అధ్యయనం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే కడప నగరంలో మౌలిక సదుపాయాల పునరుద్ధరణ, రోడ్లు, ప్లాంటేషన్, సుందరీకరణ, పచ్చదనం - పరిశుభ్రత మెరుగుపై దృష్టి సారించాలని కార్పొరేషన్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే.. ఈ సందర్భంగా ఫర్విడ్ స్మార్ట్ సంస్థ ప్రతినిధులు ప్రతిపాదిత వ్యవస్థకు సంబంధించిన సాంకేతిక అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రత్యక్ష పర్యవేక్షణ కేంద్రం ద్వారా అన్ని జల వనరులు, పంపిణీ వ్యవస్థల పనితీరును ఒకే వేదికపై పరిశీలించే అవకాశం కలుగుతుందని, సమస్యలు తలెత్తిన వెంటనే స్పందించే విధంగా హెచ్చరిక వ్యవస్థ పనిచేస్తుందని సంస్థ ప్రతినిధులు వివరించారు. ఈ సమావేశంలో కడప, బద్వేలు రెవెన్యూ డివిజనల్ అధికారులు మురళి, చంద్రమోహన్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ. ఏడుకొండలు, కెఎంసి ఎస్.ఈ. చెన్నకేశవరెడ్డి, అదనపు కమిషనర్ రాకేష్ చంద్రం,బద్వేలు మున్సిపల్ కమిషనర్ కృష్ణా, డీఈ సుమంత్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పరిపాలన చేతకాక రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన జగన్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పారు: కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు



**కర్నూల్ సిటీ నంది పత్రిక** పరిపాలనలో పూర్తిగా విఫలమై రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో వెనక్కి నెట్టిన వైఎస్ జగన్ రెడ్డికి గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు 11 సీట్లు మాత్రమే ఇచ్చి బుద్ధి చెప్పారని, అయినప్పటికీ ఆయన వైఖరిలో ఎలాంటి మార్పు రాలేదని కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం పత్రికల వారితో మాట్లాడుతూ, జగన్ రెడ్డి అధికారంలో ఉన్న సమయంలో రాష్ట్రానికి రావాల్సిన పరిశ్రమలు రాకుండా పోయాయని, ఉన్న పరిశ్రమలు కూడా వెళ్ళిపోయాయని ఆరోపించారు. పెట్టుబడిదారులు ఆంధ్రప్రదేశ్ వైపు చూడటానికే భయపడే వాతావరణాన్ని గత ప్రభుత్వం సృష్టించిందని అన్నారు. జగన్ రెడ్డి పాలనలో జరిగిన అరాచకాలు, ప్రజా వ్యతిరేక విధానాలకు విసిగిపోయిన ప్రజలు ఏకమై కూటమి ప్రభుత్వానికి అఖండ విజయాన్ని అందించారని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని తిరిగి ముఖ్యమంత్రి చేశారని తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసుకురావడానికి కృషి చేస్తున్నారని చెప్పారు. మంత్రి నారా లోకేష్ కూడా దేశ, విదేశాల్లో పర్యటిస్తూ నూతన పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంపై రాష్ట్ర ప్రజలు పెట్టుకున్న నమ్మకం నెరవేరుతోందని అన్నారు. రాయలసీమకు చెందిన వ్యక్తిగా ఉన్నప్పటికీ జగన్ రెడ్డి రాయలసీమ అభివృద్ధికి చేసిందేమీ లేదని విమర్శించారు. రాయలసీమకు జగన్ రెడ్డి తీరని అన్యాయం చేశారని అన్నారు. కర్నూలులో డ్రోన్ సిటీ, ఓర్వకల్లు వద్ద ఇండస్ట్రియల్ హబ్ వంటి ప్రాజెక్టులతో ఈ ప్రాంత అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. చంద్రబాబు నాయుడు పాలనలో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, రాష్ట్ర ప్రజలు ప్రభుత్వానికి అండగా నిలవాలని చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు కోరారు.

## లక్షల్లో జీతాలు తీసుకుంటూ నిద్రావస్థలో ఆర్అండ్‌బి అధికారులు!



**పోరుమామిళ్ల, జూన్ 23 (నంది పత్రిక):** పోరుమామిళ్ల కొమరోలు ప్రధాన రహదారిపై, శాంతివనం ఆశ్రమం సమీపంలో రోడ్డు ఇరువైపులా భారీగా పెరిగిన కంపచెట్లు వాహనదారులకు ప్రాణహానిగా మారాయి. కడప విజయవాడ ప్రధాన రహదారిగా ఉపయోగించే ఈ మార్గంలో రోజూ వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ, రహదారి పక్కన పెరిగిన చెట్లను తొలగించడంలో ఆర్అండ్‌బి అధికారులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ప్రమాదకర పరిస్థితుల వల్ల గతంలో ఇదే ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో, చిత్త శౌరిరెడ్డి మెమోరియల్ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థిని కోసం వచ్చిన ఓ తండ్రి దుర్మరణం పాలైన ఘటన స్థానికులను కలచివేసింది. అయినప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటికీ స్పందించకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ప్రజల ప్రాణాల కంటే అధికారులకు జీతాలే ముఖ్యమా? ప్రమాదాలు జరిగాక మాత్రమే మేల్కొంటారా? అంటూ వాహనదారులు, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి రహదారి పక్కనున్న కంపచెట్లను తొలగించి, వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## చుంచులూరులో ఘనంగా ప్రారంభమైన పీర్ల పండుగ ఉత్సవాలు



**మర్రిపాడు జూన్ 23నంది పత్రిక :** మర్రిపాడు మండలంలోని చుంచులూరు గ్రామంలో పీర్ల పండుగ ఉత్సవాలు భక్తి శ్రద్ధల మధ్య అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. పీర్ల ఊరేగింపు కార్యక్రమంలో గ్రామంలోని ముస్లిం లతో పాటు హిందువులు కూడా పెద్ద ఎత్తున పాల్గొని మత సామరస్యానికి ప్రతీకగా నిలిచారు. పండుగ ప్రారంభ వేడుకల్లో గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చిన్నా పెద్దా తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు కలిసి పండుగ ఏర్పాట్లలో భాగస్వాములు కావడం విశేషం. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొని, భక్తుల రాకపోకలతో సందడి నెలకొంది. పీర్ల పండుగ కేవలం ఒక మతపరమైన వేడుక మాత్రమే కాకుండా, సోదరభావం, ఐకమత్యం, పరస్పర గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. హిందూ, ముస్లిం సోదరులు కలిసి ఉత్సవాలను నిర్వహించడం ద్వారా "భిన్నత్వంలో ఏకత్వం" అనే భారతీయ సంస్కృతి ప్రతిబింబించిందని వారు తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో పలు సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. పండుగ రోజుల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట భద్రత

### బందోబస్తు ఏర్పాట్లను సమీక్షించి అధికారులకు దిశానిర్దేశం చేసిన... కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపీఎస్





**కర్నూలు సిటీ నందిపత్రిక** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జొన్నగిరి పర్యటన సందర్భంగా చేపట్టిన భద్రతా ఏర్పాట్లను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ మంగళవారం కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపీఎస్ కి వివరించారు. మంగళవారం పగిడిరాయి గ్రామ సమీపంలోని జొన్నగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని గోల్డ్ మైన్స్ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన హెలిప్యాడ్, సభా ప్రాంగణం, పార్కింగ్ ప్రాంతాలు, రూట్ బందోబస్తు, సెక్టార్‌ల వారీగా నియమించిన ఇన్‌ఛార్జ్ అధికారుల విధులు, భద్రతా చర్యల గురించి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ సమగ్రంగా కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపిఎస్ కి వివరించారు. ముఖ్యమంత్రి పర్యటన కోసం 1,200 మంది పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపీఎస్ సెక్టార్ ఇన్‌ఛార్జ్‌లు, పోలీసు అధికారులకు దిశానిర్దేశం చేశారు. బందోబస్తు విధుల్లో అప్రమత్తంగా వ్యవహరించాలని, సమన్వయంతో విధులు నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు, డీఎస్పీలు మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## బిజెపి బేతంచెర్ల ఆధ్వర్యంలో బలిదాం దివాస్ కార్యక్రమం..



**బేతంచెర్ల జూన్ 23( నందిపత్రిక )**భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వారి వర్ధంతి బలిదాన్ దివస్ పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించడం జరిగింది. భారతదేశానికి స్వాతంత్రం రావడానికి మునుపు, దేశ స్వాతంత్రం కోసం ఎంతో మంది బలిదానం కాబడ్డారు. కానీ దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశ సమగ్రత కోసం, దేశ ఐక్యత కోసం బలిదానమైన ఏకైక వ్యక్తి డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ. ఎలాగైతే ఒకే దేశానికి రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు, రెండు చట్టాలు ఉండడం జాతీయ ఐక్యతకు విరుద్ధమంటూ జమ్మూ కాశ్మీర్ కి స్వయం ప్రతిపత్తి కల్పిస్తూ, ఆర్టికల్ 370 అధికరణను నిరసిస్తూ. జమ్మూ కాశ్మీర్ లోకి అనుమతి లేకుండా ప్రవేశమై, దేశ సమగ్రత కోసం బలి దానమైన డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జీవితం నేటి రాజకీయ క్షేత్రంలో ప్రతి ఒక్కరికి ఆదర్శం. అలానే ఏ ఆశయం కోసం వారు బలిదానం అయ్యారో, ఆ యొక్క ఆశయాన్ని భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ నేతృత్వంలో నాయకత్వంలో ఆగస్టు 5.2019 నాడు జమ్మూకాశ్మీర్లో ఆర్టికల్ 370 ని రద్దు చేసి, జమ్మూ కాశ్మీర్ ని భారత దేశ భూగా భూభాగంలో ఏకం చేసి, వారి ఆత్మకు శాంతి కలపించిన నరేంద్ర మోడీకి ఈ సభా ముఖంగా కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమం లో బేతంచెర్ల బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న బ్యాగ్ నగదు అప్పగింత



**మహానంది, జూన్ 21 (నంది పత్రిక ):-** మహానంది పుణ్యక్షేత్రంలో భక్తురాలు పోగొట్టుకున్న బ్యాగ్, నగదు దేవస్థానం అధికారులు అందజేశారు. మంగళవారం నిజామాబాద్ కు చెందిన దాసరి రాధ శివాలయం నందు దక్షిణామూర్తి స్వామి వద్ద బ్యాగును మర్చిపోయారు. శివాలయం దగ్గర పనిచేయు సిబ్బంది బ్యాగ్ ను గమనించి మైకు ద్వారా అనౌన్స్ చేసి బాధితురాలికి రూ. 80,400/- ఆలయ పర్యవేక్షకుడు సుబ్బారెడ్డి స్థానిక సిబ్బందిచే బాధితురాలికి అందజేశారు. బాధితురాలు దేవస్థానం సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## చెరువుల తలపిస్తున్న ప్రధాన రహదారి.. సిపిఐ (ఎంఎల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు



**మిడుతూరు: జూన్ :24: (నంది పత్రిక)** మండలకేంద్రంగా ఉన్న ప్రధాన రహదారిలో బస్టాండ్ సెంటర్లో డ్రైనేజీ సరిగా లేక సిసి రోడ్డు తగ్గు కావడంతో చిన్నపాటి వర్షానికి చెరువులు తలపిస్తున్నాయని తక్షణమే రోడ్డును హైటు వేసి డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలని సిపిఐ సిపిఐ ( ఎంఎల్)లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు మంగళవారం నాడు సి,పి.ఎం. ఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో మిడుతూరు బస్టాండ్ దగ్గర మండల కేంద్రంలోని. రోడ్డుపై ఆగి ఉన్న నీటిని పరిశీలించి ప్రధాన రహదారాగ్రామంలో లేక చెరువు అని ఆశ్చర్యానికి రీయ్యారు,వర్షపు నీరు,అడుగు లోతు నీరు నిలబడడం వలన వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు ప్రభుత్వాలు మారుతున్న పాలకులు మారుతున్న మిడుతూరూ గ్రామ ప్రజల,తలరాతలు మారడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే మండల పరిషత్తు అధికారులు ఎంపీడీవో గారు స్పందించి సీసీ రోడ్డును హైట్ వేసి డ్రైనేజీ కాలువ తీయించి ప్రజలకు రాకపోకలు అంతరాయం లేకుండా రహదారిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు లేకపోతే ఎంపీడీవో కార్యాలయం ముందు ఆందోళన చేపట్టి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ లిబరేషన్ పార్టీ మండల కార్యదర్శి మేకల చంద్రశేఖర్, జిల్లా నాయకులు దేవనూరు నాగరాజు, సోమ నాయుడు, స్వాములు, తొగట శ్రీనివాసులు,నందికొట్కూరు మండల కార్యదర్శి కాటేపోగు సామన్న , టౌన్ కార్యదర్శి మండల,రామకృష్ణ, ఈశ్వరయ్య, రామచంద్రుడు, పాల్గొన్నారు.

## కోవెలకుంట్లలోని ఆలయంలో చోరీ

### అర్ధరాత్రి మాస్కు ధరించి ఆలయంలోకి చొరబడిన నిందితుడు

### అమ్మవారి మెడలో ఉన్న తాళిబొట్టు ఇతర నగలు, హుండీలోని నగదు అపహరణ

### సీసీటీవీ ఫుటేజ్ ద్వారా బయటపడ్డ చోరీ - నిందితుని కోసం గాలిస్తున్న పోలీసులు



**కోవెలకుంట్ల జూన్ 23 నంది పత్రిక** కోవెలకుంట్ల గాంధీనగర్ లో ఉన్న సత్యనారాయణ స్వామి ఆలయంలో సోమవారం అర్ధ రాత్రి చోరీ జరిగినట్లు కోయిలకుంట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ హేమంత్ నాయక్ తెలిపారు. ఈ చోరీకి పాల్పడిన నిందితుడు మాస్క్ ధరించి ఆలయం లోకి ప్రవేశించాడని చోరిలో అమ్మవారి మెడలో ఉన్న ఆరు గ్రాముల బంగారు తాళిబొట్టు ఇతర నగలతో పాటు హుండీలోని నగదును అపహరించాడని ఆయన వివరించారు.

**నిందితుని కోసం గాలింపు** ఆలయంలో ఉన్న సీసీటీవీలో చోరీకి పాల్పడిన నిందితుడి దృశ్యాలన్నీ రికార్డయ్యాయని వాటి ఆధారంగా నిందితుని కోసం గాలింపు చేపట్టినట్లు సీఐ పేర్కొన్నారు.


## విష సర్పాల బెడద... పొంచి ఉన్న ప్రమాదం పిచ్చి మొక్కలను తొలగించండి : డివిఎంసీ మెంబర్ లింగాల నాగరాజు.

**640 మంది విద్యార్థులకు బాత్రూముల కొరత.**

**పిచ్చి మొక్కలతో వనంలా మారిన హాస్టల్ పరిసర ప్రాంతాలు.**

**సందర్శించి పరిశీలించిన డివిఎంసి మెంబర్ లింగాల నాగరాజు.**





**నందికొట్కూరు జూన్ 23( నంది పత్రిక)** లక్ష్మాపురం అంబేద్కర్ గురుకులం బాలికల పాఠశాల నందు విద్యార్థినిలు విషయసర్పాల వల్ల తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్న వాట్సప్ గ్రూపులో వైరల్ అయిన సమాచారం తెలుసుకున్న డివిఎంసి మెంబర్ లింగాల నాగరాజు మంగళవారం లక్ష్మాపురం గ్రామ అంచె సమీపంలో ఉన్న అంబేద్కర్ గురుకులం బాలికల వసతి గృహమును సందర్శించి హాస్టల్ పరిసర ప్రాంతాలను విద్యార్థుల కేర్ టెకర్ వాణి తో కలిసి పరిశీలించారు. అనంతరం హాస్టల్ ప్రిన్సిపల్ వెంకటరమణమ్మతో హాస్టల్ నందు విద్యార్థులు ఎదుర్కొంటున్న పాముల బెడద మరియు బాత్రూంలో విషయంలపై చర్చించారు. హాస్టల్ పరిసర ప్రాంతాలలో పిచ్చి మొక్కల విపరీతంగా పెరిగి ఉండడంతో ఎందుకు తొలగించలేదని హాస్టల్ ప్రిన్సిపాల్ ను అడుగగా నిధులు లేవని ఆమె సమాధానం తెలిపారు. అనంతరం విద్యార్థులతో సమావేశమై హాస్టల్ నందు ఉన్న వసతులపై ఆర తీయగా 640 మంది విద్యార్థులు కలిగిన హాస్టల్ నందు కేవలం 10 బాత్రూములు మాత్రమే ఉన్నాయని , విష సర్పాలు రూముల్లో కి వస్తున్నాయని వారు ఆవేదన వెల్లబుచ్చారు. ఈ సందర్భంగా డివిఎంసి మెంబర్ లింగాల నాగరాజు మాట్లాడుతూ అంబేద్కర్ గురుకుల హాస్టల్ వసతి గృహం నందు అనేక సమస్యలతో విద్యార్థినిలు సతమతమవుతున్నారని, కాల కృత్యాల నిమిత్తం సరిపడ బాత్రూంలు లేకపోవడం చాలా విచారకరమన్నారు. హాస్టల్ పరిసర ప్రాంతాలు పిచ్చి మొక్కలు విపరీతంగా వనంలా మారి విష సర్పాలకు ఆవాస కేంద్రాలుగా మారిందని దీంతో విద్యార్థులు భయాందోళన గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని హాస్టల్ నందు నెలకొన్న సమస్యలను , పిచ్చి మొక్కల తొలగింపు కార్యక్రమాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని , విద్యార్థులు పాముల బారిన పడకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. హాస్టల్ నందు నెలకొన్న విద్యార్థుల సమస్యలును జిల్లా కలెక్టర్ మరియు ఎమ్మెల్యే గిత్త జయసూర్య దృష్టికి తీసుకెళ్తానని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన విద్యార్థులకు భరోసనిచ్చారు.

## 22 విడతలుగా నిర్వహించిన రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 319 దరఖాస్తులకు పరిష్కారం

**భూ సమస్యల పరిష్కారంలో సత్వర మార్గంగా నిలుస్తున్న రెవెన్యూ క్లినిక్స్**

**ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్స్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం బ్యూరో చీఫ్ జూన్ 23 నంది పత్రిక** రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్స్ ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలను అందిస్తూ ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నాయని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికతో పాటు భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా రెవెన్యూ క్లినిక్స్‌ను నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. జిల్లాలో భూ సంబంధిత వివాదాలు, రికార్డుల సవరణలు, వారసత్వ హక్కులు, సర్వే సమస్యలు, పట్టాదారు పాస్‌బుక్స్, భూ హక్కుల నిర్ధారణ తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను ప్రత్యేకంగా స్వీకరించి పరిష్కరించేందుకు ఈ రెవెన్యూ క్లినిక్స్ ఎంతో ఉపయోగకరంగా మారాయని కలెక్టర్ తెలిపారు. 2025 డిసెంబర్ 29న ప్రారంభమైన రెవెన్యూ క్లినిక్స్ కార్యక్రమం 2026 జూన్ 22 నాటికి మొత్తం 22 విడతలుగా విజయవంతంగా నిర్వహించబడిందని ఆమె వివరించారు. ఈ కాలంలో జిల్లావ్యాప్తంగా మొత్తం 852 దరఖాస్తులు అందగా, వాటిలో 319 దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించినట్లు తెలిపారు. అర్హతలు, నిబంధనలు, చట్టపరమైన అంశాల ఆధారంగా 169 దరఖాస్తులను తిరస్కరించామని, ప్రస్తుతం 364 దరఖాస్తులు వివిధ దశల్లో పరిశీలన, విచారణ మరియు పరిష్కార ప్రక్రియలో ఉన్నాయని వెల్లడించారు. డివిజన్ వారీగా పరిశీలిస్తే, భీమవరం డివిజన్ పరిధిలోని ఏడు మండలాల నుండి 372 దరఖాస్తులు అందగా, వాటిలో 138 దరఖాస్తులకు పరిష్కారం చూపినట్లు తెలిపారు. 68 దరఖాస్తులను నిబంధనల ప్రకారం తిరస్కరించగా, మరో 166 దరఖాస్తులు ప్రస్తుతం పరిశీలనలో ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే నరసాపురం డివిజన్ పరిధిలోని ఎనిమిది మండలాల నుండి 304 దరఖాస్తులు అందగా, 122 దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని, 60 దరఖాస్తులను తిరస్కరించామని, మరో 122 దరఖాస్తులు పరిష్కార దశలో ఉన్నాయని కలెక్టర్ వెల్లడించారు. తాడేపల్లిగూడెం డివిజన్ పరిధిలోని ఐదు మండలాల నుండి 176 దరఖాస్తులు అందగా, వాటిలో 59 దరఖాస్తులను పరిష్కరించామని, 41 దరఖాస్తులను తిరస్కరించామని, మిగిలిన 76 దరఖాస్తులపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. భూ సమస్యలపై అందిన ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, భవిష్యత్తులో ఎటువంటి వివాదాలు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. సమస్యల స్వభావాన్ని బట్టి రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ మరియు ఇతర సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కార ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా ప్రజలకు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం తగ్గి, ఒకే వేదికపై సమస్యలకు పరిష్కారం లభిస్తోందని ఆమె పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఈ కార్యక్రమం మరింత ప్రయోజనకరంగా మారిందని తెలిపారు. జిల్లాలోని భూ సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను రెవెన్యూ క్లినిక్స్‌లో నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు

## జిల్లా అభివృద్ధి, సమన్వయ కమిటీ (దిశ) కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చెయ్యాలి.

**జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ ...**



**ఏలూరు బ్యూరో చీఫ్, జూన్ 23 నంది పత్రిక:** జిల్లా జాయింటు కలెక్టరు సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా అభివృద్ధి, సమన్వయ కమిటీ (దిశ) కార్యక్రమం ముందస్తు కార్యక్రమ ఏర్పాట్లుపై సంబంధిత అధికారులతో జిల్లా జాయింటు కలెక్టరు యం.జె. అభిషేక్ గౌడ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ నెల 24వ తేదీ బుధవారం జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో జరగనున్న జిల్లా అభివృద్ధి, సమన్వయ కమిటీ (దిశ) సమావేశానికి వివిధ శాఖలు అధికారులు ముందస్తు పూర్తి సమాచారాన్ని సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. గత దిశలో జరిగిన వివిధ అంశాలు, తీసుకున్న చర్యలు, రేపు జగనున్న సమావేశంలో చర్చించే అంశాలు మీద శాఖలు వారీగా జిల్లా జాయింటు కలెక్టరు సుదీర్ఘంగా సమీక్షించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులతో జిల్లాలో చేపడుతున్నవివిధ ప్రాజెక్టు పనులు పురోగతిని ప్రజా ప్రతినిధులకు అధికారులు చక్కగా వివరించాలని తెలిపారు. శాఖలు వారీగా పూర్తిస్థాయిలో నివేదికలను ఈ సాయంత్రానికి అందజేయ్యాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు యం.జె. అభిషేక్ గౌడ మాట్లాడుతూ ఈనెల (రేపు) 24వ తేదీ జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో జరగనున్న జిల్లా అభివృద్ధి, సమన్వయ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించుటకు అన్ని శాఖలు అధికారులతో ముందస్తు ఏర్పాట్లుపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించామని అన్నారు. గత దిశ సమావేశంలో తీసుకున్న అంశాలు, తీసుకున్న చర్యలు, క్రొత్తగా ప్రతిపాదించిన అంశాలను పూర్తి స్థాయి నివేదికలు సిద్ధం చేసుకుని సమావేశానికి హాజరు కావాలని అధికారులకు ఆదేశించామని తెలిపారు. జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి, సమన్వయ కమిటీ (దిశ)సమావేశం పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ అధ్యక్షతన, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, శాసన మండల సభ్యులు, శాసనసభ్యులు, జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో ఇంచార్జి డిఆర్వో ఎల్.దేవకీదేవి, జిల్లా పరిషత్తు సిఇవో పి.జగదాంబ, ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న, వివిధ శాఖలు జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( సర్) లో రాజకీయ నాయకుల జోక్యం ఉంటె ఈఆర్ఓ, ఏఈఆర్ఓ లు, బి ఎల్ ఓ లను తక్షణమే సస్పెండ్ చేస్తా

**స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో వెనుకబడి ఉన్న ఏలూరు, దెందులూరు ఈఆర్ఓ లు, ఏఈఆర్ఓ లకు షోకాజ్ నోటీసులు**

**స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి టెలి కాన్ఫరెన్స్**



**ఏలూరు బ్యూరో చీఫ్, జూన్, 23 నంది పత్రిక** స్పషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( సర్ ) లో రాజకీయ నాయకుల జోక్యం ఉంటె సంబంధిత ఈఆర్ఓ, ఏఈఆర్ఓ లు, బి ఎల్ ఓ లను తక్షణమే సస్పెండ్ చేస్తానని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హెచ్చరించారు. స్థానిక కలెక్టరేట్ నుండి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్( సర్) ప్రగతిపై మంగళవారం సాయంత్రం ఈఆర్ ఓ లు, తహసీల్దార్లు, సిబ్బందితో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( సర్ ) లో రాజకీయ నాయకుల జోక్యం ఎన్నికల నిబంధలను పూర్తిగా విరుద్ధమని, ఇది తీవ్రమైన చర్యగా పరిగణింపబడుతుందన్నారు. రాజకీయ నాయకులతో ఎన్యూమరేషన్ ఫారములు పంపిణీ, సర్వే వంటివి జరిగేతే సంబంధిత ఈఆర్ఓ, బి ఎల్ ఓ లపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. జిల్లాలో గురువారం నాటికి ఎన్యూమరేషన్ ఫారములు పంపిణీ, మాపింగ్ పనులు పూర్తి చేయాలనీ, అదేవిధంగా డిజిటలైజేషన్ కనీసం 20 శాతం పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఎన్యూమరేషన్ ఫారములు పంపిణీలో వెనుకబడి ఉన్న ఏలూరు, దెందులూరు నియోజకవర్గాలకు సంబంధించి ఈఆర్ఓ, ఏ ఈఆర్ఓ లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలనీ డిఆర్ఓ ని కలెక్టర్ ఆదేశించారు. ఇంచార్జ్ డిఆర్ఓ దేవకీదేవి, నూజివీడు సబ్ కలెక్టర్ బి.వినూత్న, జిల్లా పరిషత్ సీఈఓ జగదాంబ, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ . భానుప్రతాప్, ఆర్డీఓ లు లక్ష్మీప్రసన్న, రమణ, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత భూముల జాబితా (22-ఏ) కేసుల విచారణకు రైతులు పూర్తి ఆధారాలతో హాజరు కావాలి

**జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి**

**భీమవరం బ్యూరో చీఫ్ జూన్ 23 నంది పత్రిక** రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యంగా నిషేధిత భూముల జాబితా (22-ఏ)లో నమోదైన భూములకు సంబంధించిన సమస్యలను పారదర్శకంగా, వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జాయింట్ కలెక్టర్ శ్రీ టి. రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం భీమవరంలోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహించిన పీజీఆర్ఎస్ మరియు రెవెన్యూ క్లినిక్స్ కార్యక్రమంలో భాగంగా 22-ఏ నిషేధిత భూముల జాబితాకు సంబంధించిన దరఖాస్తులపై విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా సంబంధిత మండలాల తహసీల్దార్లు, మండల సర్వేయర్లు, రెవెన్యూ అధికారులు మరియు అర్జీదారుల సమక్షంలో కేసులను పరిశీలించారు. ఈరోజు మొత్తం 18 దరఖాస్తులను పరిశీలించగా, అవసరమైన రికార్డులు, ఆధారాలు సమర్పించిన 8 కేసులను పరిష్కరించినట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. మిగిలిన 10 కేసుల్లో దరఖాస్తుదారులు పూర్తి స్థాయి పత్రాలు సమర్పించకపోవడంతో వాటిని తదుపరి విచారణ కోసం వచ్చే వారానికి వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. రైతులు తమ భూములకు సంబంధించిన పట్టాదారు పాస్‌బుక్స్, రిజిస్ట్రేషన్ పత్రాలు, భూ పన్ను రసీదులు, అడంగల్, 1-బి, ఫీల్డ్ మెజర్‌మెంట్ బుక్ (ఎఫ్ఎంబీ) ప్రతులు, పూర్వపు రికార్డులు తదితర అవసరమైన ఆధారాలను సమగ్రంగా సమర్పించాలని ఆయన సూచించారు. పూర్తి వివరాలు, సరైన రికార్డులు అందించిన పక్షంలో కేసుల విచారణ వేగంగా పూర్తై రైతులకు త్వరితగతిన న్యాయం అందుతుందని తెలిపారు. భూములపై వివాదాలు, రికార్డుల లోపాలు లేదా నిషేధిత జాబితాలో నమోదైన అంశాలపై రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రతి కేసును నిష్పక్షపాతంగా పరిశీలిస్తున్నామని ఆయన వెల్లడించారు. అర్హులైన రైతులకు న్యాయం జరిగేలా రెవెన్యూ శాఖ అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు, సంబంధిత మండలాల తహసీల్దార్లు, సర్వేయర్లు, ఇతర సిబ్బంది మరియు అర్జీదారులు పాల్గొన్నారు.



## విద్యాభివృద్ధికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం

**చంద్రపల్లెలో ఘనంగా ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ**

**రూ. 30 వేల విలువైన పుస్తకాలు అందజేసిన ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వర యాదవ్, టీడీపీ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ యాదవ్**



**నంది పత్రిక ప్యాపలి** విద్యాభివృద్ధికి తాము ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని ఉమ్మడి కర్నూలు జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వర యాదవ్, టీడీపీ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ యాదవ్ స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం చంద్రపల్లె ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ లతీఫ్ అధ్యక్షతన ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. కీర్తిశేషులు నడిపి కుళ్ళాయప్ప, లక్ష్మీదేవి జ్ఞాపకార్థం వారి కుమారులు నాగేశ్వర యాదవ్, లక్ష్మీనారాయణ యాదవ్ స్వంత ఖర్చులతో పాఠశాలలోని 80 మంది విద్యార్థులకు సుమారు రూ. 30 వేల విలువచేసే నాణ్యమైన నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు.లతీఫ్ లాంటి హెచ్ఎం రావడం పాఠశాల అదృష్టం: డీసీఎంఎస్ చైర్మన్ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి, పాఠశాల విద్యాభివృద్ధికి తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. చంద్రపల్లె పాఠశాలకు అబ్దుల్ లతీఫ్ లాంటి నిబద్ధత గల ప్రధానోపాధ్యాయుడు రావడం ఈ పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులు చేసుకున్న అదృష్టమని కొనియాడారు. అనంతరం ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయా అని అక్కడికి వచ్చిన తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు.

**ఆగస్టు 15న ఉచిత డ్రెస్సులు.. వాటర్ ప్లాంట్ బాధ్యత నాదే:** టీడీపీ నాయకులు లక్ష్మీనారాయణ యాదవ్ మాట్లాడుతూ.. విద్యార్థులను ప్రోత్సహించేందుకు రాబోయే ఆగస్టు 15న పాఠశాల పిల్లలందరికీ ఉచితంగా డ్రెస్సులు అందజేస్తామని, అలాగే మంచి మార్కులు సాధించిన వారికి బహుమతులు ఇస్తామని ప్రకటించారు. పదో తరగతిలో మండల టాపర్‌గా నిలిచిన విద్యార్థికి ప్రత్యేక బహుమతి అందిస్తామన్నారు. పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ పనిచేయడం లేదని హెచ్ఎం లతీఫ్ తన దృష్టికి తీసుకువచ్చారని, దానికి అయ్యే పూర్తి మరమ్మతు ఖర్చులను తానే భరిస్తానన్నారు.

**పాఠశాల నూతన ఒరవడి.. ప్రైవేటు నుండి ప్రభుత్వ బడికి..** గత ఏడాది జూన్ 9న తాను బాధ్యతలు చేపట్టానని ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ లతీఫ్ తెలిపారు. నాడు గ్రామంలో తిరిగి తల్లిదండ్రులకు ఇచ్చిన మాట ప్రకారం నేడు పాఠశాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపించామన్నారు. ఈ మార్పును చూసే ఈ ఏడాది ప్రైవేట్ పాఠశాలల నుండి 15 మంది విద్యార్థులు తమ బడిలో చేరారని, భవిష్యత్తులో విద్యార్థులను మరింత గొప్పగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేసారు. అనంతరం అతిథుల చేతుల మీదుగా విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. అడగడమే తడవుగా స్పందించి పాఠశాలకు అండగా నిలిచిన నాగేశ్వర యాదవ్, లక్ష్మీనారాయణ యాదవ్ అన్నదమ్ములను పాఠశాల యాజమాన్యం, గ్రామస్తుల తరపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ చైర్మన్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



## ఆళ్లగడ్డ యూనిట్ లో పనిచేస్తున్న విజయ్ కిరణ్ అనారోగ్య సమస్యతో మృతి....

**జిల్లా ఎస్పీ ఆదేశాలతో సంబంధిత అధికారుల పరామర్శ.....**

**అంత్యక్రియల నిమిత్తం 10,000/-కుటుంబానికి అందజేత....**



**ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 23 నంది పత్రిక** ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్ విజయ్ కిరణ్ అనారోగ్య సమస్యల కారణంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. కే విజయ్ కిరణ్ హోంగార్డ్ ఆళ్లగడ్డ యూనిట్ నందు విధులు నిర్వహించేవాడు 2005లో హోంగార్డుగా పోలీస్ శాఖలో నియామకం జరిగింది ఇతనికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.జిల్లా ఎస్పీ ఆదేశాలతో సంబంధిత అధికారులు పదివేల రూపాయలు అంత్య క్రియల ఖర్చుల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. పోలీస్ శాఖ తరపున విజయ్ కిరణ్ కుటుంబానికి రావలసిన బెనిఫిట్స్ ను త్వరలో అందజేయడం జరుగుతుందని తెలిపారు. హోంగార్డు విజయ్ కిరణ్ మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ రూరల్ ఇన్స్పెక్టర్ రమణ , రిజర్వ్ ఇన్స్పెక్టర్ బాబు , సబ్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్, ఆళ్లగడ్డ యూనిట్ హోంగార్డు ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్ రవికుమార్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు.ఇందిరేశ్వరంలో రెండు వర్గాల మధ్య ఘర్షణ

**మూడో వ్యక్తి జోక్యంతో ముదిరిన వివాదం**

**సోషల్ మీడియాలో వీడియోలు వైరల్.. కేసు నమోదు చేసిన పోలీసులు**

**నంది పత్రిక ఆత్మకూరు....** నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలం ఇందిరేశ్వరం గ్రామంలో మంగళవారం ఒక పొలం వివాదం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసి, రెండు వర్గాల మధ్య పరస్పర ఘర్షణకు కారణమైంది. ఒక స్థలానికి సంబంధించిన వ్యవహారంలో ఇరు వర్గాలు విడిపోయి దాడులు చేసుకున్నట్లు తెలుస్తోంది. అయితే, అసలు వివాదంతో ఎలాంటి సంబంధం లేని ఓ మూడో వ్యక్తి ఈ పొలం విషయంలో అనవసరంగా జోక్యం చేసుకోవడమే ఘర్షణ మరింత ముదరడానికి ప్రధాన కారణంగా నిలిచింది. ఇందిరేశ్వరంలో ఇరు వర్గాలు దాడులు చేసుకుంటున్న దృశ్యాలు, ఈ ఘర్షణకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో తెగ వైరల్ అవుతున్నాయి. ఈ దాడుల నేపథ్యంలో ఇందిరేశ్వరం పొలం పంచాయతీ కాస్తా పోలీస్ స్టేషన్‌కు చేరింది. గొడవపై సమాచారం అందుకున్న ఆత్మకూరు పోలీసులు వెంటనే రంగంలోకి దిగి పరిస్థితిని సమీక్షించారు. ఈ ఘర్షణపై ఇరు వర్గాల నుంచి అందిన ఫిర్యాదుల మేరకు పోలీసులు కేసులు నమోదు చేసి, వివాదానికి గల అసలు కారణాలపై దర్యాప్తును ముమ్మరం చేశారు.

## జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు.

**సిరివెళ్ల జూన్ 23 నంది పత్రిక** జిల్లాలోని స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సిరివెళ్ల మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్, మండల సమాఖ్య వెలుగు ఆఫీస్ మరియు కస్తూర్బా బాలికల పాఠశాలలో ఆత్మహత్యల నివారణ అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ జీవితం అమూల్యమైనది ఆశయంతో ముందుకు సాగండి అని ఆత్మహత్య అన్నిటికి పరిష్కారం కాదని ఆత్మహత్య ఒక శాశ్వత పరిష్కారం కాదని ప్రతి సమస్యకు ఒక పరిష్కారం ఉంటుందని మీతో మేము ఉన్నామంటూ అవగాహన కల్పించడం జరిగింది. ఆళ్లగడ్డ సిడిపిఓ తేజేశ్వరి మాట్లాడుతూ మహిళలకు సంబంధించిన సమస్యలు, బాల్య వివాహాల గురించి వాటి నుంచి వచ్చే అనర్థాల గురించి తల్లిదండ్రులకు విద్యార్థులకు వివరించడం జరిగింది. అలాగే స్త్రీ శిశు సంక్షేమ శాఖలో భాగమైన వన్ స్టాప్ సెంటర్ గురించి సెంటర్ సిబ్బంది శ్వేత మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా, సైబర్ క్రైమ్ మరియు సామాజిక మాధ్యమాల ద్వారా ఎదురయ్యే సమస్యల గురించి తెలియజేయడమైనది. టోల్ ఫ్రీ నెంబర్స్ 14416 , 1098, 181 గురించి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి ఉమామహేశ్వరమ్మ , ఆళ్లగడ్డ సిడిపిఓ తేజేశ్వరి, సూపర్వైజర్లు లక్ష్మీదేవి, రాషిదా బేగం , వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది శ్వేత, వెలుగు ఏపీఎం రాజశేఖర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది.



# ఇల్లు అద్దెకు కావాలంటూ వచ్చి తాళిబొట్టు గొలుసు లాక్కెళ్లిన వ్యక్తి అరెస్ట్..

**రెండు రోజుల్లోనే కేసు ఛేదించిన పోలీసులు**

**బంగారు గొలుసు,బైక్ స్వాధీనం**

**సీసీ కెమెరాలే కీలకం..గొలుసు దొంగ అరెస్ట్..**

నంద్యాల క్రైం, జూన్ 23(నంది పత్రిక):- నంద్యాల పట్టణం లో ఇల్లు అద్దెకు కావాలంటూ నమ్మించి ఓ మహిళ మెడలోని బంగారు తాళిబొట్టు గొలుసును లాక్కెళ్లిన వ్యక్తిని నంద్యాల పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి బంగారు గొలుసుతో పాటు నేరానికి వినియోగించిన మోటార్‌సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదైన రెండు రోజుల్లోనే నిందితుడిని గుర్తించి పట్టుకోవడం గమనార్హం. పోలీసుల వివరాల ప్రకారం.... నంద్యాల పట్టణంలోని బాలకొండ హాలు వీధికి చెందిన ముమ్మడి చరిత ఇంటికి జూన్ 20న ఓ వ్యక్తి వెళ్లి, పై అంతస్తులో ఖాళీగా ఉన్న ఇంటిని చూపించాలని కోరాడు.ఆమె తాళాలు ఇచ్చి ఇంటిని చూసి రావాలని చెప్పగా, కొద్దిసేపటి తర్వాత తిరిగి వచ్చి తాళాలు అప్పగించాడు. అనంతరం తాగడానికి నీరు కావాలని అడగడంతో బాధితురాలు ఇంట్లోకి వెళ్లి నీళ్లు తీసుకొచ్చింది. ఈ సమయంలో మహిళను భయభ్రాంతులకు గురిచేసి,ఆమె మెడలోని బంగారు తాళిబొట్టు గొలుసును లాక్కొని మోటార్ సైకిల్‌పై పరారైనట్లు పోలీసులు తెలిపారు.బాధితురాలి ఫిర్యాదు మేరకు నంద్యాల వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమెరాల ఫుటేజీలు, సాంకేతిక ఆధారాల సహాయంతో దర్యాప్తు జరిపిన పోలీసులు మంగళవారం సాయంత్రం చెరువుకట్ట ప్రాంతంలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించారు.విచారణలో అతడే ఈ ఘటనకు పాల్పడినట్లు గుర్తించి అరెస్టు చేసినట్లు వెల్లడించారు. అరెస్టైన వ్యక్తి తమ్మిశెట్టి శివకృష్ణ (38) సం"గా గుర్తించారు. అతని వద్ద నుంచి బంగారు తాళిబొట్టు గొలుసుతో పాటు నేరానికి ఉపయోగించిన బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.అనంతరం నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరచినట్లు సమాచారం.

**ఎస్పీ అభినందనలు..** కేసు నమోదైన రెండు రోజుల్లోనే ఛేదించి నిందితుడిని అరెస్టు చేసిన వన్‌టౌన్ సీఐ జి.సుధాకర్‌రెడ్డి, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ సురేష్‌తో పాటు దర్యాప్తులో పాల్గొన్న పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ అభినందించారు.

**అప్రమత్తంగా ఉండాలని సూచన..** గుర్తు తెలియని వ్యక్తులు ఇళ్ల వద్దకు వచ్చినప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని పోలీసులు సూచించారు.ఇళ్లకు,అపార్ట్‌మెంట్లకు నాణ్యమైన సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు అనుమానాస్పద వ్యక్తుల సమాచారం వెంటనే పోలీసులకు అందించాలని కోరారు.

## డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన బిజెపి నాయకులు



కర్నూల్ సిటీ నంది పత్రిక బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మరియు కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ సూచనల మేరకు కర్నూలు జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో 23-06-2026 (మంగళవారం) ఉదయం 10:30 గంటలకు డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా, డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించే కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బీజేపీ సీనియర్ నాయకులు కపిలేశ్వరయ్య బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోలంకి రామస్వామి అందువల్ల ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర నాయకులు, జిల్లా పదాధికారులు, జిల్లా నాయకులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, పదాధికారులు, నాయకులు, కార్యకర్తలు అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట భద్రత.

**1200 మంది పోలీసులతో బందోబస్తు.**

**పోలీసులు విధుల్లో అప్రమత్తంగా ఉండాలి.**

**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్**

కర్నూల్ సిటీ నంది పత్రికఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 24వ తేదీన పత్తికొండ నియోజకవర్గంలోని జొన్నగిరిలో ఉన్న జియో మైసూర్ గోల్డ్ మైన్స్ ప్లాంట్‌ను సందర్శించనున్న నేపథ్యంలో జిల్లా పోలీసు శాఖ విస్తృత భద్రతా ఏర్పాట్లు చేసింది. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా హెలిప్యాడ్, సభా ప్రాంగణం తదితర ప్రాంతాల్లో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ పర్యవేక్షణలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. బందోబస్తు విధుల నిమిత్తం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పోలీసు అధికారులు, సిబ్బందికి జొన్నగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని పగిడిరాయి గ్రామంలో గోల్డ్ మైన్స్ సమీపంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ దిశానిర్దేశం చేశారు. 1,200 మంది పోలీసు సిబ్బందిని భద్రతా విధుల్లో నియమించారు. వీరిలో ముగ్గురు అడిషనల్ ఎస్పీలు, 14 మంది డీఎస్పీలు, 40 మంది సీఐలు, 76 మంది ఎస్సైలు, 300 మంది ఏఆర్, ఏపీఎస్పీ మరియు స్పెషల్ పార్టీ పోలీసు సిబ్బంది పాల్గొంటున్నారు. విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా విధులు నిర్వహించాలని ఎస్పీ ఆదేశించారు. భద్రతా చర్యలను సమన్వయంతో ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా , కడప అడిషనల్ ఎస్పీ ప్రకాష్ బాబు , నంద్యాల అడిషనల్ ఎస్పీ చిన్ని కృష్ణ , సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## కర్నూలు నగరంలో మునిసిపల్ కాంట్రాక్టర్ కురువ రంగయ్య పై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలి.

**కేసులు నమోదు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలి.**

**సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య**

**ఏపి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాథం**




కర్నూలు సిటీ నందిపత్రిక కర్నూలు నగరంలోని శ్రీరాంనగర్ లో రోడ్డు పని చేస్తున్న కాంట్రాక్టర్ కురువ రంగయ్య పై అధికార పార్టీ నాయకులు దాడి చేసి గాయపరచడాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం లు తీవ్రంగా ఖండించారు. రంగయ్య గత 40 సంవత్సరాల నుండి కర్నూలు నగరంలో కాంట్రాక్టు పనులు చేస్తున్నాడని ఇప్పటివరకు పనుల నాణ్యత విషయంలో ఫిర్యాదులు లేవని, జూన్ 16వ తేదీ శ్రీరాంనగర్ లో రోడ్డు పని చేయిస్తున్న కాంట్రాక్టర్ రంగయ్యపై అధికార పార్టీ పేరు చెప్పుకునే కొంతమంది నాయకులు బెదిరించి డబ్బులు డిమాండ్ చేశారని డబ్బులు ఇవ్వలేద నే అక్కసుతో దాడి చేసి గాయపరిచారని దాడి చేసిన వారిపై చర్య తీసుకోమని 3 టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే,కేసులు నమోదు చేయాల్సిన పోలీసు అధికారులు దాడి చేసిన వారికి అండగా నిలవడం, కేసులు నీరుగార్చడం దారుణమని నిష్పక్షపాతంగా పనిచేయాల్సిన పోలీసులు అధికార పార్టీ వారికి వత్తాసు పలకడం,దాడి జరిగి వారం రోజులు దాటినా కేసులు నమోదు చేయకుండ నీరుగార్చడం వలన బాధితులకు పోలీసులు మీద నమ్మకం పోతుందని, తక్షణమే జిల్లా ఎస్పీ స్పందించి కురువ రంగయ్య పై దాడి చేసిన దుండగులపై నాన్ బైబుల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని బి. గిడ్డయ్య కె జగన్నాథం లు ఒక పత్రికా ప్రకటనలో డిమాండ్ చేశారు.

## ఆలయ అభివృద్ధికి స్థలం ఇవ్వండి బిడిఎఫ్ఓకు వినతి పత్రం.

**కంటికి కులుకు లేకుండా ఆలయ అభివృద్ధికి ఎంతో కృషిబిఆలయ చైర్మన్ రేచర్ల నాగేంద్ర**



శిరివెళ్ల (నంది పత్రిక)జాతీయ రహదారిలో నల్లమల అడవిలో వెలసిన శ్రీ సర్వ లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ రేచర్ల నాగేంద్ర, కమిటీ సభ్యులు కలిసి నంద్యాల అటవీ కార్యాలయంలో డిఎఫ్ఓ చైతన్య రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. డీఎఫ్ఓ చైతన్య రెడ్డి కి సర్వ నరసింహస్వామి ఆలయం అభివృద్ధికి స్థలం కేటాయిస్తే ప్రపంచంలో ఎక్కడా అభివృద్ధి చేయని విధంగా అభివృద్ధి చేస్తానని మీ సహకారం,మీ సిబ్బంది సహకారం కావాలని వినతి పత్రం అందించారుగత కొన్ని సంవత్సరాలుగా అభివృద్ధి పనులు మధ్యలోనే ఆగిపోయాయని ప్రహరీ, ధ్వజస్తంభం తదితర ప్రధానమైనటువంటి వసతులు లేక కొన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలు నోచుకోవడం లేదని, మీరు స్థలం కేటాయిస్తే మరింత అభివృద్ధి చేస్తానన్నారు. అటవీశాఖ నాపైన అధికారులతో మాట్లాడి ఆలయ అభివృద్ధి పనులు కొనసాగేలా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# రైతన్న మీకోసం...



జూపాడుబంగ్లా: జూన్: 23: (నంది పత్రిక) రైతన్న మీకోసం కార్యక్రమంలో రైతులు మరింతను ఏవో కృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఏవో కృష్ణారెడ్డి రైతు సోదరులు నేల తల్లిని కాపాడాలని, విచక్షణ రహితముగా, ఎరువులు, పురుగుమందులు, వాడకూడదని సూచించారు. భూసార పరీక్షలు చేయించుకుని రైతులు దాని ప్రకారం ఎరువులు వాడాలని సూచించారు. యూరియా డిఎపి ఎరువులని ఏపీ ఎయిమ్స్ 2.0 ద్వారా మాత్రమే సరఫరా చేస్తామని తెలిపారు. ఇందుకోసం రైతు సోదరులు సంబంధిత రైతు సేవా కేంద్రంలో సంప్రదించి వారి యొక్క వివరాలు నిర్ధారణ చేసుకోవాల న్నారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తగ్గే అవకాశం ఉన్నందున, ప్రత్యామ్నాయంగా చిరుధాన్యాలు చేపట్టాలని రైతులకు సూచించారు. పకృతి వ్యవసాయం చేపట్టాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో నవచండీ యాగం



కొత్తపల్లి - నంది పత్రిక : మండల పరిధిలోని కొలనుభారతి దేవి క్షేత్రంలో మంగళవారం జగదీష్ శర్మ ఆధ్వర్యంలో హైదరాబాద్కు చెందిన వ్యక్తి కిరణ్ లోకకళ్యాణార్థం నవచండీ యాగం నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేక అలంకరణచేసి ముందుగా కుంకుమార్చన, పుష్పార్చన. మంగళ హారతీ వంటి విశేషపూజలు చేశారు. కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకొని భక్తిశ్రద్ధలతో నవచండీ యాగాన్ని ప్రారంభించారు. నవచండీ యాగం అమ్మవారి అనుగ్రహం కోసం, లోకకళ్యాణం, సకల జనుల శ్రేయస్సు, సమస్త దోషాల నివారణకోసం 9 మంది వేధ పురోహితుల వేధమంత్రోశ్చరణలతో నిర్వహించారు. రాబోవు కాలంలో ఎటువంటి కరువుకాటకాలు సంబవించకుండా లోకమంత పాడిపంటలతో వర్ధిల్లాలని ఈ నవచండీయాగం చేసినట్లు తెలుస్తుంది.

## జిల్లా ఎస్పీ ఆదేశాలతో సంబంధిత అధికారుల పరామర్శ

**ఘనంగా హోంగార్డ్ విజయ్ కిరణ్ అంత్యక్రియలు**



ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 23, నంది పత్రిక ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హోమ్ గార్డ్ విజయ్ కిరణ్ అనారోగ్య సమస్యతో మృతి చెందారు. మంగళవారం ఆయన అంత్యక్రియలు ఆళ్లగడ్డలో ఘనంగా నిర్వహించారు. ఆళ్లగడ్డ రూరల్ సి ఐ బీవీ రమణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్ బాబు, ఎస్ ఐ వరప్రసాద్ లు హోమ్ గార్డ్ విజయ్ కిరణ్ పార్థిప దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా ఎస్పి ఆదేశాలతో మృతుని అంత్యక్రియల నిమిత్తం పదివేల రూపాయలు కుటుంబానికి అందజేశారు. అనంతరం సి ఐ బీవీ రమణ మాట్లాడుతూ మృతుడు కె. విజయ్ కిరణ్, హెచ్ జీ 939 ఆళ్లగడ్డ యూనిట్ నందు విధులు నిర్వహించే వాడన్నాడు. ఇతనికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారనీ, యితడు 2005వ సంవత్సరంలో హోంగార్డుగా పోలీస్ శాఖలో నియామకం కావడం జరిగిందన్నారు. పోలీస్ శాఖ తరపున విజయ్ కిరణ్ కుటుంబానికి రావలసిన బెనిఫిట్స్ ను త్వరలో కుటుంబ సభ్యులకు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ యూనిట్ హోంగార్డు ఇన్చార్జి, హెడ్ కానిస్టేబుల్ రవికుమార్, పోలీస్ సిబ్బందిలి హోంగార్డ్స్ తదితరులు పాల్గొన్నారు.

## జొన్నగిరి గోల్డ్ మైన్స్ సందర్శనకు సీఎం రాక ఏర్పాట్ల పరిశీలన చేసిన జిల్లా - కలెక్టర్ సిరి



కర్నూల్ సిటీ నంది పత్రిక రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 24న పత్తికొండ నియోజకవర్గంలోని జొన్నగిరి జియో మైసూర్ గోల్డ్ మైన్స్ ప్లాంట్‌ను సందర్శించనున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం ఏర్పాట్లను వేగవంతం చేసింది. సీఎం పర్యటనకు సంబంధించిన హెలిప్యాడ్, వ్యూ పాయింట్, బహిరంగ సభా వేదిక ఏర్పాట్లను సీఎం ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేశ్, జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తదితర అధికారులు మంగళవారం పరిశీలించారు. పర్యటన విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజలకు అందుబాటులో ఉండే సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. సీఎం రాక నేపథ్యంలో జొన్నగిరి ప్రాంతంలో విస్తృత ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.

## ట్వీన్ బిన్స్ ప్రతి రోజూ శుభ్రం చేయాలి

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

కర్నూల్ సిటీ నంది పత్రిక కర్నూలు నగరంలోని ప్రధాన రహదారులు, వాణిజ్య ప్రాంతాలు, ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ట్వీన్ బిన్స్‌ను ప్రతిరోజూ శుభ్రం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశించారు. మంగళవారం ఆయన చెన్నమ్మ సర్కిల్, స్వామిరెడ్డి నగర్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.డస్ట్ బిన్స్‌లో చెత్త పేరుకుపోకుండా సకాలంలో ఖాళీ చేయడంతో పాటు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. నగర పరిశుభ్రతలో ట్వీన్ బిన్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని, పారిశుద్ధ్య సిబ్బంది వాటి నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కమిషనర్ పేర్కొన్నారు. ప్రజలు కూడా తడి, పొడి వ్యర్థాలను వేర్వేరుగా బిన్స్‌లో వేస్తూ నగర పరిశుభ్రతకు సహకరించాలని ఆయనకోరారు.కార్యక్రమంలో శానిటేషన్ సూపర్వైజర్ రమేష్ బాబు, ఇంస్పెక్టర్లు జిలాని, కుర్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



## మట్టి రోడ్డు వేయండి..

**కేజీబీవీ కాలనీ వాసుల మొర..**

చాగలమర్రి జూన్ 23 నంది పత్రిక మండల కేంద్రమైన చాగలమర్రిలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం కాలనీలో మట్టి రోడ్డు వేయాలని కోరుతూ మంగళవారం కాలనీవాసులు మొర పెట్టారు. రోడ్డుల లోని గుంతలలో వర్షపు నీరు నిలబడి కాలనీ వాసులకు ఇబ్బంది కలుగుతుందన్నారు. తాత్కాలికంగా వర్షపు నీరు నిలువ ఉండకుండా గ్రావెల్ మట్టి గుంతలలో వేసినట్లయితే ప్రయాణానికి ఆటంకం ఉండదన్నారు. ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకుని మట్టి రోడ్డు వేయాలని విన్నవిస్తున్నారు. నీరు నిల్వ ఉన్నచోట దోమలకు ఆవాసంగా ఉందని గుంతలలో మట్టి వేసినట్లయితే వర్షపు నీరు నిలిచే అవకాశం లేదన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com